RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and register.

www.ashishmediaservices.blogspot.com

Contant No. :9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 28 ‖ సంచిక :89 ‖ హైదరాబాద్ ‖ బుధవారం, ఏప్రిల్ 16, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12

# జపాన్ పర్యటనకు సీఎం రేవంత్

- బుధవారం నుంచి 22 వరకు అక్కడే
- టోక్యో, మౌంట్ ఫుజి, ఓసాకా, హీరోషిమా లో పర్యటించనున్న సీఎం బృందం



హైదరాబాద్,ఏప్రిల్15(వుదయం పతినిధి): ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం రాత్రి జపాన్ పర్యటనకు బయల్దేరి వెళ్లారు. ఆయనతోపాటు రాష్ట్ర అధికారుల బృందం కూడా అక్కడ పర్యటించనుంది. ఈనెల 22 వరకు ఈ టూర్ కొనసాగనుంది. టోక్యో, మౌంట్ ఫుజి, ఓసాకా, హీరోషిమా లో ముఖ్యమంత్రి బృందం పర్యటిస్తుంది. ఓసాకా వరల్డ్ ఎక్స్పో 2025లో తెలంగాణ పెవిలియన్ ను ప్రారంభిస్తుంది. ఆ దేశానికి చెందిన ప్రముఖ కంపెనీలు, పారిశ్రామిక వేత్తలు, పలువురు ప్రతినిధుల తో ఈ బృందం సమావేశమవుతుంది. రాష్ట్రంలో పెట్టుబడులు, పారిశ్రామిక సాంకేతిక సహకారంపై ప్రధానంగా చర్చలు జరుపుతుంది. ముఖ్యమంత్రి బృందం జపాన్ పర్యటన షెడ్యూల్ (16 22 ఏప్రిల్ 2025)

-మంగళవారం రాత్రి బెంగుళూరు ఎయిర్‌పోర్టు నుంచి ముఖ్యమంత్రితో పాటు అధికారులు జపాన్ కు బయల్దేరుతారు

16 ఏప్రిల్ (బుధవారం) టోక్యో

జపాన్ చేరుకుంటారు (నారిటా ఎయిర్‌పోర్ట్)

భారత రాయబారి తో ఆతిథ్య భేటీ.

17 ఏప్రిల్ (గురువారం) టోక్యో

ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సోనీ గ్రూప్, జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ, JETRO , జపాన్ బయో ఇండస్ట్రీ అసోసియేషన్, వివిధ సంస్థలతో సమావేశాలు

సాయంత్రం తోషిబా ఫ్యాక్టరీ సందర్శన

18 ఏప్రిల్ (శుక్రవారం) టోక్యో

గాంధీ విగ్రహానికి పుష్పాంజ

టోక్యో గవర్నర్ గారితో మర్యాదపూర్వక సమావేశం

ఇండియన్ ఎంబసీ అధ్వర్యంలో ఇండస్ట్రీ ప్రతినిధుల భేటీ

టయోటా, తోసిబా, ఐసిన్, ఎన్టీటీ తదితర కంపెనీల సీఈవోలతో వేర్వేరుగా సమావేశాలు

జపాన్ ఓవర్సీస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్ మెంట్ కార్పొరేషన్ ఫర్ ట్రాన్స్‌ఫోర్ట్ అండ్ అర్బన్ డెవెలప్మెంట్ ప్రతినిధులతో సమావేశం

సుమిదా రివర్ ఫ్రంట్ సందర్శన

19 ఏప్రిల్ (శనివారం) టోక్యో నుంచి ? ఒసాకా

మౌంట్ ఫుజి ప్రాంత సందర్శన

అరకురయామా పార్క్ సందర్శన



హైదరాబాద్ లోని శంషాబాద్ నోవాటెల్ హోటల్ లో మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షత కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ భేటీకి పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రులు,ఎమ్మెల్సీ లు ఎమ్మెల్యేలు,ఎంపీలు హాజరయ్యారు.

# అంబేద్కర్, రాజీవ్ ల మూలంగా మహిళలకు విశిష్ట అధికారాలు

- గ్రీన్ పవర్ ఉత్పత్తిలో మహిళలకు భాగస్వామ్యం
- మహిళా సాధికారతే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం
- స్త్రీ సమ్మిట్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- ఈ దేశంలో మహిళలకు విశిష్ట అధికారాలు,





హైదరాబాద్ : హక్కులు, రాజకీయాల్లో వాటాకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ లే పునాదులు వేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం హైదరాబాద్ తాజ్ డెక్కన్ లో జరిగిన స్త్రీ సమ్మిట్ లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మనదేశంలోబాల్యవివాహాలు, వరకట్నం నిషేధం, మహిళలకు ఓటు హక్కు, విడాకులు, మహిళలకు ఆస్తిలో వాటా వంటి చట్టాలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హిందూ కోడ్ బిల్ ద్వారానే ఆచరణలోకి వచ్చాయని వివరించారు. స్థానిక సంస్థల్లో 33% మహిళలకు రిజర్వేషన్ను మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు. ఈ చర్యల మూలంగా మహిళలు ఎన్నికలు, పరిపాలన రంగంలోకి ప్రవేశించారని తెలిపారు. రాష్ట్రంలోనీ ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతే లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి సంవత్సరం లక్ష్యానికి మించి 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు స్వయం సహాయక సంఘాల మహిళలకు





అందజేశామని తెలిపారు. రాబోయే నాలుగు సంవత్సరాలు ప్రతి ఏటా 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు అందజేస్తామని తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన గ్రీన్ పవర్ పాలసీలో మహిళలకు భాగస్వామ్యం కల్పించినట్టు తెలిపారు. సోలార్ ఉత్పత్తి రంగాల్లోకి వారిని తీసుకు వస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యుత్ శాఖ, ప్రభుత్వంలోని ఇతర శాఖలు కలిసి స్వయం సహాయక సంఘాల మహిళలతో వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ప్రయోగం విజయవంతం అయితే పెద్ద ఎత్తున వారితో సోలార్ ఉత్పత్తి చేయించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలిపారు. బ్యాంకు లింకేజీ ద్వారా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయించి, ఖాళీ స్థలాలు ప్రభుత్వమే లీజుకు ఇచ్చి, మహిళా సంఘాలు ఉత్పత్తి చేసిన విద్యుత్తును ప్రభుత్వమే కొనుగోలు చేసేలా ఒప్పందం కూర్చున్నామని వివరించారు. మహిళలు ఆర్థికంగా ప్రయోజనం పొందేందుకు ఆర్టీసీ బస్సులో రాష్ట్రంలో ఎక్కడైనా ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించినట్లు వివరించారు. ఈ సౌకర్యం ద్వారా మహిళలు హాస్టల్లోనే పిల్లలను చూసేందుకు, మార్కెట్లు, దేవాలయాలను స్వేచ్ఛగా సందర్శించేందుకు అవకాశం ఏర్పడిందని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రాష్ట్రంలో విజయవంతం అయిందని వివరించారు. బ్యాంకు రుణాల ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలతో బస్సులు కొనుగోలు చేయించి వాటిని ఆర్టీసీకి లీజుకు ఇచ్చి ఆర్థికంగా ప్రయోజనం పొందే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. వీటితోపాటు రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థలు అన్నిటిలో స్వయం సహాయక సంఘాల సభ్యులు ఇందిరాశక్తి క్యాంటీన్ ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఇచ్చాము దీని ద్వారా వారు ఆర్థికంగా బలోపేతం అయ్యే అవకాశం ఉందన్నారు.

ఆధునిక యుగంలోనూ నేటికీ బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు కొనసాగుతున్నాయి ఈ అంశంపై సమాజం మొత్తం ఆలోచన చేయాలని డిప్యూటీ సీఎం కోరారు.

స్త్రీ సమ్మిట్ వంటి కార్యక్రమాలు ప్రజలను సన్మార్గంలో నడపడానికి ప్రభుత్వాలు సరైన చట్టాలు తెచ్చేందుకు ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు.

### ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు
## రూ. 20.19 కోట్లు విడుదల
### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి



ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం చినగోపతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు బేస్‌మెంట్ పూర్తి చేసుకున్న లింగాల నీలిమ కుటుంబం

హైదరాబాద్ :- బేస్‌మెంట్ పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు రూ. 20.19 కోట్ల రూపాయిలను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమచేయడం జరిగిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మొదటి విడతలో పైలట్ ప్రాజెక్ట్ కింద మంజూరు చేసిన 70,122 ఇండ్లలో బేస్ మెంట్ పూర్తి చేసుకున్న 2019 మందికి లక్ష రూపాయిల చొప్పున రూ. 20.19 కోట్ల రూపాయిలను విడుదల చేశామని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి తెలిపారు.ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నాకూడా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆటంకం ఏర్పడకుండా నిధులు విడుదల చేస్తామన్నారు. ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని , గ్రౌండింగ్ అయిన ఇండ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేస్తున్నామని ఇప్పటికి 13,500 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 12 మంది లబ్ధిదారులకు మంగళవారం నాడు లాంఛనంగా లక్ష రూపాయిల చొప్పున చెక్కులను అందజేశారని తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయానికి తావులేకుండా నాలుగు విడతల్లో లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాలోనే జమచేస్తామని తెలిపారు. నిర్మాణం పూర్తైన వెంటనే బేస్ మెంట్ పూర్తైన తర్వాత లక్ష రూపాయిలు, గోడలు పూర్తైన తర్వాత 1.25 లక్షల రూపాయిలు, శ్లాబ్ పూర్తిచేసుకున్న తర్వాత 1.75 లక్షల రూపాయిలు, ఇల్లు పూర్తైన తర్వాత మిగిలిన లక్ష రూపాయిలు విడుదల చేస్తామని వివరించారు. బేస్‌మెంట్ గాని గోడలు గాని శ్లాబ్‌గాని నిర్మాణం పూర్తిచేసుకుంటే అధికారుల కోసం ఎదురుచూడకుండా లబ్ధిదారులే ఫోటో తీసి మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేసినా కూడా డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో జమచేస్తామని తెలిపారు. కనీసం 400 ఎస్ ఎఫ్ టి కి తగ్గకుండా 600 ఎస్ ఎఫ్‌టీకి మించకుండా లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకోవాలని సూచించారు. అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ మరింత వేగవంతం చేయడం, అధికారులకు , ప్రజాప్రతినిధులకు సమన్వయం ఉండేలా ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తున్నామని తెలిపారు.

# పౌరసరఫరాల శాఖల్లో సంస్కరణలు వినూత్నం

- ♦ఈ-పాస్ సిస్టం విజయవంతం
- ♦సమర్ధవంతంగా పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం
- ♦గుజరాత్ పౌర సరఫరాల శాఖా ముఖ్య కార్యదర్శి రమేష్ చంద్ర మీనా





హైదరాబాద్ : తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం పౌర సరఫరాల శాఖలో తీసుకొచ్చిన సంస్కరణలతో అద్భుతమైన ఫలితాలు సాధించడం అభ్వానించదగ్గ పరిణామమని గుజరాత్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖా ముఖ్య కార్యదర్శి రమేష్ చంద్ర మీనా పేర్కొన్నారు. అన్నింటికీ మించి పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టంలో ప్రవేశ పెట్టిన ఇ-పాస్ సిస్టం ప్రజా పంపిణీ వ్యవస్థలో లోపాలను సరిదిద్దేందుకు దోహదపడుతుందని ఆయన చెప్పారు. పౌర సరఫరాల శాఖలో రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరంకాలంలో తీసుకొచ్చిన సంస్కరణలను అధ్యయనం చేసేందుకు గానూ ఆయన మంగళవారం రోజున రాష్ట్రాన్నీ సందర్శించారు. ఈ సందర్భంగా పంజాగుట్ట,ఏ.జి కాలనీలలోని జనపోషణ కేంద్రాలను రాష్ట్ర పౌర సరఫరాల శాఖా ముఖ్య కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ లతో కలసి ఆయన సందర్శించారు.పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం పారదర్శకంగా సాగేందకు ఇ-పాస్ సిస్టం దోహదపడుతుందన్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలను స్వాగతిస్తున్నామన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలకు ఉచితంగా అందిస్తున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం అద్భుతమని ఆయన ప్రశంశించారు.తెలంగాణా రాష్ట్ర బియ్యానికి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రోజు రోజుకు పెరుగుతున్న డిమాండ్ అభ్వానించదగ్గదని అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం పిలిప్పీన్ కు బియ్యం ఎగుమతికి ఒప్పందం కుదుర్చుకోవడం అభినందనీయమని ఆయన కొనియాడారు.సన్న బియ్యం కొనుగోలులో క్వింటా ఒక్కింటికీ 500 రూపాయిలు బోనస్ అందించడంతో పాటు మహాలక్ష్మి పథకం కింద అర్హులైన LPG లబ్ధిదారులకు 500 సబ్సిడీ అందించడాన్ని ఆయన అభ్వానించారు.ప్రజాపంపిణీ వ్యవస్థను పారదర్శకంగా నడిపించడంతో పాటు బలోపేతం చేసేందుకు తీసుకొచ్చిన సంస్కరణలు ధాన్యం కొనుగోలులో వచ్చిన మార్పులు మార్గదర్శనం గా నిలుస్తున్నాయని రమేష్ చంద్ర మీనా వ్యాఖ్యానించారు.



## అనునిత్యం అప్రమత్తంగా ఉండండి.

హైదరాబాద్ :వాతావరణం లో ఒక్క సారిగా అనూహ్య మార్పులు చోటు చేసుకుంటున్నాయి. బాగా ఎండ కాసే వేళ కొన్ని సర్కిళ్ల పరిధిలో ఒక్క సారిగా వర్షం పడుతుంది. అలా కొన్ని చోట్ల గాలి ప్రభావం తో చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ తీగలపై పడటం తో స్తంభాలు ధ్వంసం అవుతున్నాయి. ఈ రోజు మధ్యాహ్నం పద్ద సెంట్రల్, బంజారా హిల్స్, సౌత్ సర్కిల్ పరిధిలో అక్కడక్కడ కొన్ని చోట్ల సరఫరా లో అంతరాయం చోటు చేసుకుంది. అప్రమత్తంగా ఉన్న సిబ్బంది వెంటనే సరిచేశారు..ఈ సాయంత్రం టెలి కాన్ఫరెన్స్ లో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ముషారఫ్ ఫరూఖి IAS మాట్లాడుతూ, వేసవి కాలం దానికి తోడు వస్తున్న అకాల వర్షం గాలి ప్రభావం విద్యుత్ వ్యవస్థ పై ఉంటుంది. కనుక చీఫ్ ఇంజినీర్లు, ఎస్ ఈ లు వాతావరణ శాఖ చేసే బులెటిన్ ను ఫాలో అవుతూ క్షేత్ర సిబ్బందిని అప్రమత్తం చేయాలని, పునరుద్ధరణ పనుల్లో ఎలాంటి జాప్యం ఉండకూడదని CMD శ్రీ ముషారఫ్ ఫరూఖి IAS తెలిపారు.

### జమ్మూ కాశ్మీర్‌కు అతి త్వరలో
## రాష్ట్ర హోదా పునరుద్ధరణ

- సిఎం ఒమర్ అబ్దుల్లా ఆశాభావం
- అందుకు సమయం ఆసన్నమైంది



శ్రీనగర్ : జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తి పునరుద్ధరణ అతి త్వరలో జరుగుతుందని తాను ఆశిస్తున్నట్లు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మంగళవారం తెలియజేశారు. పుల్వామా జిల్లాలో ఒక వంతెనను ప్రారంభించిన అనంతరం ఒమర్ అబ్దుల్లా విలేకరులతో మాట్లాడారు. 'తగిన సమయం ఆసన్నమైందని భావిస్తున్నాం, అసెంబ్లీ ఎన్నికల దరిమిలా ఆరు మాసాలు గడిచాయి. (కేంద్ర హోమ్ శాఖ మంత్రి) అమిత్ షా ఇక్కడికి వచ్చారు, ఆయనతో నేను విడిగా భేటీ అయ్యాను, సంతృప్తికరంగా సాగింది%డ% జెకెకు త్వరలో రాష్ట్ర హోదా లభిస్తుందని ఇప్పటికీ ఆశిస్తున్నాను' అని ఒమర్ చెప్పారు. వక్ఫ్ సవరణ చట్టంపై చర్చను అధికార పార్టీ అడ్డుకుందన్న ప్రతిపక్షాల ఆరోపణపై సిఎం స్పందిస్తూ, బిల్లును పార్లమెంట్ ఆమోదించినందున వాయిదా తీర్మానాన్ని అనుమతించజాలమని స్పష్టం చేశారు. 'చివరి రోజు స్పీకర్ సర్వ స్పష్టం చేశారు. సభ్యులు వాయిదా తీర్మానాన్నిన తీసుకురావడం బహుశా పొరపాటు అయి ఉంటుంది. జెకె ప్రభుత్వ పనులపై చర్చకు మాత్రమే వాయిదా తీర్మానాన్ని తీసుకురావాలి, ప్రభుత్వం స్పందించవలసి ఉంటుంది. వక్ఫ్ బిల్లును మేము తీసుకురానందున ఆ వాయిదా తీర్మానాన్ని ఆమోదించి ఉంటే మేము ఎలా స్పందించి ఉండేవారం చెప్పండి. దానిని కేంద్రం పార్లమెంట్‌లో ఆమోదించింది' అని ఒమర్ పేర్కొన్నారు. అసెంబ్లీలో వేరే నిబంధనల కింద ఒక తీర్మానాన్ని అనుమతించి ఉండవచ్చు. అయితే, అది ఇప్పటికే ఆమోదముద్ర పొందింది. నేషనల్ కాన్ఫరెన్స్ సహా అనేక పార్టీలు సుప్రీం కోర్టును ఆశ్రయించి, కోర్టుకు తమ అభిప్రాయాలు నివేదించాయి. ఇప్పుడు ఎస్‌సి ఏమి చెబుతుందో చూస్తాం' అని ఆయన తెలిపారు. వంతెన ప్రారంభంపై ఒమర్ వ్యాఖ్యానిస్తూ, 2014 వరదలకు కొట్టుకుపోయిన 11 ఏళ్ల తరువాత దక్షిణ కాశ్మీర్‌లో చరార్ ఎ షరీఫ్‌ను అనుసంధానించే వంతెనను తిరిగి నిర్మించవలసిరావడం దురదృష్టకరమని అన్నారు.

# సంపాదకీయం

## చెరకు రైతుల దీనగాథలు...

గోవాడ షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో రెండు సంవత్సరాల క్రితం వరకు దాదాపు 30 వేల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో పండిన 5.50 లక్షల టన్నుల చెరకును పంచదార ఉత్పత్తికి తరలించే పరిస్థితి వుండేది. అలాంటిది నేడు 1 లక్ష టన్నులకు రైతాంగం దిగిపోయారంటే ప్రభుత్వాలు ఎంత దుర్మార్గంగా వ్యవహరించాయో అర్ధమౌతోంది. గోవాడ సహకార చక్కెర ఫ్యాక్టరీ గత 6 దశాబ్దాలుగా నడుస్తుండడం, మిషనరీ పాతది కావడంతో దిగుబడి తగ్గడం, ఆధునీకరణకు నిధులు లేక పంచదారకు మార్కెట్ సౌకర్యం కల్పించకపోవడం, గత పాలక వర్గాల అవినీతికి పాల్పడడంతో నేడు అత్యంత దయనీయ స్థితిలో ఈ ఫ్యాక్టరీ నడుస్తోంది. 2025 జనవరి 20వ తేదీన చెరకు క్రషింగ్ ప్రారంభించినా నిధుల లేమితో యంత్రాలను సరిగా శుద్ధి చేయకపోవడంతో ప్రారంభం నుండి ఇప్పటికి 40 సార్లు చెరకు గానుగాట ఆగిపోయి రైతులు, కార్మికులకు అగ్నిపరీక్ష పెట్టింది. దీంతో ఫ్యాక్టరీకి చెరకు తీసుకువచ్చిన రైతాంగం విసిగి, వేసారి భారీ ఆందోళన నిర్వహించి ప్రభుత్వానికి, అధికారులకు పెద్ద హెచ్చరిక ఇచ్చారు. రాష్ట్రంలో మిగిలిన ఏకైక సహకార గోవాడ షుగర్ ఫ్యాక్టరీ దయనీయ పరిస్థితి, అక్కడ రైతాంగం పడుతున్న ఇబ్బందులను గమనించి... సిపిఎం రక్షణ యాత్రలో భాగంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు%ౌ%ఇటీవల గోవాడ చక్కెర ఫ్యాక్టరీని సందర్శించి అక్కడ రైతాంగం, కార్మికుల స్థితిగతులను తెలుసుకున్నారు. ఈ ఫ్యాక్టరీ ఆధునీకరణకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని, చెరుకు రైతాంగానికి, పని చేస్తున్న కార్మికులకు బకాయిలు చెల్లించాలని సిపిఎం, రైతు, కార్మిక సంఘాలు మార్చి 21న మహా ధర్నాను, భారీ రాస్తారోకోను నిర్వహించాయి. పది రోజుల్లో బకాయిలు చెల్లించడానికి, ఆధునీకరణకు ప్రభుత్వానికి విన్నవించడానికి ఫ్యాక్టరీ యాజమాన్యం హామీనిచ్చింది! గోవాడ చక్కెర ఫ్యాక్టరీ రాష్ట్రంలో ఎన్నో అవార్డులను అందుకుంది. ఈ సహకార ఫ్యాక్టరీ 25 వేల మంది రైతులు, కౌలు రైతుల సభ్యత్వంతో రైతాంగానికి విత్తనాలు, ఎరువులు, పంచదార వంటి సబ్సిడీలు ఇచ్చేది. అలాంటి షుగర్ ఫ్యాక్టరీ పాలకుల వైఫల్యం వల్ల నేడు లక్ష టన్నుల క్రషింగుకు పడిపోయింది. వచ్చే ఏడాది ఈ మాత్రం పరిస్థితి కూడా వుండదు. అనకాపల్లి బిజెపి ఎం.పీ., సిఎం. రమేష్ కేంద్ర ప్రభుత్వం నుండి రూ.200 కోట్లు తెస్తానని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి 10 నెలలైనా సీజన్‌లో ఫ్యాక్టరీ అనేక ఇబ్బందులను ఎదర్కొంటున్నా కనీసం ఒక్కసారి కూడా అటువైపు చూడలేదు. కూటమి ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కొత్త పరిశ్రమలు పెట్టి అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్న ముఖ్యమంత్రి ఉన్న ఒక్క సహకార గోవాడ సుగర్ ఫ్యాక్టరీని ఆధునీకరించి ఉన్న ఉపాధిని కాపాడడం లేదు. కార్మికులకు నెలా నెలా జీతాలు రాక అప్పులు చేసి బతుకుతున్నారు. రైతులకు గత ఏడాది బకాయిలను నేటికీ చెల్లించలేదు. స్థానిక ఎమ్మెల్యేలు దీన్ని పూర్తి సామర్ధ్యంతో నడుపుతానని ఎన్నికల్లో ఇచ్చిన హామీ నీటి మూటగానే నిలిచిపోయింది. పైగా ఇక్కడ చెరకు బదులు డిస్టలరీ యూనిట్‌గా ఈ ఫ్యాక్టరీని మార్చుతానని ప్రకటించి చేతులు దులుపుకున్నారు. ఒకవైపు చెరకు పరిశ్రమను ఆధునీకరించి ఈ ప్రాంత రైతాంగాన్ని, ప్రజల్ని ఆదుకోకుండా వచ్చే ఏడాదికి చెరుకు పంట వేయాలో లేదో, పంట వేసినా ఫ్యాక్టరీ నడుస్తుందో లేదోనని చెరుకు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఫ్యాక్టరీని మూసేస్తే ఫ్యాక్టరీ ఆస్తులను, భూములను ఎలా సొంతం చేసుకోవాలనే ఆలోచనతో ఇక్కడ ప్రజాప్రతినిధులకు ఉన్నట్టు ప్రజానీకం భావిస్తున్నారు! మరోవైపు కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు తదితర రాష్ట్రాలు చెరకు రైతులకు ప్రోత్సాహకాలు, గిట్టుబాటు ధర కల్పించి పంచదార ఉత్పత్తిలోను, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలోను మంచి ఫలితాలను సాధిస్తున్నాయి. చెరకుకు మద్దతు ధర పొరుగు రాష్ట్రాల్లో రూ.4 వేలు ఇస్తున్నా, ఇక్కడ రూ.3151 ప్రకటించినా ఇది కూడా సకాలంలో అందక రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు చెరకు దిగుబడి తగ్గిపోయి రైతాంగానికి రావాల్సిన ధర రావడం లేదు. ప్రభుత్వాలు కొత్త వంగడాలు ఇవ్వలేదు. మన రాష్ట్రంలోని ప్రభుత్వాలు గత 15 ఏళ్ల నుండి సహకార చక్కెర ఫ్యాక్టరీలను నిర్వీర్యం చేయడం, ఉన్న ఫ్యాక్టరీని, ఇక్కడ రైతాంగాన్ని పట్టించుకోకుండా గాలికొదిలేసింది. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ మీద సుమారు 11 మండలాల ప్రజలు ఆధారపడి జీవిస్తున్నారు.

ఈ ఫ్యాక్టరీ మూతబడితే చెరకు రైతులు, కార్మికులు రోడ్డున పడతారు. గోవాడ చక్కెర ఫ్యాక్టరీని కాపాడుకోవడం కోసం రైతులు, కార్మికులు, ప్రజలు ఐక్యంగా కదిలి మరో పోరాటానికి దిగడం మినహా మరో మార్గం లేదు.

# తెలంగాణకు తలమానికం ధర్మపురి నాటక సంస్థ



తెలంగాణలోనే మొదటిదిగా, తెలంగాణకే తలమానికంగా, ధర్మపురి పుణ్య క్షేత్రంలోని శ్రీ లక్ష్మనరసింహ నాట్య మండలి దాదాపు తొంభై సంవత్సరాలకు పైగా, కళామత ల్లికి ఎనలేని సేవలందిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. సనాతన ఆర్ష విద్యా సభ్యతా సంస్కృతులకు నిలయమైన ఈ క్షేత్రంలో, 1936లో ప్రారంభమైన నాటక సంస్థ 3 తరాల నటులతో పలు పౌరాణిక సాంఘిక చారిత్రక నాటకాలు – నాటికలు ప్రదర్శిస్తూ రాష్ట్రంలోని పలు ప్రాంతాలు ప్రజాభిమానాన్ని చూరగొన్నది. గోదావరి తీరస్థ ప్రాచీన తీర్థము, పుణ్య క్షేత్రము అయిన ధర్మపురి పట్టణం, వేల సంవత్సరాల నుండి ఉజ్వల సాంస్కృతిక, వైదిక, నాగరికత, కలిగివున్న క్షేత్రంగా... ఆర్ష విద్యతో పాటు, సంగీతాది లలిత కళలకు నిలయంగా వాసికెక్కింది. తెలంగాణ ప్రాంతంలో సాంస్కృతిక చైతన్యం అంతగా లేక, స్తబ్దంగా ఉన్న రోజుల్లో, స్థానికుల సహకారంతో స్థాపించబడిన నాటక సంస్థ, తెలంగాణ లోనే మొదటిదిగా నిలువ కలిగింది. ఇది ప్రారంభం అయ్యే నాటికి తెలుగు భాషకు విలువలేని "ఉర్దూ రాజభాష"గా గల నిజాం రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు... భారతీయ సంస్కృతికి వైద్యులకు కళలకు విలువ ఇవ్వని కేంద్ర ఆంగ్ల ప్రభుత్వం మరోవైపు, అననుకూల వాతావరణం ఉండేది. అయినా స్థానికుల అభిమానం, ధనం, సేవాభావం, ఈ సంస్థకు ఊపిరి పోసాయి. కీర్తిశేషులు కాసర్ల వెంకట రాజయ్య శిక్షణలో, దర్శకత్వంలో, తొలి తరం నటులు "సతీ సావిత్రి" నాటక ప్రదర్శనతో ప్రారంభించి, అనంతర కాలంలో వెను తిరిగి చూడకుండా, సుమారు పాతిక పౌరాణిక నాటకాలు... ద్రౌపతి వస్త్రాపహరణం, భక్త ప్రహ్లాద, శ్రీకృష్ణ తులాభారం, లవకుశ, భక్త రామదాసు, సతీ సక్కుబాయి, సతీ తులసి, శ్రీకృష్ణ రాయబారం, పాండవోద్యోగం వంటి అనేక నాటకాలు ప్రదర్శించారు. ఆరోజుల్లో ఈ నటులు ప్రదర్శించని పౌరాణిక నాటకమే లేదంటే అతిశయోక్తి లేదేమో. కాకెరి లక్ష్మీ కాంత శాస్త్రి, రొట్టె చంద్రశేఖరశాస్త్రి, సంగనభట్ల మాణిక్య శాస్త్రి, తెలంగాణ త్యాగయ్య చాచం కృష్ణయ్య, జగన్నగారి విశ్వనాథశాస్త్రి లాంటి ఉద్దండులు, వారి సరసన దెమ్మ బాలకృష్ణయ్య స్త్రీ పాత్ర ధారిగా తొలి తరం నటులు బహు ప్రశంసా పాత్రులు అయినారు. నాటక సంస్థ రథసారథులలో ఒకరైన కే. వీ. కేశవులు ( రాష్ట్ర మాజీ మంత్రి), 1946లో మంచిర్యాలలో ఆంధ్ర సారస్వత పరిషత్తు మహా సభలలో, శ్రీకృష్ణ తులాభారం నాటకాన్ని ప్రదర్శింప చేయగా, సురవరం ప్రతాపరెడ్డి, మాడపాటి హనుమంతరావు, నార్ల వెంకటేశ్వరరావు వంటి ప్రముఖులు నాటకాన్ని కాంచి, బహుథా ప్రశంసించారు. తర్వాత కాలంలో దేవులపల్లి రామానుజరావు, కాళోజీ నారాయణరావు, పివి నరసింహారావు, స్థానం నరసింహారావు లాంటి మేధావుల ప్రశంసా పాత్రమైంది. స్థానిక దైవం లక్ష్మీ నరసింహ బ్రహ్మోత్సవాలలో, ప్రత్యేక ఓపెన్ థియేటర్ లో ప్రదర్శిత నాటకాలకు జనం టిక్కెట్టు కొని మరీ చూసేవారు. ఆ రోజుల్లోనే సొంత నాటక ప్రదర్శన శాల ఉండేది. రకరకాల సీనరీ పరదాలు, మేకప్ సామగ్రి, గదలు, కిరీటాలు, ఉయ్యాలలు, నిచ్చెనలు, ఫైర్ వర్క్స్, వగయిరా సకల హంగులతో అట్టహాసంగా ఉండేది. మొదటి తెరపై భారతమాత చిత్రపటం కలిగి ఉన్న ఈ సంస్థ ఆ రోజుల్లో పెద్ద సాహసమే చేసింది. ఎందుకంటే ఇది రాజ ద్రోహం కిందకు వచ్చేది. ఫైర్ వర్క్స్ లో యముని రాక, నారదుని మబ్బుల్లో ప్రయాణం, శిశుపాలుని శిరచ్ఛేదం, ప్రహ్లాదుని అగ్నిగుండంలో వేయడం, ద్రౌపదికి కృష్ణుడు చీరలు అందించడం, వంటి ఎన్నో అద్భుతాలను కశో జ్జల శివరామయ్య పర్యవేక్షణలో చూపారు. రెండవ తరం నటులు దశాబ్దకాలం ప్రదర్శన ఇవ్వగా, నాటి సీనియర్ నాయకులుదాదగారి కిషన్ రావు నిర్వహణలో, సంస్కృతాంధ్ర డిగ్రీ కళాశాలకు ప్రారంభ నిధుల సేకరణ గావించారు. గయోపాఖ్యానం నాటకం తెలంగాణలోని చాలా ప్రాంతాల్లో రొట్టె విశ్వనాథశాస్త్రి, గుండయ్య శాస్త్రి, పెండ్యాల శంకర్, ఓజ్జల రామచంద్రం, నరసింహా చారి, గుండి హనుమాన్లు, భోగం పురుషోత్తం వంటి మేటి నటులతో ప్రదర్శించారు. మూడవ తరంలో పౌరాణిక నాటకాలతో పాటు వీరపాండ్య కట్ట బొమ్మన, వీర కాపయ, నాగమ నాయకుడు లాంటి చారిత్రక నాటకాలు పెక్కు సాంఘిక నాటకాలు ప్రదర్శనలను కొనసాగిస్తున్నారు. 1984లో జిల్లా కలెక్టర్ కె ఎస్ శర్మ, 1991 లో కలెక్టర్ బన్వర్ లాల్ ఆహ్వానం మేరకు, వారి సమక్షంలో కరీంనగర్ కళాభారతిలో ప్రదర్శనలిచ్చి బహుమతులు అందుకున్నారు. 1989 లో తెలుగు విశ్వ విద్యాలయం నిర్వహించిన, సాంప్రదాయ పద్య నాటక పోటీలలో సూర్యాపేటలో "కట్టబొమ్మన" ప్రదర్శించారు. 2016లో వరంగల్ లో, వేణుమాధవ్ ఆడిటోరియంలో... అనంతరం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో.. ప్రదర్శన ఇవ్వడం జరిగింది. నిధులు ప్రోగు చేసి సొంత సామగ్రిని సమకూర్చు కున్నారు. ప్రస్తుత నటులలో కొందరు వీడియో, చలన చిత్రాలలో అవకాశాలు పొందారు. విద్యావేత్త విశ్రాంత ప్రాచార్యులు డాక్టర్ సంగనభట్ల నరసయ్య, బహుముఖ ప్రజ్ఞాశాలి, నటులు కొరిడె నరహరిశర్మ, కాకెర్ల దత్తాత్రేయ, ఎస్ రామకృష్ణయ్య, మునిగాల కిషన్ తదితరులు చారిత్రక నటులుగా మిగుల గుర్తింపు పొందారు 1993 లో తెలుగు యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ పేర్వారం జగన్నాథం ద్వారా నిధులు పొంది, స్వర్ణోత్సవాలు జరిపి, గయోపాఖ్యానం నాటకం ప్రదర్శించి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సినీ దర్శకులు దివంగత బి.ఎస్. నారాయణ చేత కళాకారులకు సన్మానాలు చేయించారు. సావనీర్ విడుదల చేశారు. 1955లో ఈ సంస్థ కళాకారులకు ఆంధ్ర నాటక పరిషత్తు 1983లో ఆంధ్ర ప్రదేశ్ నాటక అకాడమీ కాకర లక్ష్మీకాంత శాస్త్రికి, పెండ్యాల సీతారాములకు ఘనంగా సత్కారం చేశాయి. స్థానిక డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ నర్సయ్య నాటక రంగంలో చేసిన కృషికి గుర్తింపుగా గ్రామీణ కళా జ్యోతి అవార్డు లభించింది. నలుగురు వృద్ధ కళాకారులకు గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్ పథకాలను మంజూరు చేసింది. ఎనిమిదిన్నర దశాబ్దాలకు పైగా కళామతల్లికి సేవ చేస్తూ సాంప్రదాయక పద్య నాటకాలను బ్రతికిస్తున్న అపురూప అరుదైన నాట్యమండలి 2017 ఏప్రిల్ 2,3 తేదీలలో నాటి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే.వీ. రమణాచారి, నాటి ప్రభుత్వ చీఫ్ విప్, గత రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ బీసీ కమిషన్ చైర్మన్ బీ. ఎస్.రాములు తదితర ప్రముఖులు హాజరు కాగా, 80 వసంతాల వేడుకలు ఘనంగా నిర్వహించు కున్నారు. ప్రస్తుతం నరహరి శర్మ ఆధ్వర్యంలో, నర్సయ్య పర్యవేక్షణలో, దత్తాత్రి నిర్వహణలో, రామకిష్టయ్య, చంద్రమౌళి, వెంకట రమణ, కిశోర్, మహేందర్, సురేశ్, బాలకృష్ణ,

శేఖర్, నర్సింహమూర్తి, జన్మంచి నరసయ్య, వంశీ కృష్ణ, నరహరి, అమర్, అనిల్, శ్రీనివాస్, రాంకిషన్, సంజీవ్, రాజ గోపాల్ లకు తోడు కాకెరి అరుణ, సంగనభట్ల ప్రతిభ తదితరులు స్త్రీ పాత్రలను పోషిస్తూ, పౌరాణిక చారిత్రక నాటకాల ప్రదర్శనలను కొన సాగిస్తున్నారు.




రామ కిష్టయ్య సంగన భట్ల...

# చేనేతల్లో బహుముఖ ప్రజ్ఞ

గంటల తరబడి శ్రమిస్తేనే నోట్లోకి ఒక ముద్ద. సృజనాత్మక కళాకృతులను ప్రపంచానికి అందించాలనే ఒక దృఢ సంకల్పం. మగ్గాల నుంచి ఆధునిక మరమగ్గాల వరకు ఏ మిషనరీని ఉపయోగించినా నేతన్న చేయి లేకుంటే వస్త్రంగా ఆకృతి దాల్చదు. నాటి నుండి విభిన్న పరిణామాల అనంతరం రకరకాల వస్త్రాలుగా రూపుదిద్దుకొని, అద్దకంతో సొబగులు అద్దుకొని మార్కెట్లో ఆవిష్కరించబడుతున్నాయి. ఆ క్రమంలో అనేక సృజనాత్మక మేధస్సుతో కళలు చోటుచేసుకోవడం ఒక గొప్ప విషయం. చేతి రుమాల నుంచి మొదలుకొని పట్టువస్త్రాల వరకు అనేక విభాగాలలో ఒక్కో ఆవిష్కరణలో ఒక్కో ప్రత్యేకతను సంతరించుకుంటాయి. తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా మరమగ్గాలు ఉన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పద్మశాలి వర్గం నేతవృత్తిని నమ్ముకొని పరిశ్రమలతో జీవనోపాధి పొందుతున్నాయి. కష్టపడి పని చేసి చేనేత కార్మికులు కొందరు యజమానుల వరకు ఎదిగారు. ఆ క్రమంలో అనుకూల, ప్రతికూల పరిస్థితుల కారణంతో అనేక మార్పులు సంభవించడం సిరిసిల్ల పరిశ్రమ వర్గాలలో సహజంగా ఉన్నాయి. ఇతర వృత్తులలో కంటే చేనేత వృత్తిలో కార్మికుడు ఏకధాటిగా గంటల పాటు శ్రమను వెచ్చిస్తేనే గాని ఒక ఆకృతి ముందుకు రాదు. సునిశితమైనటువంటి డిజైన్లు, అనేక సాంకేతిక విభాగాలను మిషనరీల ద్వారా అనుబంధ పరిశ్రమల కూర్పుతో ప్రత్యేకమైనది. స్పెండల్ మిషన్లు, వార్పిండ్లు, డయింగులు, లూమ్స్, ట్విస్టింగ్ మిషన్లు, సైజింగ్‌లు, ప్రాసెసింగ్ యూనిట్లు, ఫినిషింగ్ విభాగాలు ఇలా అనేకమైనటువంటివి వస్త్ర పరిశ్రమలో ఉత్పత్తికి ప్రత్యేక మూలాలు. ఒక్కొక్క విభాగంలో పలు రకాల నైపుణ్యత కలిగిన కార్మికుల శ్రమ ప్రత్యేకంగా ఉంటుంది. చేనేతలు ప్రత్యేక అనుభవంతో కూడిన చేనేత కార్మికుని సృజనాత్మక ప్రత్యేకత. కాలక్రమేణా సాంకేతిక మిషనరీ విభాగాలలో ప్రత్యేకతలు ఎన్ని వచ్చినప్పటికీ చేనేత వస్త్ర ఉత్పత్తిలో నిబద్ధతతో కూడిన కార్మికశక్తి ఎక్కువ శాతంగా కేంద్రీకృతమైంది. సిరిసిల్ల ప్రాంతంలో తయారైన వస్త్రాలు దేశం నలుమూలల్లోకి వెళ్లి బహుళజాతి కంపెనీల ఉత్పత్తుల పోటీకి సరసన నిలిచి 'అగ్గిపెట్టలో చీర'ను సృష్టించిన ఘన చరిత్ర సిరిసిల్లకే దక్కింది. యజమాని నుండి కార్మికుని వరకు మధ్యలో కలిగిన అనేక విభాగాలలో వ్యవస్థ సమ్మేళితంగా మనుగడ సాగుతున్న క్రమంలో.. కార్మికులు, ఆసాములు, యజమానులు మూడు దశల్లో పరిశ్రమ విరాజిల్లుతుంది. మొదటగా కొన్ని ఏళ్ల శ్రమతో కార్మికుడిగా మొదలై ఆసాములుగా, యజమానులుగా ఎదిగిన వారు ఉన్నారు. కుటీర పరిశ్రమలోని అనేక మూలాలలో వారి మధ్య అనుబంధం కనిపిస్తుంది. నేతవృత్తిని నమ్ముకున్న కుటుంబాలలో ఇంటిల్లిపాది శ్రమించి వస్త్రోత్పత్తిలో భాగమవడం సిరిసిల్ల నేత పరిశ్రమలో ఒక ప్రత్యేకం. పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన సిరిసిల్ల నేత వర్గంలో అనేక ఏళ్లుగా ఉత్పత్తిలో మాంద్యంను అనేక సార్లు ఎదుర్కొన్నారు. అయినా వాళ్లు నమ్ముకున్న వృత్తిని వీడలేదు. చేనేత బతుకు జీవన పోరాటంలో నిత్యం ఒక ఆవిష్కరణ కోసం అన్వేషణ జరుగుతూనే ఉంటుంది. ఆనాడు చేనేత మగ్గం ద్వారా ఉత్పత్తి గావించి అనేక అద్భుతాలు సృష్టించారు. నేడు ఆధునిక రేపర్ లూమ్స్‌పై కూడా వారి మార్కును చాటుకున్నారు. కాలక్రమేణా అనేక కొత్త ఉత్పత్తి యంత్రాలు రూపుదాల్చుకున్ననూ మార్కెట్ ఎగుడు దిగుడు పరిస్థితులను ఎదుర్కోవడం వారికి తప్పలేదు. అందుకు ప్రత్యేక కారణంగా ఒకసారి పరిశీలిస్తే దేశంలో బొంబై, సూరత్, సోలాపూర్, అహ్మదాబాద్, గుజరాత్, భీవండిలలో వస్త్ర ఉత్పత్తి కేంద్రీకృతమైన విషయం అందరికీ తెలిసిందే. సిరిసిల్ల వస్త్ర ఉత్పత్తి పరిశ్రమతో దేశంలో ప్రసిద్ధి చెందిన వస్త్ర ఉత్పత్తి కేంద్రాలను పోల్చి చూస్తే అనేక వ్యాపార ఉత్పత్తి విభాగాలు భిన్నంగా ఉంటాయి. అందుకు ప్రత్యేక కారణంగా చెప్పాలంటే సిరిసిల్లకు రవాణా సదుపాయాలలో రైలు మార్గం లేకపోవడం, పెద్ద మార్కెట్లకు అనుసంధానంగా లేకపోవడం ఇది ఒక వెనుకబాటు అని చెప్పవచ్చు. ముడిసరుకులు గానీ, తయారైన ఉత్పత్తులు గానీ ఎగుమతి దిగుమతి విషయంలో నేరుగా సంబంధాలు పెద్ద మార్కెట్లతో లేకపోవడం జరుగుతుంది. తయారైన వస్త్రాన్ని ఇతర రాష్ట్రాల మార్కెట్లలోకి నేరుగా గతంలో ప్రస్తుతం ఎగుమతి చేస్తున్నప్పటికీ ఆశించిన ఫలితాలు దక్కకపోవడం గమనార్హం. సిరిసిల్లలో టెక్స్‌టైల్ పార్క్, అపెరల్ పార్కు కలవు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్‌పిఎం, చీరల తయారీ, మ్యాక్స్ సొసైటీలు, నూలు డిపో ఇలా సిరిసిల్ల నేత వర్గాలకు ఇచ్చి ఊరట కలిగించాయి. మరిన్ని పథకాలను కూడా ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు కొత్త విధానాలను కూడా సిరిసిల్ల నేత వర్గానికి అందివ్వడం ప్రభుత్వాలు చేస్తున్న కృషికి నిదర్శనం. నైపుణ్యత, కళాత్మకతలతో పాటు వృత్తిపై బాధ్యతతో శ్రమించి పని చేసే తత్వం కలిగిన నేత వర్గానికి ఆదరించే అవకాశాలు, పథకాలు పెద్దపీట వేస్తున్నాయి.

# తెలుగు నాటక రంగంలో స్థానం వారిది ప్రత్యేక స్థానం



ఆంధ్ర నాటక రంగ చరిత్రలో నరసింహారావుది ప్రత్యేక స్థానం. నాటక రంగం మనగలిగినంత కాలం ఆయన పేరు శాశ్వతంగా నిలిచి పోతుంది. ఆయన స్త్రీ పాత్రధారణలో అసాధారణ ప్రజ్ఞ కనబరచి నాటక రంగానికే వన్నె తెచ్చారు. పురుషులే స్త్రీ వేషాలు వేసే ఆ నాటి రోజుల్లో రంగస్థలంపై విభిన్నమైన, పరస్పర విరుద్ధ మయిన పాత్రలను ధరించి, ధరించిన ప్రతి పాత్రలోను తమదైన ప్రత్యేకతను చూపించి లీనమై, ముప్ఫయి సంవత్సరాలపాటు లక్షలాది మంది ప్రేక్షకులను మంత్ర ముగ్ధుల్ని చేసిన ప్రతిభ ఆయనకే సొంతం. నటకావతంస, నటశేఖర, నాటకకళా ప్రపూర్ణ, పద్మశ్రీ వంటి బిరుదులు, పురస్కారాలు ఆయనను వరించాయి. స్థానం నరసింహారావు (సెప్టెంబర్ 23, 1902 – ఫిబ్రవరి 21, 1971) ప్రసిద్ధ రంగస్థల, తెలుగు సినిమా నటులు. సత్యభామ, చిత్రాంగి మొదలైన అనేక స్త్రీ పాత్రలను సుమారు 40 సంవత్సరాలకు పైగా ధరించి 3వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చారు. ప్రేక్షకాభిమానంతో సహా పద్మశ్రీ పురస్కారం పొందాడు. స్థానం నరసింహారావు 1902, సెప్టెంబర్ 23 న హనుమంతరావు, ఆదెమ్మ దంపతులకు గుంటూరు జిల్లా బాపట్ల లో జన్మించారు. ఆయన చిన్నతనంలో కూచిపూడి భాగవతులు వచ్చి బాపట్లలో ప్రదర్శనలు ఇచ్చేవారు. అందులో వెంపటి వెంకటనారాయణ అనే ఆయన భామ వేషం అద్భుతంగా కట్టేవారట. ఆ స్త్రీ వేషం తన మనసులో ఎంతో ఆదరంతో మనసులో నిలిచి పోయి ఉండేదని చెప్పారు. ఈ దృశ్యాలన్నీ ఆయన రంగస్థల ప్రవేశం చేయడానికి దోహ దం చేశాయి. 1921లో బాపట్లలోనే జంట కవులైన తిరుపతి వేంకట కవులకు, కొప్పరపు కవులకు శతావధానం పోటీ జరిగింది. నెగ్గిన తిరుపతి వేంకటకవులని సత్కరిం చాలని భావించారు. ఆ సందర్భంగా ప్లీడరు గుమస్తాల బృందం చేత సత్య హరిశ్చంద్ర నాటకం వేయించాలని నిర్ణయించారు. ఆహ్వానాలు వెళ్లిపోయాయి. కానీ చంద్రమతి వేషధారి అస్వస్థుడై రాలేకపోతున్నట్టు చివరి నిమిషం లో తెలిసింది. ప్రత్యామ్నాయం ఏదీ సాధ్యం కాలేదు. చంద్రమతి పాత్రధారి మరొకరు దొరకలేదు.

మరో నాటకం వేద్దామంటే పాత్రధారులంతా లేరు. గుండెల్లో రాయి పడింది. అప్పుడే ఆపద్బాం ధవుడిలా స్థానం దొరికాడు చోర గుడి హనుమంతరావుకి. వారి నాటకం రిహార్సల్స్ జరుగు తున్నప్పుడు వెళ్లి కూర్చోవడంతో పద్యాలన్నీ వచ్చేశాయి. ఒకసారి ఎవరూ లేనప్పుడు పాడుకుంటూ ఉంటే హనుమంతరావు విన్నారు. ఆ ధైర్యంతోనే చంద్రమతి వేషం వేయించారు. స్థానం వారికి చిన్న తనంలోనే చిత్రలేఖనం కూడా అబ్బింది. ఆ కళతోనే, వేరే ఒకరి ఇంట రహస్యంగా తన వేషం తనే వేసుకున్నారాయన. చిన్న చిన్న లోపాలు ఉన్నా అరంగేట్రంలోనే తిరుపతి కవుల ఆశీస్సులు అందు కున్నారు స్థానం. తెనాలిలోని శ్రీరామ విలాస సభలో ప్రవేశించి ఆకాలంలోని గొప్ప నటులందరి సరసన పాత్రలు ధరించి దేశమంతటా పర్యటించి అపారమైన అనుభవం సంపా దించారు. వరంగల్‌లో 'కృష్ణలీల' నాటకంలో యశోద వేషం వేసినందుకు ఆయన జీవితంలో తొలి బంగారు పతకం వచ్చింది. అనతికాలంలోనే ఆయన పేరు మారుమోగి పోయింది. కాపురం బాపట్ల నుంచి తెనాలికి మారింది. "శ్రీరామవిలాస సభ" అనే నాటక సమాజాన్ని స్థాపించి నటననే జీవికగా చేసుకున్నారు. రోషనార (రోషనార నాటకం), తామీనా (రుస్తుం సొహరాబ్ నాటకంలో), సంయుక్త (రాణీ సంయుక్త), శకుంతల (అభిజ్ఞాన శాకుంతలం), సత్యభామ (శ్రీకృష్ణ తులాభారం), చిత్రాంగి (సారంగ ధర), దేవదేవి (విప్రనారాయణ), కోకిల (కోకిల నాటకం), మల్లమ్మ (బొబ్బిలి), మధురవాణి (కన్యా శుల్కం), అనసూయ (అనసూయ నాటకం), మురాదేవి (చంద్రగుప్త), చింతామణి (చింతామణి), సుభద్ర (వీరాభిమన్య), సరళ (ఛత్రపతి శివాజీ), విద్యాధరి (కాళిదాసు), చండిక (చండిక నాటకం) వంటి పాత్రలు వేశారు. ఎన్ని పాత్రలు పోషించినా, ఆయన వేసిన సత్య భామ పాత్ర పోషణ న భూతో న భవిష్యతి. "మీర జాల గలడా నా యానతి" అన్న పాటకు ఆయన చేసిన గాత్రం, చూపిన అభినయం నాటక ప్రేక్షకుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయాయి.

ఆంధ్రదేశంలో దాదాపు 3,000 సార్లు రంగస్థలం మీద పౌరాణిక, చారిత్రక, సాంఘిక నాటకాలలో స్త్రీ పాత్రలను ధరించి ప్రజాభిమానాన్ని చూరగొన్నాడు. శృంగార రసాన్ని ప్రతిబింబించే రీతిలో సత్యభామ పాత్ర, ప్రణయానికి చిత్రాంగిగా, వీరరసాన్ని చిత్రించడంలో రోషనార నాటకంలో రోషనారగా, వలపుల చింతామణిగా, ప్రణయదేవతగా, భక్తురాలిగా, దేవదేవిగా, మధురాతి మధురమైన మధురవాణిగా నవరసాలు కలిగిన పాత్రలను ప్రతిభావంతంగా పోషించాడు. వేషధారణ, వస్త్రాలంకరణలో స్థానం వారిది ఒక ప్రత్యేకత. రకరకాల చీరకట్టు సొగసులతో మనోహరంగా రంగస్థానం మీదకు ప్రవేశించి ప్రేక్షకుల్ని మంత్ర ముగ్ధ ల్ని చేశారు. వీరు సినీ రంగంలో రాధాకృష్ణ (1939), సత్యభామ) వంటి కొన్ని సినిమాలలో నటించారు. 1931 నుండి 1942 వరకు మద్రాసులో సినీనటుడిగా వున్నారు. ఆయన పాడిన పాటలు, పద్యాలు గ్రామ ఫోన్ రికార్డులుగా వచ్చి శ్రోతల్ని ఎంతగానో అందించాయి. తన నటనానుభవాలను చేర్చి "నట స్థానం" అనే గ్రంథాన్ని ఆయన రచించారు. స్థానం నరసింహారావు 1971 ఫిబ్రవరి 21 తేదీన మరణించారు. 1956లో భారత ప్రభుత్వం ఆయనను పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. ఆయన ఈ బహుమతిని పొందిన తొలి ఆంధ్రుడు, కళాకారుడు. ఆయన రంగ స్థలం పై చూపించిన సమయ స్ఫూర్తికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 10వ తరగతి తెలుగు వాచకంలో ఒక పాఠం కూడా పెట్టింది. అయన నటనకు ముగ్ధులైన రంగూన్ ప్రజలు 1938లో బంగారు కిరీటాన్ని బహూకరించారు.

## ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



మధిర ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) మధిర మండలంలోని వంగవీడు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల రైతులు వినియోగించుకోవాలని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు కోరారు. మంగళవారం నాడు మధిర మండలంలోని వంగవీడు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని, పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని, సన్న రకం వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్ ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఐలూరి సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ, చిలువేరు బుచ్చిరామయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తోనే గ్రామాల అభివృద్ధి

**అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం**
**కాంగ్రెస్ నాయకులు తలారి నరసింహ**



వెల్దండ ఏప్రిల్ 15 (వు దయం ప్రతినిధి) కల్వకుర్తి ఎమ్మెల్యే కసి రెడ్డి నారా యణరెడ్డి తోనే గ్రామాల అభివృద్ధి జరుగు తుందని బైరాపూర్ కాంగ్రెస్ నాయకులు తలారి నరసింహ అన్నారు.మంగళవారం బైరాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నిధుల ద్వారా అండ ర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసారు. ఈ సంధర్భంగా కాంగ్రెస్ నాయకులు తలారి నర సింహ మాట్లాడారు..ఎమ్మెల్యే సహకారంతో 10 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించామని అన్నారు.కసిరెడ్డి నారాయణరెడ్డి గ్రామానికి అత్య ధిక నిధులు మంజూరు చేసి అనేక అభివృద్ధి పను లను పూర్తి చేశారని అన్నారు.

ఈ కార్యక్రమంలో నల్ల పెద్ద జంగయ్య జర్పుల శ్రీను నాయక్ చెన్నయ్య నల్ల ఎల్లమ్మ అంజమ్మ బాల్ నర సింహ జోగు శేఖర్ జంగ మ్మ లక్ష్మమ్మ గిరి విష్ణు సత్తయ్య మహిపాల్ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ బహిరంగ సభను విజయవంతం చేయండి

**జిల్లా అధ్యక్షులు యు. మహేష్ కుమార్**



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 15(వుదయం ప్రతినిధి) భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ జాతరను విజయవంతం చేయాలని నారాయణపేట జిల్లా అధ్యక్షులు,మున్సిపల్ మాజీ కౌన్సిలర్ యు.మహేష్ కుమార్ కోరారు. జిల్లా కేంద్రంలోని మెట్రో ఫంక్షన్ హాలులో సాయంత్రం 5 గంటలకు నిర్వహించే మూడవ అంబేద్కర్ జాతరను విజయవంతం చేయాలని ఆయన కోరారు. అంతకంటే ముందు భారం బావి నుండి భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వరకు చేరుకొని అక్కడ అంబేద్కర్ కు పూలదండ వేసి నివాళు లర్పించి అనంతరం మెట్రో ఫంక్షన్ హాలులో నిర్వహించే బహిరంగ సభకు ప్రతి ఒక్కరు హాజరుకావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ బహిరంగ సభకు వేపూరి సోమన్న ,ప్రొఫెసర్ సతీష్ లు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.

## బిజెపి తోనే అభివృద్ధి సాధ్యం



మరికల్ మండల ఏప్రిల్15(వుదయం ప్రతినిధి): కేంద్ర పరిధిలోని ఇబ్రహీంపట్నం లో బిజెపి ఎంపీ డీకే అరుణమ్మ మంగళవారంజాతీయ జెండా ఎగురవేశారు అనంతరం బిజెపిలో భారీ చేరికలు జరిగాయి ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని ఆమె అన్నారు గ్రామాలలో సర్పంచ్లు ఎంపీటీసీలు లేకున్నా లక్షల రూపాయలు నిధులని కేంద్ర ప్రభుత్వం నుండి తీసుకొచ్చినమని కోట్ల రూపాయలతో సిసి రోడ్లు గ్రామపంచాయతీ భవనం ఐమాక్స్ లైట్లు నిధులు ఇచ్చామని ఆమె అన్నారు మరికల్లో ఆమె బిజెపి కార్యకర్తలతో సమావేశమై ఒక ఎంపీ గెలిపిస్తేనే ఇన్ని నిధులు తీసుకొచ్చామని మరియు ఎమ్మెల్యేలు జెడ్పిటిసిలు సర్పంచులు ఎంపీటీసీలు గెలిపిస్తే ఇంకా చాలా నిధులు తీసుకొస్తామని రాబోయే ఎన్నికల్లో డబల్ ఇంజన్ ప్రభుత్వం రావాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో పేట బిజెపిజిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ నర్సం గౌడ్ తిరుపతి రెడ్డి మండల అధ్యక్షులు మంగలి వేణు గోపాల్ మాజీ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి విజయ్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ పాపి రెడ్డి ఆంజనేయులు రాజేష్ వెంకటేష్ యాదవులు రమేష్ మోహన్ రెడ్డి తో పటు వివిధ గ్రామాల నుండి బిజెపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## క్రీడల్లో గెలుపు ఓటమి లు సమానంగా స్వీకరించాలి

**కాంగ్రెస్ నాయకులు పొనుగోటి రవీందర్రావు**
**విజేతలకు బహుమతుల ప్రధానం**



వెల్దండ ఏప్రిల్ 15 వు దయం ప్రతినిధి) క్రీడల్లో గెలుపు ఓటమి లు సమానంగా స్వీకరించాలని కాంగ్రెస్ నాయకులు పొనుగోటి రవీందర్రావు అన్నారు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని కొట్ర గ్రామంలో కొట్ర ప్రీమియర్ లీగ్ సీజన్-5(%ఖూా%)అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. గత 4 రోజులుగా నిర్వహించిన ఈ క్రికెట్ టోర్నమెంట్ గెలుపొందిన విజేతలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కొట్ర గ్రామ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పోనుగోటి రవీందర్రావు, బిజెపి మాజి మండల అధ్యక్షులు జూలూరి బాలస్వామి హాజరై మొదటి విజేతగా గెలుపొందిన 11 బుల్లెట్స్, ద్వితీయ బహుమతిగా గెలుపొందిన టీములకు నగదు బహుమతులతో పాటు షీల్డులను అందజేశారు.

ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉండే క్రీడాకారులను ప్రోత్సహించాలని, క్రీడలు మానసికొల్లసము పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు.

అంతకుముందు విజేతలైన ఇరుజట్లకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కొప్పు వెంకటయ్య, కడారి శ్రీనివాస్ యాదవ్, మల్లయ్య, స్టైల్ కింగ్, ముంగలిశెట్టి పర్వతాలు, బిజెపి 128 భూత్ అధ్యక్షుడు, ఆర్గనైజర్ పరమేష్ మాదిగ, మల్లేష్, సిద్ధార్థ మౌర్య, గుమ్మకొండ పరమేశ్వర్, ముంగల్ శెట్టి శ్రీకాంత్, క్రీడాకారులు బుత్కూరి సైదులు, అభిజిత్, కొప్పు జగన్, కొప్పు మధు, మీసాల శ్రీకాంత్, అరెకంటి శ్రీశైలం, అందుగుల సాయి, బొల్లే రామ్, శ్రీమన్, కుమార్, శ్రీకాంత్, భూష రాజు చందు కుమార్, కావటి రవి, మహేందర్, విజయ్ రావు, శ్రీకాంత్, వసంతం మల్లే ష్, కడారి గణేష్, రాజు, వీకే లడ్డు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నోవాటెల్ లో ఎమ్మెల్యేల సమక్షంలో ఘనంగా బచ్చు రామకృష్ణ జన్మదిన వేడుకలు



కల్వకుర్తి ఏప్రిల్ 15 (వు దయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ జన్మదిన వేడుకలుహైదరాబాద్ లోని నోవాటెల్ హెూటల్ లో ఘనంగా నిర్వహించారు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్లఐలయ్య , కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మహబూబ్నగర్ ఎమ్మెల్యే ఏనం శ్రీనివాసరెడ్డి ,, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచకుల్లా రాజేష్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఎమ్మెల్సీ లు కూచకుంట్ల దామోదర్ రెడ్డి,, బొగ్గరపు దయానంద్ లు రామకృష్ణకు శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అభినందించారు వేడుకల్లో మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, ఆనంద్ కుమార్,, సంజీవ యాదవ్,, శశి పాల్ రెడ్డి ,రామ్ రెడ్డి లు పాల్గొన్నారు అంతకుముందు వెల్దండ మండల కేంద్రంలో, కల్వకుర్తి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, రైస్ మిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో,, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు,, రాజకీయ నేతలు శాలువాలు కప్పి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

## కేయూ పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

**- చలో సచివాలయం విజయవంతం చేయాలి**



హనుమకొండ, ఏప్రిల్ 15(వుదయం జిల్లా ప్రతినిధి) : కాకతీయ యూనివర్సిటీ పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం కేయూ పార్ట్ టైం అధ్యాపకుల అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలో కేయూ కాంటీన్ దగ్గర సమావేశం జరిగింది. ఈ నెల 17న జరిగే చలో సచివాలయం విజయవంతం చెయ్యటం కోసం చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో కేయూ పార్ట్ టైం అధ్యాపకులు డాక్టర్. కె. నాగేశ్వరరావు అధ్యక్షత వహించడం జరిగినది. ఈ సమావేశంలో 21 నెంబర్ రద్దు చేస్తూ ఉద్యోగ భద్రత సర్వీస్ రెటిఫికేషన్, మిగతా విషయాలపై చర్చిచటం జరిగింది ఈ సమావేశములో వర్కింగ్ ప్రెసిడెంట్. డాక్టర్. వి.విజయకుమా. అడ్వసీర్స్. %వీ. ఖ%. సుమంత్ డాక్టర్. ఓ. మోహన్. సీనియర్ అధ్యాపకులు,శ్రీకాంత్ యాదవ్,చారీ ,మమతా ,రజిత,విష్ణుసర్. రవి, రామజ్యోతి, వాణిశ్రీ,. రజనికుమార్ సర్. దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**మధిరలో ముమ్మరంగా టియుడబ్ల్యూజె (ఐజెయు) సభ్యత్వం నమోదు**





మధిర ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇల్లు, ఇళ్లస్థలాలు హెల్త్ కార్డులు ఇవ్వాలని టియు డబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కమిటీ సభ్యులు పాగి బాలస్వామి, శ్రీ రామోజీ యోగేష్ కోరారు. నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం టియుడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వ నమోదు కార్యక్రమం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించారు. తొలి సభ్యత్వాన్ని సీనియర్ జర్నలిస్టులు అట్లూరి సాంబిరెడ్డి, కొంగర మురళి చేతుల మీదగా సీనియర్ జర్నలిస్టు పాగి బాలస్వామికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా మధిర ప్రాంతంలో జర్నలిస్టులుగా పనిచేస్తున్నారని వారు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి సారథిగా వ్యవహరిస్తున్న జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వారు కోరారు. అదేవిధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో, రాజీవ్ యువ వికాసంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు రావిరాల శశి కుమార్, మువ్వా మురళి, మక్కెన నాగేశ్వరరావు, కిలారి కిషోర్,నాళ్ళ శ్రీనివాసరావు,కాకరపర్తి శ్రీనివాసరావు,పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు, సుంకర సీతారాములు, చల్లా శ్రీనివాసరెడ్డి, మువ్వా రామకృష్ణ, రావూరి కృష్ణ ప్రసాద్, తలారి రమేష్, పగిడిపల్లి ప్రభాకర్ రావు,దుబాసి రాజేష్, వేల్పుల పవన్ కళ్యాణ్

రాము,మధు, కంచెపోగు కోటేశ్వరరావు,పల్లబోతు ప్రసాదరావు,వేముల నవీన్,కొంగల విజయ్, పసుపులేటి ఈశ్వర్ రవితేజ, ఆదూరి విజయ్ రాజు, లిక్కి రవీంద్ర, చారు గుండ్ల లక్ష్మీ నరసింహమూర్తి,దొర్నాల కృష్ణ,సంతోష్ వివిధ పత్రికలు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మల్కారం సెక్టార్ నందు ఘనంగా పోషణ పక్షం



దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట ప్రాజెక్ట్ పరిధిలోని మల్కారం సెక్టారు తాళ్ళ మడ అంగన్వాడి సెంటరు నందు ఘనంగా పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శిశు అభివృద్ధి ప్రాజెక్ట్ అధికారిణి హేమ సత్య మాట్లాడుతూ మొదటి 1000 రోజుల యొక్క ప్రాముఖ్యతను, మరియు 2 సంవత్సరాల వరకు పిల్లల పెరుగుదల పర్యవేక్షణ ప్రాముఖ్యత, అదేవిధంగా రక్తహీనత ఏ విధంగా నియంత్రించుకోవాలి.. ఎస్ ఏ ఎం మరియు ఎం ఎ హెచ్, పిల్లల ఆరోగ్య పరీక్షల పై అవగాహన మరియు తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు,అనంతరం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి, సెక్టారు సూపర్వైజర్ బి. శ్రీదేవి, ,అంగన్వాడి టీచర్లు అంగన్వాడి, కార్యకర్తలు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సంధ్య , పోషణ అభియాన్ కో- ఆర్డినేటర్ వీరేంద్ర గ్రామస్తులు పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలోని రైతులు పంట రుణాలను రెన్యువల్ చేసుకోవాలి.

**సొసైటీ సిఈవో ఆంజనేయులు.**



ఖానాపురం ఏప్రిల్ 15 వుదయం ప్రతినిధి.మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని రైతులందరూ సకాలంలో పంట రుణాలను రెన్యువల్ చేసుకుంటే ఏడు శాతం వడ్డీ మాత్రమే రైతుకు పడుతుందని పంట రుణాలను సకాలంలో రెన్యువల్ చేసుకొని రైతులకు 13 శాతం వడ్డీ పడుతుందని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో ఆంజనేయులు మండల రైతులకు తెలిపారు.

ఈ సందర్భంగా సొసైటీ సీఈవో మాట్లాడుతూ సొసైటీలో పంట రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో పంట రుణాలను రెన్యువల్ చేసుకుంటే ఏడు శాతం అంటే 58 పైసలు మాత్రమే వడ్డీ పడుతుందని రైతులకు తెలుపుతూ, సకాలంలో పంట రుణాలను రెన్యువల్ చేసుకూన రైతులకు ఏడు శాతం వడ్డీలో మూడు శాతం తిరిగి మరల రైతు ఖాతాలో జమ అవుతాయని రైతులకు తెలుపుతూ, సకాలంలో పంట రుణాలను రెన్యువల్ చేసుకొని రైతులకు 13% అంటే రూపాయి 38 పైసలు వడ్డీ రైతులకు అదనంగా పడుతుందని రైతులకు తెలుపుతూ పంట రుణాలను తీసుకున రైతులందరూ సకాలంలో రెన్యువల్ చేసుకుంటే తక్కువ వడ్డీతో రైతులు సంతోషంగా ఉండవచ్చని మండల రైతులకు సీఈఓ తెలిపారు.

## ట్రాఫిక్ సిబ్బందికి చలువ కళ్లద్దాలు అందించిన ఎస్పీ కిరణ్ ఖరే



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 15(వుదయం ప్రతినిధి) భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్ సిబ్బందికి మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే చలువ కళ్లద్దాలు అందించారు. ఎండ తీవ్రతను ఎక్కువగా ఉ ండటంతో సిబ్బందికి కంటికి చల్లదనన్నాన్నీ ఇచ్చే కంటి అద్దాలను ఎస్పీ ప్రత్యేక చొరవతో తెప్పించి, సిబ్బందికి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అతినీల లోహిత కిరణాల వలన జబ్బులు వచ్చి అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉ న్నందున, కంటి అద్దాలను సిబ్బంది అందజేశామని, సిబ్బంది తప్పకదరించి, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చలువ కళ్ళద్దాల వలన దుమ్ము, ధూళితో కంటికి ఎలాంటి ప్రమాదం కలుగదని అన్నారు. అలాగే సిబ్బంది ఎప్పటికప్పుడు తగినంత మంచినీరును తాగాలని, ట్రాఫిక్ సిబ్బంది, అధికారులు, ప్రజలతో మర్యాదతో వ్యవహరించాలని, సమర్థవంతంగా విధులు నిర్వహించాలని, సిబ్బందికి ఎలాంటి అవసరాలు అవసరాలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి, డిఎస్పీ ఎ.సంపత్ రావు, భూపాలపల్లి సిఐ .నరేష్ కుమార్, ట్రాఫిక్ ఎస్సై,శ్రీనివాస్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో పాలు అంశాలపై సమావేశం



కాసిపేట ఏప్రిల్ 15 (వుదయం విలేకరి)మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యలయం లో మండల ప్రత్యేక అధికారి పురుషోత్తం నాయక్ అధ్యక్షతన ఎజెండా అంశాల వారిగా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో అన్ని శాఖల గ్రీవెన్స్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం గురించి రాజీవ్ యువ వికాసం పథకం కొరకు వచ్చిన ఆన్లైన్ దరఖాస్తు లను ఈ నేల 30 వ తేది లోగా పరిశీలించాలి సూచించారు అలాగే అంగన్వాడి కేంద్రాల నిర్మాణం ఇతర సౌకర్యాలు పాఠశాలల లో వసతి గృహాలలో పారిశుధ్యం, త్రాగునీరు ఇతర సౌకర్యాలు గురించి ఇంకుడు గుంతలు త్రాగునీటి సరఫరా పారిశుధ్యం పై. గ్రామ పంచాయతీల స్థాయిలో ఇతర సమస్యలు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం పై సమీక్షా రేషన్ కార్డుల పరిశీలన గ్రామ పంచాయతీ భవనం ల నిర్మాణం ఎస్ హెచ్ జి లు బ్యాంక్ లింకేజీ లోనింగ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణ

పశువైద్య కేంద్రం నిర్వహణ . స్కూల్ యూనిఫామ్ ల గురించి సమీక్షా 100% శాతం అక్షరాస్యత స్వయం ఉపాధి టైలరింగ్ పై సమీక్షా అంగన్వాడి కేంద్రాల లో పోషణ పక్వాడ ఈ నెల 15 వ తేదీ నుండి 23 వ వరకు జరుపబడుతుంది అని ప్రతి అంగన్వాడి కేంద్రాల్లో పరిశీలన జరుగుతుంది అని గ్రామాల్లో అనాథ పిల్లల సంఖ్య గుర్తించి ఈ నేల 21 వరకు ఎంపీడీవో కార్యాలయంలో లిస్టు అందించాలి అని సూచించారు %ూ% నుండి 5 వ తరగతి వరకు చదివే పిల్లలను గుర్తించి ఎంపీడీవో కార్యాలయం లో రిపోర్టు అందించుట ప్రధాన మంత్రి విశ్వ కర్మ ఆన్లైన్ లో వచ్చిన దరఖాస్తుల పరిశీలించి తగు చర్యలు తీసుకోనుట గురించి శాఖల వారిగా పురోగతి పై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ సింగ్ తహసీల్దార్ బొజ్జన్న ఎంపీ ఓ

శేఖ్ సఫ్దర్ అలీ ఎంఈఓ వెంకటస్వామి

డాక్టర్ శ్రీమతి సరిత పశువైద్య అధికారి డాక్టర్ దివ్య మెడికల్ అధికారి ఏపిఎం వెంకటేష్ ఈజీఎస్ ఈసీ

మల్లేశ్ సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## ఏపి అటవీ అభివృద్ధి ప్రభుత్వ సలహాదారు పసుమర్తి నియామకం



ఏప్రిల్ 15 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అటవీ అభివృద్ధి కార్యకలాపాలకు సంబంధించి సలహాదారుగాఏపి ప్రభుత్వం దమ్మపేట గ్రామానికి చెందిన రిటైర్ ఐ.ఎఫ్. ఎస్, పసుమర్తి మల్లిఖార్జున రావు, (ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్) రిటైర్డ్ ను సలహాదారుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈయన అటవీ అభివృద్ధి కార్యకలాపాలకు సంబంధించి ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వడానికి నియమించారు. ఈయన పదవీకాలం రెండు సంవత్సరాలు ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ నియామకం పట్ల పట్టణ ఆర్యవైశ్య టౌన్ ప్రెసిడెంట్ దారా ప్రసాద్( %ణజూ%) మాట్లాడుతూ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు దమ్మపేట కు చెందిన పసుమర్తి అటవీ అభివృద్ధి సలహాదారునిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు అదే విధంగా ఏపీ ప్రభుత్వ సలహాదారుగా నియమించిన పసుమర్తి మల్లికార్జున రావుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ రానున్న రోజుల్లో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆయన కోరారు

# జాతీయ రహదారి ఎన్ హెచ్ 365 పై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా, నిరసన.

**జాతీయ రహదారికి ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి.**

**తాహసిల్దార్ హామీతో రాస్తారోకో, ధర్నా, నిరసన విరమణ.**

**ట్రాఫిక్ ను క్లియర్ చేసిన ఎస్ఐ రఘుపతి.**



ఖానాపురం ఏప్రిల్15(వుదయం ప్రతినిధి): ఆరుగాలను కష్టపడి చమటోర్చి సాగు చేసుకుంటున్న రైతన్నల పంటలు చేతికి అందే సమయంలో ప్రకృతి వైపరీత్యంతో మండలంలోని 21 గ్రామపంచాయతీ పరిధిలో గత పది రోజుల క్రితం గాలి దుమారం వడగండ్ల వర్షా%శీ% పడి రైతుల వరి, మొక్కజొన్న, మిర్చి పంటలకు అపార నష్టం వాటిల్తే నేటి వరకు నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిగాని వ్యవసాయ శాఖ అధికారులు కానీ నష్టపోయిన రైతుల పంటలను పరిశీలించిన దాఖలాలు లేదని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుటపడ్డారు. మండల కేంద్రంలోని జాతీయ రహదారి ఎన్ హెచ్ 365 రహదారి క్రింది బస్టాండ్ ఆవరణలోని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి రాస్తారోకో, ధర్నా, నిరసన కార్యక్రమం చేపట్టగా జాతీయ రహదారికి ఇరువైపులా భారీగా వాహనాలు ఆగిపోయి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది ఎదురుగా స్థానిక ఎస్ఐ రఘుపతి సంఘటన స్థలానికి పోలీస్ సిబ్బందితో వెళ్లి రాస్తారోకో ధర్నా నిరసన చేస్తున్న నాయకుల వద్దకు వెళ్లి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ట్రాఫిక్ క్లియర్ చేయాలని తెలుపగా వారు అంగీకరించకపోవడంతో ఎస్ఐ వెంటనే సమస్య పరిష్కారం కోసం మండల రెవెన్యూ అధికారి కిరణ్ కుమార్ కు ఫోన్ ద్వారా సమాచారం అందించి రాస్తారోకో ధర్నా నిరసన చేపట్టిన మాజీ ఎంపీపీకి తహసిల్దార్ ఫోన్ ద్వారా సమాచారం పంపి వెంటనే నష్టపోయిన రైతుల పంటలను పరిశీలించే విధంగా అధికారులను పురమాయిస్తానని తాసిల్దార్ హామీ ఇవ్వడంతో నాయకులు రాస్తారోకో, ధర్నా, నిరసన కార్యక్రమాన్ని విరమించుకున్నారు అనంతరం స్థానిక ఎస్ఐ ఆధ్వర్యంలో ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాజీ మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ గాలి దుమారం వడగల వర్షం వడి గత వది రోజులు కావస్తున్న నేటి వరకు వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో నష్టపోయిన రైతుల పంటలను సర్వే చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. వేలాది ఎకరాలలో రైతుల వివిధ రకాల పంటలకు అపార నష్టం వాటిల్తే వ్యవసాయ శాఖ అధికారులు నామమాత్రంగా వారికి తోచిన విధంగా మండల వ్యాప్తంగా 145 ఎకరాల్లో పంటలకు నష్టం జరిగినట్లు తప్పుడు నివేదికలను జిల్లా అధికారులకు పంపించడం నష్టం జరిగిన రైతుల పట్ల వ్యవసాయ శాఖ అధికారులకు ఎంత పట్టింపు ఉందో వారు జిల్లా అధికారులకు పంపించిన నివేదికను బట్టి తెలుస్తుందని వారు ఎద్దేవా చేశారు. వడగళ్ల వర్షంకు బాస్మతి వరి ధాన్యం రాలిపోవడం ఆడమగ వరి పంట పొలంకు తీరని నష్టం జరగడం పొట్ట దశలో ఉన్న వరికి పొట్టలు పగిలి కంకి తెల్లబడడం తాలూగా మారడం జరిగితే వ్యవసాయ శాఖ అధికారులు వైరస్ తో పంటలు దెబ్బతిన్నాయని కుంటి సాకులు చెప్పడం ఎంతవరకు సమంజసం అని వారు రైతుల పక్షాన వ్యవసాయ శాఖ అధికారులను డిమాండ్ చేశారు. ఇప్పటికైనా తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులు రెవెన్యూ శాఖ అధికారులు స్పందించి గత పది రోజుల క్రితం కురిసిన గాలి దుమారం వడగళ్ల వర్షంతో దెబ్బతిన్న రైతుల పంటలను పూర్తిస్థాయిలో సర్వే చేసి నష్టం జరిగిన ప్రతి ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం ప్రభుత్వం నష్టపోయిన రైతులకు వెంటనే అందించాలని బిఆర్ఎస్ పార్టీ తరపున రైతుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు వల్లెపు శ్రీను, సొసైటీ మాజీ డైరెక్టర్ ఆబోతు అశోక్ యాదవ్, మాజీ సర్పంచి వల్లె సొమయ్య, మండల నాయకులు కుంచారపు వెంకటరెడ్డి,

బూస అశోక్ యాదవ్, మర్రి రామస్వామి, తరాల శ్రీను, ఎస్కే మౌలానా, సిద్ధి సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్ గౌడ్, బందరపు శ్రీను, తేజావత్ బాలునాయక్, జాటోత్ రమేష్, ఏపూరి వెంకన్న రైతులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి.

**రజితోత్సవ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ.**

**ఉమ్మడి జిల్లా మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ గూగులోతు.**





ఖానాపురం ఏప్రిల్ 15 వుదయం ప్రతినిధి. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈనెల 27న వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ఎలుకతుర్తిలో బిఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రజతోత్సవ భారీ బహిరంగ సభకు మండలంలోని 21 గ్రామ పంచాయలతీ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు రైతులు మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి రజితోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు ఉమ్మడి జిల్లా మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ తెలిపారు. నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని చిలకమ్మానగర్, కిరియాతండ గ్రామాల్లో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యఅతిథిగా ఉమ్మడి జిల్లా మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ పాల్గొని రజితోత్సవ బహిరంగ సభ పోస్టర్ను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజితోత్సవ బహిరంగ సభకు సంబంధించిన పలు విషయాలు చర్చించి ఈనెల 27న నిర్వహించే రజితోత్సవ బహిరంగ సభకు భారీగా జన సమీకరణ చేయాలని నాయకులకు కార్యకర్తలకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామసహాయం ఉపేందర్ రెడ్డి, నాయకులు పిన్నపురెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ సొసైటీ డైరెక్టర్ అన్నమనేని రవీందర్ రావు, మాజీ సర్పంచులు బాదావత్ హాట్యనాయక్, దారావత్ సునీతరాజు, నాయకులు ముద్దంగుల సంపత్, ఉడుగుల రాజు యాదవ్ బానోతు మురళి, వజ్జ రమణయ్య, వంగ సుమన్, రవి, రాజు, జంపయ్య, అశోకు, శ్రీకాంత్, బానోతు ఏరియా, ధరంశోతు రాజు, బానోతు బద్రు, లావుడియా శ్రీను, జాటోత్ కిషన్, నునావత్ శ్రీను, గుగులోతు కిషన్, బానోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన 'పది' మూల్యాంకనం

**సజావుగా నిర్వహించిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపిన డిఇఓ రమేష్ కుమార్**



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి)జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పదో తరగతి జవాబుపత్రాల మూల్యాంకనం అత్యంత జాగ్రత్తగా ఈనెల 7వ తేదీన ప్రారంభమై మంగళవారంతో ముగిసిందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మూల్యాంకన కేంద్రంలో చీఫ్ ఎగ్జామినర్లతో డీఈవో రమేష్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ.... జిల్లాలో మూల్యాంకనం ప్రశాంతంగా ముగిసిందని, ఎలాంటి అవరోధాలు లేకుండా అత్యంత పారదర్శకంగా పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ నిర్వహించడం జరిగిందని చెప్పారు. 64 మంది చీఫ్ ఎగ్జామినర్లు, 384 మంది సహాయ ఎగ్జామినర్లు,130 మంది స్పెషల్ అసిస్టెంట్స్ విధులకు హాజరై 1,34,503 జవాబు పత్రాలను మూ ల్యాంకనం చేసినట్లు వెల్లడించారు. ఎక్కడా ఎలాంటి అసౌకర్యాలు లేకుండా పూర్తి చేశామని, సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు.

ఎన్నికలైనా, ఇంటింటి గణనైనా, పరీక్షలు, మూల్యాంకన అయినా అప్పగించిన ఏ విధులైన ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసే జిల్లా విద్యాశాఖకు మంచి పేరు ప్రతిష్టలను తేవడం చాలా సంతోషదాయకమని డిఇఓ అన్నారు. ఇక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా గత 9 రోజులుగా మూల్యాంకన విధుల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి డిఇఓ రమేష్ కుమార్ అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. చివరి మూల్యాంకన ప్రక్రియలో పాల్గొన్ని రానున్న విద్యా సంవత్సరంలో పదవి విరమణ పొందనున్న సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, డి రాజయ్య లను చీఫ్ ఎగ్జామినర్లను శాలువాతో సత్కరించారు. గత మూడు సంవత్సరాల నుండి లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలను మూల్యాంకన ప్రక్రియకు అప్పగించి సహాయ సహకారాలు అందిస్తున్న పాఠశాల ప్రిన్సిపల్ రాజును డిఇఓ శాలువాతో సత్కరించారు. పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం చివరి రోజున రెగ్యులర్ విద్యార్థులు పరీక్ష పేపర్లు తెలుగు 20482, హిందీ 19180, ఇంగ్లీష్ 11991, లెక్కలు 23406, ఫిజికల్ సైన్స్ 26100, బయోసైన్స్ 14088, సోషల్ 17616, ఒకేషనల్ 1604, తెలుగు రెండోవ సబ్జెక్ట్ 36 పేపర్లు మూల్యాంకనం చేసినట్లు డిఇఓ డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. అత్యంత పకడ్బందీగ మూల్యాంకనం ప్రక్రియ జిల్లాలో సజావుగా సాగిందని డిఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామ్స్ ఎసి రాజశేఖర్ రావు, అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్ కురుమయ్య, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్ మూల్యాంకనం పర్యవేక్షణ అధికారులు లతా, సత్యనారాయణ రెడ్డి,జె. శ్రీనివాస్ రెడ్డి, తిరుపతయ్య నరసింహులు,యంఈఓ భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్లు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 23న వాటర్ షెడ్ యాత్ర,


**జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం,**



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 15(వుదయం ప్రతినిధి)ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన పథకంలో భాగంగా ఈనెల 23న వాటర్ షెడ్ యాత్ర అచ్చంపేట నియోజకవర్గం, అమ్రాబాద్ మండలం లోని, ఉప్పునుంతల ,బి కే లక్ష్మాపూర్ గ్రామాలలో చేపట్టనున్నట్లు, నాగర్ కర్నూల్ జిల్లా అదన కలెక్టర్ (లోకల్ బాడీస్) దేవ సహాయం తెలియజేశారు. మంగళవారం నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో వాటర్ షెడ్ యాత్రపై సంబంధిత శాఖ అధికారులతో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) దేవ సహాయం సమీక్ష సమావేశం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే ఎంపీలతో పాటు జిల్లా కలెక్టర్ పాల్గొననున్న వాటర్ షెడ్ యాత్రలో అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

అదనపు కలెక్టర్ దేవ సహాయం, మాట్లాడుతూ ...... వాటర్ షెడ్ లు మన నీటి వనరులకు మరియు పర్యావరణానికి కీలకమైనవని, వాటిని సమర్థవంతంగా నిర్వహించడం చాలా ముఖ్యమని, వాటర్ షెడ్ ల యొక్క ప్రాముఖ్యతను మరియు వాటిని పరిరక్షించడానికి తీసుకోవలసిన చర్యలను అధికారులకు వివరించారు. ఏప్రిల్ 23 తేదీన వాటర్ షెడ్ పథకంపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. భూ సంరక్షణ, నీటి సంరక్షణ, గ్రామీణ ప్రజల జీవనోపాధి మెరుగు కొరకు ఉద్దేశించిన వ్యవసాయ సంబంధమైన పండ్ల తోటల పెంపకం, అధునాతన సాంకేతిక వ్యవసాయ పద్ధతి ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా చేయుడానికి ప్రజల్లో విస్తృత అవగాహన పెంపొందించనున్నట్లు వివరించారు . అటవీ సంరక్షణ లో భాగంగా వాటర్ షెడ్ ప్రాంతాల్లో చెట్లను నరకకుండా చూడాలి మరియు కొత్త మొక్కలను నాటాలని, నేల కోతను నివారించడానికి సరైన వ్యవసాయ పద్ధతులను, నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడా లని, వర్షపు నీటిని సంరక్షించుకొని భవిష్యత్తు తరాలకు అందించాలన్న ముఖ్య లక్ష్యంతో, పర్యావరణ పరిరక్షణ కొరకై చేపట్టనున్న వాటర్ షెడ్ యాత్రను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వాటర్ షెడ్ యాత్రలో విద్యార్థినీ విద్యార్థులను,యువకులను, ప్రజలను, ప్రజాప్రతినిధులను, అధికారులను భాగస్వామ్యం అయ్యేటట్లు చూడాలని సూచించారు. విద్యాధికారులు పాఠశాలల్లో వాటర్ షెడ్ పథకంపై వ్యాసరచన ఉపన్యాస చిత్రలేఖన పోటీలు నిర్వహించాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు వాటర్ షెడ్ యాత్ర పై స్టాళ్లను, ఏర్పాటు చేయాలని, మొక్కలు నాటే కార్యక్రమం, చెక్ డ్యామ్ నిర్మాణం కొరకు భూమి పూజ, తదితర పనులన్నీ పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. వాటర్ షెడ్ నిర్వహణలో స్థానిక ప్రజలు చురుకుగా పాల్గొనాలి తెలియజేశారు. సమీక్షా సమావేశంలో డిఆర్డిఏ పిడి చిన్న ఓబులేసు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్, జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరులో పోషణ పక్వాడ కార్యక్రమం





సత్తుపల్లి ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి)సత్తుపల్లి. ప్రాజెక్ట్ పరిధిలోని వేంసూరు మండలం కందుకూరు 1 2 3అంగన్వాడి కేంద్రాల్లో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లుల ఉద్దేశించి సీడీపీఓ కనకదుర్గ మాట్లాడుతూ, 1000,ల ప్రాముఖ్యత రెండు సంవత్సరముల లోపు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని , పోషకాహార లోపం ఏ గ్రామంలోనూ ఏ ఇంటిలోనూ ఉండకూడదని దానికోసమే ప్రతి సంవత్సరం సెప్టెంబర్ లో వారం రోజులు మార్చిలో 15 రోజులు ఈ పోషణ పక్కవాడ ప్రోగ్రామ్ నిర్వహించడం జరుగుతుందని ప్రతి తల్లి కుటుంబ సభ్యులు ప్రతినెల అంగన్వాడీ కేంద్రానికి ఒకటవ తారీఖున తీసుకువచ్చి పిల్లల బరువులు ఎత్తులు జబ్బ కొలతలు తీయించుకొని పిల్లల పోషణస్థితి తెలుసుకోవాలని ప్రతి గర్భిణీ బాలింతలు అంగన్వాడీ కేంద్రంలోని భోజనం చేయాలని సీడీపీఓ కనకదుర్గ ఈ సమావేశంలో చెప్పడం జరిగింది ఎప్పుడైతే గర్భిణీ మంచి ఆహారం తీసుకుంటుందో ఆ తల్లి ఆరోగ్యంతో పాటు బిడ్డ ఆరోగ్యం కూడా బాగుంటుందన ప్రతి బిడ్డ మంచి బరువుతో జన్మిస్తాడని సిడిపిఓ తల్లులను కోరడం జరిగింది తల్లులకు కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తల్లులు ఉద్దేశించి కనకదుర్గ మాట్లాడటం జరిగింది మరియు కందుకూరు గ్రామంలోని రెండు సంవత్సరాల లోపు పిల్లల కుటుంబాల సందర్శించి పిల్లల ఆరోగ్యం గురించి కుటుంబ సభ్యులకు కనకదుర్గ చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్కిల్ సూపర్వైజర్ వసంత రాణి, అంగన్వాడీ టీచర్లు, సుశీల, పద్మ ఎస్తేర్ రాణి చామంతి, తల్లులు హాజరయ్యారు.

# పేద ప్రజల అండ ఎర్రజెండా.!

**– సోషలిస్టు వ్యవస్థ నిర్మాణమే కమ్యూనిస్టుల లక్ష్యం**

**– భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి**





హనుమకొండ, ఏప్రిల్ 15(వుదయం జిల్లా ప్రతినిధి) :: దేశంలో పాలకవర్గాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజాస్వామిక ఉద్యమాలను తీవ్రతరం చేయవలసిన పరిస్థితి ఆసన్నమైనదని నేదునూరి జ్యోతి తెలిపారు. మంగళవారం రోజున కాజీపేట మండలం రావి నారాయణరెడ్డి కాలనీలో గుగులోతు రమేష్ అధ్యక్షతన మహాసభ జరగగా సమావేశానికి ముఖ్య అతిథిగా భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి హాజరై మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం విభజన రాజకీయాలు చేస్తూ దేశాన్ని విడగొట్టే చర్యల్ని తీవ్రంగా ఖండించారు.

వ్యతిరేక చట్టాలు కార్మిక వ్యతిరేక చట్టాలు ముస్లిం మైనార్టీ వ్యతిరేక చట్టాలు తీసుకొస్తూ ముస్లింల పైన రైతుల పైన దళితులపైన దాడులు కొనసాగించడానికి ప్రజాస్వామిక వాదులు తిప్పి కొట్టాలన్నారు. 16 లక్షల కోట్ల రూపాయల్ని పెట్టుబడిదారీ వర్గాలకి రుణాలు మాఫీ చేసి మేము పెట్టుబడిదారీ వర్గం తరపున అని చెప్పిన మోడీ ప్రభుత్వాన్ని 99 శాతం గా ఉన్న కార్మిక వర్గం ఒక్క శాతంగా ఉండే అటువంటి పెట్టుబడిదారి వర్గాన్ని కూలదోసి శ్రామిక శ్రేయో రాజ్యం అయినటువంటి సోషలిస్టు వ్యవస్థ నిర్మాణానికి వర్గ పోరాటాలని తీవ్రతరం చేస్తామని తెలిపారు. పేదలు, ధనికుల మధ్య తీవ్ర అంతరాలు దీనికి దారితీస్తాయని పేర్కొన్నారు. పేద ప్రజల అండ ఎర్రజెండా ప్రతి శ్రామిక జన వాసాలలో ఎగురుతూనే ఉంటుందన్నారు. అనంతరం హనుమకొండ జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ మాట్లాడుతూ ఆర్ఎన్ఆర్ నగర్లో పేదలు గుడిసెలు వేసుకొని 15 సంవత్సరాలుగా ఎండలో వానలో కష్టాలు ఎదుర్కొంటున్నారని, ఈ గుడిసె వాసులకు వెంటనే పట్టాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మే నెల 26,27 తేదీలలో హనుమకొండ జిల్లా మహా సిపిఐ మహాసభలు హసన్ పర్తి మండల కేంద్రంలో జరుగుతాయ అధిక సంఖ్యలో పాల్గొ ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీసీ హక్కుల రాష్ట్ర సాధన సమితి ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, కాజీపేట మండల సిపిఐ కార్యదర్శి మునిగాల బిక్షపతి, సహాయ కార్యదర్శి మాలోతు శంకర్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు రాసమల్ల దీన, దొమ్మటి ప్రవీణ్, రాంపూర్ శాఖ కార్యదర్శి మంద సుమన్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాస మల్ల కుమార్, ఏం కమల, భీమనమ్మ, పద్మ, ఎల్లమ్మ, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి ముందుగా ఎర్రజెండాను ఎగురవేయడం జరిగింది. మహాసభనూతన నాయకత్వాన్ని ఎన్ను కొనడం జరిగింది. రావి నారాయణరెడ్డి కాలనీ కార్యదర్శిగా గుగులోత్ లోతు రమేష్, సహాయ కార్యదర్శిగా చిల్లువేరు రాజేశ్వరి, కార్యవర్గ సభ్యులుగా కృష్ణ మనమ్మ, భూక్య మమత, ఉర్సు వనిత, చప్పిడి రజిత, వల్లపు రేణుక ను ఎన్నుకోవడం జరిగిం4

# భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 15(వుదయం ప్రతినిధి)భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు అన్ని మండలాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు షెడ్యూల్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం భూ భారతి నూతన రెవెన్యూ చట్టం, ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియపై అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలతో టెలి కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ప్రతి మండలంలో భూ మాత నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు షెడ్యూల్ రూపకల్పనతో పాటు అన్ని ఏర్పాట్లు చేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి చట్టంపై ప్రజలకు సలహాలు, సూచనలు అందచేయాలని సూచించారు. మండల స్థాయిలో రెవెన్యూ సమస్యలపై సమగ్రమైన నోట్స్ తయారు చేయాలని ఆయన స్పష్టం చేశారు. నూతన చట్టం ప్రకారం మాత్రమే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, సక్సేషన్లు, సాదా బైనామ చేయాలని తెలిపారు. భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై రెవెన్యూ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. భూ సమస్యల పరిష్కారం కొరకు వచ్చే ప్రజలతో గౌరవప్రదంగా వ్యవహరించాలని, ప్రజల సమస్యలను సావధానంగా విని పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. హెల్ప్ డెస్క్ కు వచ్చే ప్రజల వివరాలు రిజిష్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని పైలెట్ ప్రాజెక్ట్ క్రింద ములుగు, ఖమ్మం నారాయణపేట, కామారెడ్డిలలో ఒక్కొక్క మండలాన్ని ఎంపిక చేసిందని తెలిపారు మే నెలలో మన జిల్లాలో ఒక మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయాల్సి ఉంటుందని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ప్రజల నుండి వచ్చే సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వానికి నివేదికలు పంపాల్సి ఉంటుందని తెలిపారు. వేసవి దృష్ట్యా అవగాహన సదస్సులు నిర్వహణ లో అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపికలో పూరెస్టు ఆఫ్ ది పూర్ కుటుంబాలను ఎంపిక చేయాలని తెలిపారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండాలని సూచించారు. ప్రతి గ్రామం నుండి లబ్ధిదారుల జాభితా తయారు చేయాలని అట్టి జాబితా ప్రకారం విచారణకు గెజిటెడ్ అధికారులను విచారణ అధికారులుగా నియమించనున్నట్లు తెలిపారు. ప్రతి గెజిటెడ్ అధికారికి 200 మంది లబ్ధిదారుల జాభితా ఇవ్వడం జరుగుతుందని, ప్రతి రోజు కనీసం 25 మంది లబ్ధిదారుల విచారణ చేపట్టి ఇట్టి ప్రక్రియను 8 రోజుల్లో పూర్తి చేయాలని తెలిపారు. ఈ నెల 21వ తేదీ వరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాభితా అందజేయాలని, 22 నుంచి 30 తేదీ వరకు ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి అర్హుల ఎంపిక చేయాలన్నారు.

ఈ టెలి కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లు చర్చలో పార్లమెంట్ సాక్షిగా బిజెపి అబద్ధాలు

**రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం**
**దేశంలో హిందూ మతం ఒకటే ఉండాలని మోడీ సర్కార్ భావిస్తుంది**
**ప్రజాస్వామికవాదులు మోడీ విధానాలను తిప్పి కొట్టాలి**
**తప్పుడు ప్రచారంతో వక్ఫ్ బోర్డు పై నిందలు**
**–సిపిఐ రాష్ట్ర సమితి కార్యదర్శి ఎం. బాల్ నరసింహ**
**మోడీది కుటిల నీతి**
**ముస్లింల హక్కులను కాలరాయడమే బిజెపి లక్ష్యం**
**ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్**

**వక్ఫ్ సవరణ చట్టాన్ని నిరసిస్తూ సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు నాగర్ కర్నూల్ లో ఆందోళన**



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 15(వుదయం ప్రతినిధి)వక్ఫ్ సవరణ బిల్లు చర్చ సమయంలో పార్లమెంట్ సాక్షిగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం,బిజెపి దాని అనుబంధ పార్టీలు అబద్ధాలు చెప్పాయని,

రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా ఎన్డీఏ ప్రభుత్వం వ్యవహరిస్తుందని...ప్రజాస్వామికవాదులు మోడీ విధానాలను తిప్పి కొట్టాలని సిపిఐ రాష్ట్ర సమితి కార్యదర్శి, నాగర్ కర్నూల్ జిల్లా సమితి కార్యదర్శి ఎం.బాల్ నరసింహ అన్నారు. సిపిఐ జాతీయ సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో వక్ఫ్ చట్ట సవరణను నిరసిస్తూ అంబేద్కర్ కూడలిలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి కార్యదర్శి ఎం. బాల్ నరసింహ మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ తీరును తీవ్ర స్థాయిలో దుయ్య బట్టారు. పార్లమెంట్ ఉభయ సభల చర్చలో భాగంగా బిజెపి దాని మిత్రపక్షాల మంత్రులు ఎంపీలు మాట్లాడిన తీరు సభ్య సమాజానికి తల వంపుగా భావిస్తున్నామన్నారు. ముస్లింలకు సంబంధించి దాతలు దానం చేసిన భూములపై కన్నేసిన మోడీ సర్కార్ కుటిల నీతితో ముస్లింలలోని పేదలకు మేలు చేస్తున్నామని గొప్పలు చెబుతూ బిజెపికి అంట కాగుతున్న బడా బాబుల కు వక్ఫ్ ఆస్తులు కట్టబెట్టడమే లక్ష్యంగా ఈ చట్ట సవరణ అని ఆయన అభివర్ణించారు. దేశంలో దేవాదాయ భూములను ఆస్తులను పరిరక్షించడానికి ఉన్న విధంగా ముస్లింలకు సంబంధించిన వవక్ఫ్ భూములను పరిరక్షించడానికి ఒక బోర్డు అనాదిగా చట్టబద్ధంగా ఉంది అన్నారు. నరేంద్ర మోడీ తిరుమల తిరుపతి లాంటి దేవస్థానాల తోపాటు దేశంలో అనేక పేరుగాంచిన ఆలయాలు ఉన్నాయని ఆయా ఆలయాల కమిటీలలో హిందూ యేతరులను నియమిస్తారా అని ఆయన ప్రశ్నించారు..? అలా చేయనప్పుడు ముస్లింలకు సంబంధించిన ధార్మిక సంస్థలలో హిందువుల భాగస్వామ్యం ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఇది కేవలం ముస్లిం సమాజాన్ని అనుగదొక్కడానికే నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్రగా భావిస్తున్నామని ఆయన ఆరోపించారు. రాజ్యాంగం దేశంలోని పౌరులకు మతాలకు కల్పించిన హక్కులను హరించడం సరికాదని సూచించిన అందుకు భిన్నంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆరోపించారు. మతోన్మాదంతో విర్రవీగుతున్నా నరేంద్ర మోడీ దేశంలో హిందూ మతం అనేది ఒకటే ఉండాలనే సిద్ధాంతంతో ముందుకు వెళ్తున్నారని అందులో భాగమే ఈ వక్ఫ్ సవరణ చట్టమని ఆయన అభివర్ణించారు. దేశంలో అన్నదమ్ముల మాదిరిగా కలిసిమెలిసి ఉంటున్న ప్రజల మధ్య చిచ్చు రేపడానికే ఇలాంటి చట్టాలు తీసుకువస్తున్నారని బాల నరసింహా ఆరోపించారు. పార్లమెంట్ లో చర్చ సందర్భంగా వక్ఫ్ బోర్డు వారు ఏ భూమి తనదని చెప్తే అది వారికే చెందుతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దేశ చరిత్రలో ఇప్పటివరకు ఎక్కడ కూడా ఇలాంటి ఒక్క ఘటన కూడా జరగలేదని వక్ఫ్ అనే పదానికి ముందు నిర్వచనం తెలుసుకొని పార్లమెంట్ లో మాట్లాడాలని ఆయన హితవు పలికారు. సిపిఐ అనుబంధ సంస్థ అయిన ఇన్సాఫ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు ఎస్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకు రావడంలో దురుద్దేశం దాగి ఉందన్నారు. వక్ఫ్ ఆస్తులపై కన్నేసిన నరేంద్ర మోడీ తన కనుసనల్లో ఉన్న మీడియా సోషల్ మీడియాను ఉపయోగించుకొని తప్పుడు ప్రచారం చేయించి ఈ బిల్లుకు రూపకల్పన చేశారన్నారు. ముఖ్యంగా ఎన్డీఏకు పూర్తిస్థాయిలో మెజార్టీ ఉన్న సమయంలో ఇలాంటి బిల్లులు తీసుకురాకుండా మిత్రపక్ష పార్టీల కు ప్రాతినిధ్యం వహిస్తున్న చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్, చిరాగ్ పాస్వాన్ లాంటి వారి మద్దతుతో అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం వారిని బదనాం చేయడానికి ఈ నెపమంతా వారిపై నెట్టడానికి కుట్రపూరితంగా వ్యవహరించిన మిత్రపక్ష పార్టీలు కళ్ళు మూసుకొని బిల్లుకు మద్దతు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. వక్ఫ్ సవరణ చట్టం లోని 6 చట్టాల సవరణలను దాని ద్వారా జరిగే నష్టాలను ఫయాజ్ కళ్ళకు కట్టినట్లు వివరించారు. నరేంద్ర మోడీ విధానాలను ప్రజలు తిప్పి కొట్టాలని ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో చంద్రబాబు నాయుడు నితీష్ కుమార్ లాంటి వారికి ముస్లిం సమాజంతో పాటు సామాజిక భావాజాలం కలిగిన ప్రతి ఒక్కరు తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జి అధ్యక్షత వహించి ఎన్డీఏ ప్రభుత్వ విధానాలను తీవ్ర స్థాయిలో దుయ్య బట్టారు. ముస్లిం సంఘాల బాధ్యులు మహమ్మద్ ఇబ్రహీం, షేక్ యాకుబ్ బావజీర్, ఖాజా బాబా, మహమ్మద్ నిజాం, నసీర్ తదితరులు మాట్లాడుతూ ముస్లింల హక్కులను హరించడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకొని వచ్చిందని ఆరోపించారు. ఒక సవరణ చట్టాన్ని ఒప్పుకునేదే లేదని దానిని రద్దు చేసే వరకు పోరాటం సాగిస్తామని వారు ప్రతిజ్ఞ బునారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు కృష్ణాజి రవిందర్ బొల్లెద్దుల శ్రీనివాసులు కుక్బదిన్ బాల మురళి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బిజ్జా శ్రీనివాసలు న్ఇన్సాఫ్ జిల్లా నాయకులు ఎండీ యూసుఫ్ ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేసు మల్ల శివకృష్ణఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మధు గౌడ్ సిపిఐ మైనారిటీ నాయకులు ఎండి ఖాజా సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కొత్త రామస్వామి,

ముస్లిం మైనారిటీ సంఘాల నాయకులు షేక్ ఫరీద్ అహ్మద్, ఖాజు బాబా, ముస్తాఖ్ అహ్మద్, మహమ్మద్ అలీ, అనీస్, సయ్యద్ అహ్మద్, మహమూద్ అలీ, మహమ్మద్ ఖాజా, మహమ్మద్ సుల్తాన్, మహమ్మద్ ఖలీల్, మహమ్మద్ జాఫర్, మహమ్మద్ జహంగీర్ లతోపాటు ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ విజయశాంతి ని మర్యాదపూర్వకంగా కలసిన ఎమ్మెల్యే జారె



ఏప్రిల్ 15 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్నికైన గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అభిమాన నాయకురాలు సినీనటి విజయశాంతి ని హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

## ఈనెల 25 26 తేదీల్లో సిఐటియు శిక్షణా తరగతులు



ఏప్రిల్ 15 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): కార్మిక ఉద్యోగుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న కార్మిక పోరాటాల రథసారథి సిఐటియు జిల్లా శిక్షణ తరగతులు ఈనెల 25 26 తేదీలలో దమ్మపేట లో నిర్వహిస్తున్నట్టు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ తెలిపారు. దమ్మ పేటలో రెండు రోజులపాటు నిర్వహించే తలపెట్టిన జిల్లా క్లాసులను విజయవంతం కోసం మంగళవారం ఇంటింటికి కరపత్ర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ పాలకులు అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టే టందుకు కార్యకర్తలకు రెండు రోజులపాటు ఈ క్లాసులను నిర్వహిస్తున్నామని అన్నారు. మారిన రాజకీయ ఆర్థిక పరిస్థితులపై సిఐటియు నాయకులు కార్యకర్తలకు అవగాహన కల్పించి భవిష్యత్తు పోరాటాల రూపకల్పనకు ఈ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఈశ్వరమ్మ, బుల్లెమ్మ, శ్రీదేవి, వెంకటలక్ష్మి,కుమారి,శ్రావణి,వర్షిని తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమం ప్రారంభం

**మరికల్ కేంద్రంలోని మంగళవారం జెడ్పి హెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్**



హైదరాబాద్,ఏప్రిల్15(వుదయం పతినిధి): మొదటి రోజు బడిబాట కార్యక్రమం ప్రారంభించారు కదా నువ్వు ఉపాధ్యాయురాలు నాగరత్నమ్మ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ఐదవ తరగతి విద్యార్థుల ఇండ్లకు వెళ్లి స్కూల్లో ఉన్న కంప్యూటర్ ల్యాబ్స్ మరియు రోబోటిక్స్ ల్యాబ్ అటల్ టింకర్ ల్యాబ్స్ డిజిటల్ క్లాస్ రూమ్ లో గురించి విద్యార్థులకు తల్లిదండ్రులకు వివరించారు ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఉద్యోగాలు సాధిస్తారని లక్షల రూపాయలు పెట్టి ప్రైవేటు స్కూలు వెయ్యడం పేదవాళ్లకు శాపంగా మారిందని అందుకు మీ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో వేస్తే మంచి బోధన అందిస్తామని ఆమె అన్నారు ప్రతి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులని అడ్మిషన్ చేయాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు

## తాహసిల్దార్ ఆఫీస్ కొత్త భవనానికి మార్చిన అధికారులు

మరికల్ ఏప్రిల్15(వుదయం ప్రతినిధి): తహసిల్దార్ ఆత్మకూర్ రోడ్డుకు కొత్త భవనాన్ని మార్చిన అధికారులు ప్రజలకు ఇబ్బందులు మరికల్ నుండి ఆత్మకూరు రోడ్డుకు తహసిల్దార్ ఆఫీస్ కి వెళ్లడానికి దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్నందుకు ప్రజలకు వృద్ధులకు మహిళలకు ఇబ్బందులు అవుతాయని బైకులు లేనివారు ఆటోలో వెళ్లాలంటే ఆటో వంద రూపాయలు అడుగుతాడని పేద ప్రజలకు తీవ్ర ఇబ్బందులు అవుతున్నాయని ప్రజలు విలేకరుల సమావేశంలో తెలిపారు

## వేంసూరు సబ్ స్టేషన్ పరిది లో విద్యుత్ నిలిపివేత



సత్తుపల్లి ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి ) వేంసూరు మండల పరిధిలోని వేంసూరు సబ్ స్టేషన్ పరిది లో గల ఎర్రగుంటపాడు మరియు చౌడవరం , వేంసూరు మరియు మర్లపాడు గ్రామాలకు బుధవారం నాడు ఉదయం 09 గంటల నుండి 11 గంటల వరకు 11 కే వి లైన్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని,

ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని ప్రజలు గమనించి, సహకరించగలరని ఏఈ అంకారావు కోరారు .

# వార సంతలో మజ్జిగ పంపిణీ



జన్నారం, ఏప్రిల్ 15(వుదయం విలేకరి) యువ నాయకుడు ముడుగు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం వార సంత లో మజ్జిగ పంపిణీ కార్యక్రమం గత 7వ వారల నుండి కొనసాగుతుంది. వేసవి కాలం లో వార సంత కు వచ్చే వివిధ గ్రామలకు చెందిన ప్రజల దాహర్తి ని తీర్చేందుకు స్వచ్ఛందంగా మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు ముడుగు ప్రవీణ్ తెలిపారు.


ఈ కార్యక్రమం లో పొనకల్ మాజీ ఎంపిటిసి రాగుల శంకర్, వెంకటేశ్వరరావు, సత్తన్న,తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను పారదర్శకంగా నిర్వహించాలి :జేసీ మోతిలాల్



జన్నారం, ఏప్రిల్ 15(వుదయం విలేకరి) ధాన్యం కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ మోతిలాల్ సూచించారు.మంగళవారం జన్నారం పట్టణంలోని ఐకేపీ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, ఐకెపి, పిఎసిఎస్ అధికారులు, మహిళలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ధాన్యంలో 17% తేమ ఉంటూ తాలా, తప్ప లేకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఏ. రవి ఉన్నారు.

# అగ్ని ప్రమాదాలపై అవగాహన



జన్నారం, ఏప్రిల్ 15(వుదయం విలేఖరి) అగ్ని ప్రమాదాలు జరిగితే సమాచారం ఇవ్వాలని జన్నారం మండల అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ కోరారు. అగ్ని ప్రమాదాల నివారణ వారోత్సవాల సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం జన్నారం పట్టణంలోని బస్టాండ్, మార్కెట్ ఏరియా, తదితర ప్రాంతాలలో ఉన్న ప్రజలకు, వ్యాపారులకు అగ్ని ప్రమాదాల నివారణ కు తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించి కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు.అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు సమాచారం అందిస్తే సకాలంలో వచ్చి మంటలను ఆర్పి వేస్తామని, ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హు లందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి

**నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 15(వుదయం ప్రతినిధి అర్హత కలిగిన వారికి ఖచ్చితంగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. నియోజక వర్గానికి ఓ ప్రత్యేక అధికారినీ నియమించడం జరుగుతుందని, ఆ ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో అర్హుల ఎంపిక పారదర్శకంగా చేయాలనీ ,అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చేటట్లు చూడాలన్నారు. నియోజకవర్గానికి కేటాయించిన 3500 ఇందిరమ్మ ఇండ్లను అర్హులందరికీ వచ్చేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు.అనంతరం భూ భారతి పై అధికారులతో కలెక్టర్ చర్చించారు. యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ బెంషాలం, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ ఆర్. డి. ఓ. రాంచందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## మరికల్ పోలీస్ స్టేషన్ అకస్మాత్తుగా తనిఖీలు చేసిన ఎస్పీ



మరికల్ మండల ఏప్రిల్15వుదయం ప్రతినిధి): కేంద్రంలోని మంగళవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం అకస్మాత్తు తనిఖీ చేశారు పోలీస్ స్టేషన్ సందర్శించి ఫైళ్ళు పరిశీలించారు పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదు దారులకు మర్యాద ఇవ్వాలని వచ్చిన ఫిర్యాదుకు వెంటనే ఎఫ్ ఐ ఆర్ చేసి విచారణ చేయాలని ఆయన అన్నారు వందకు ఫోన్ చేసిన వెంటనే స్పందించాలని అన్నారు పోలీసు విధులు అందరు సక్రమంగా నిర్వహించి మంచి పేరు సంపాదించుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి ఎస్ఐ రాము తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# నష్టపరిహారం చెక్కు అందజేత



జన్నారం, ఏప్రిల్ 15(వుదయం విలేకరి) వన్యప్రాణుల దాడిలో మృతి చెందిన పశువుల యజమానులకు అటవీ శాఖ నష్టపరిహారం అందిస్తుందని మండలంలోని ఇందనపల్లి ఎఫ్ ఆర్ ఓ కారం శ్రీనివాస్ అన్నారు. జన్నారం మండలంలోని మురిమడుగులో రెండు నెలల క్రితం సందవేణి రాజంకు చెందిన మేకలు అడవి కుక్కల దాడిలో చనిపోయాయి.దీంతో మంచిర్యాల డిఎఫ్ఓ మంజూరు చేసిన అరవై ఐదు వేల రూపాయల నష్టపరిహార చెక్కును మంగళవారం రాజంకు ఎఫ్ఆర్ఓ అందజేశారు. ఈ కార్యక్రమంలో అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

## జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో వీడ్కోలు వేడుకలు




మెట్ పల్లి ఏప్రిల్ 15 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ మనోహర్ గార్డెన్ లో జ్ఞానోదయ డిగ్రీ అండ్ పిజి కళాశాలలో డిగ్రీ ఫైనల్ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎస్పీబాకిరన్ డాక్టర్ జాకబ్ కిరణ్ కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ లు పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలని చదువు చెప్పిన అధ్యాపకులు మీ ఎదుగుదల చూసి గర్వపడాలని ఆ విధంగా మీరు పై చదువులు చదివి ఉన్నత స్థాయి లో ఉండాలని ఇంతకుముందు జ్ఞానోదయ డిగ్రీ కళాశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరారు అలాగే మీరు కూడా ఉన్నత స్థానంలో ఉండి కళాశాల పేరు తేవాలన్నారు

ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ ప్రిన్సిపాల్ కెవి సంతోష్ వైస్ ప్రిన్సిపాల్ రాజు అధ్యాపక బృందం పాల్గొన్నారు

## ఈ నెల16న ఉచిత కంటి చికిత్స శిబిరం..

**జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట్ దాస్**



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి)జిల్లా వైద్య ఆరోగ్యశాఖ,జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల 16న బుధవారం నాడు ఉదయం 9నుండి 11గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరము నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.వెంకట్ దాస్ తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనంలోని గది నెంబర్ 102లో కంటి శిబిరం ఉదయం 9నుండి 11గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు,సాధారణ పరీక్షలు నిర్వహించి,అందులో అవసరమైన వారికి, క్యాటరాక్టు పొర గల వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు మహబూబ్ నగర్ ఏనుగొండ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించ నున్నట్లు తెలిపారు. రోగులకు ప్రత్యేక అంబులెన్స్ ద్వార ఏనుగొండకు పంపనున్నట్లు తెలిపారు.రోగులు ముందుగా బి.పి,షుగర్ పరీక్షలు చేసుక్కొని రిపోర్టు వెంట తెచ్చుకోవాలని తెలిపారు.ఈ ప్రాంత రోగులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఓటర్ కార్డు,ఏదేని గుర్తింపు కార్డు అయన జిరాక్స్ కాపీ, ఫోన్ నెంబర్ ని తమ వెంట తెచ్చుకోవాలని తెలిపారు వివరాలకు 9440876556 లో సంప్రదించాలన్నారు.

# కోనోకార్పస్ మొక్కలను రక్షించుకుందాం

-పర్యావరణ శాస్త్రవేత్తలు




హైదరాబాద్,ఏప్రిల్15(వుదయం పతినిధి): తెలుగు రాష్ట్రాలలో బహుళ ప్రయోజనాలను అందిస్తున్న కోనో కార్పస్ మొక్కలను రక్షించుకుందామని ప్రముఖ శాస్త్రవేత్తలు ప్రొఫెసర్ ఎ.ఆర్. రెడ్డి, సిసిఎంబి పూర్వ డైరెక్టర్ డాక్టర్ సి.హెచ్. మోహన్ రావు, జన విజ్ఞాన వేదిక పూర్వ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఉస్మానియా యూనివర్సిటీ వృక్ష శాస్త్ర ప్రొఫెసర్ బి.ఎన్.రెడ్డి, జన చైతన్య వేదిక అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, జీవ శాస్త్ర నిపుణులు గోపాలకృష్ణ పేర్కొన్నారు. జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో కోనోకార్పస్ మొక్కలను రక్షించుకుందాం అనే అంశంపై మీడియా సమావేశం వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ప్రముఖ వృక్ష శాస్త్రవేత్త, యోగివేమన విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ కోనోకార్పస్ మొక్కపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పరిశోధనలు జరిపిన ప్రొఫెసర్ ఎ.ఆర్ రెడ్డి ప్రసంగిస్తూ మొక్కలన్నిటిలో అత్యధిక కార్బన్ డై ఆక్సైడ్ ను తీసుకొని అత్యధిక ఆక్సిజన్ ను అందిస్తున్న మొక్క కోనోకార్పస్ అని తన పరిశోధనలో తేలిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా కోనోకార్పస్ పై జరిపిన పరిశోధనలన్నీ మంచి ప్రయోజనాలున్నాయని పేర్కొన్నాయన్నారు. తక్కువ నీరున్నా బ్రతుకుతుందని, ఎలాంటి నిర్వహణ వ్యయం ఉండదని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాలలో అపోహలను నమ్మి మంచి ప్రయోజనాలు గల కోనోకార్పస్ మొక్కలను నరక వద్దని విజ్ఞప్తి చేశారు. ప్రపంచంలో సగటున ఒక మనిషికి 421 మొక్కలు ఉండగా, బ్రెజిల్ లో 500, అమెరికాలో 470 ఉండగా భారతదేశంలో కేవలం 28 మొక్కలు మాత్రమే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలను ఎక్కువ తీసుకుంటుందనే ప్రచారం అవాస్తవమని, నీటి లభ్యత లేని దుబాయ్, సౌదీ అరేబియాలో కోనోకార్పస్ మొక్కలను విరివిగా పెంచుతున్నారని తెలిపారు. కోనోకార్పస్ గుబురుగా పెరగడం వల్ల పక్షులు గూళ్ళు పెట్టుకోలేవన్నారు. ప్రతి మొక్క నుండి అన్ని ప్రయోజనాలు పొందలేమని, కొన్ని పండ్లు ఇస్తాయని, కొన్ని పూలు ఇస్తాయని, మరికొన్ని నీడను, కలపను ఇస్తాయన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ బాధ్యతాయుత స్థానంలో, గౌరవప్రదమైన పదవిలో ఉన్న శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కోనోకార్పస్ మొక్క ఆక్సిజన్ పీల్చుకొని కార్బన్ డై ఆక్సైడ్ ను విడుదల చేస్తుందని పేర్కొనడాన్ని తీవ్రంగా ఖండించారు. తెలుగు రాష్ట్రాలలో వాల్టా చట్టాన్ని అమలు చేయడం లేదని, చెట్లను నరికిన వాళ్లపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పులో చెట్లను నరకడం మనుషులను నరికినట్టే భావించాలని తీర్పునిస్తూ ప్రతి నరికిన చెట్టుకి లక్ష రూపాయల పెనాల్టీ విధించిందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం కోనోకార్పస్ చెట్లను నరికే కార్యక్రమాన్ని కొనసాగిస్తే సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం వేస్తామన్నారు. మొక్కల మాఫియా అబద్ధాలను ప్రచారం చేస్తుందన్నారు. కోనోకార్పస్ విదేశీ మొక్క అని ప్రచారం చేస్తున్నారని, మనదేశంలో ఉన్న సగం మొక్కలు విదేశాల నుండి వచ్చినవేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ వృక్ష శాస్త్ర ప్రొఫెసర్ బి.యన్. రెడ్డి, జీవశాస్త్ర నిపుణులు గోపాలకృష్ణ, వి.ఎన్. ప్రసాద్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# సమాజానికి మరిన్ని సేవలందించాలి



జన్నారం,ఏప్రిల్ 15(వుదయం విలేకరి) సమాజ సేవ పై మరింత దృష్టి పెట్టి సమాజ సేవ చేసేందుకు నడుంబిగించాలని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ అన్నారు.సోమవారం రాత్రి జన్నారం పట్టణంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆనంద మేళాలో జన్నారం పట్టణానికి చెందిన మంచిర్యాల జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్ కు ఆదర్శ కళా సమితి ఆధ్వర్యంలో నంది అవార్డును అందజేశారు.శ్రీరాముల గంగాధర్ సమాజానికి మంచి సేవలు అందిస్తున్నారని ఎంపీ ప్రశంసించారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 15(వుదయం ప్రతినిధి రైతులకు అన్నివిధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండి వారి సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నదని నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డిఅన్నారు.మంగళవారం నారాయణపేట మండలం అపిరెడ్డిపల్లి,కోటకొండ గ్రామాల్లో రబీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం రైతు సంక్షేమం కోసం కట్టుబడి ఉందని అన్నారు.రై తులకు 2లక్షల రుణమా ఫీ చేసిందనీ,రైతు బందు వేసిం దన్నారు.ఖరీఫ్ లో మద్దతు ధరకు వరీదాన్యం కొని క్విం టాలుకు 5వందల బోనస్ ఇచ్చిందని అన్నారు.ఈ రబీ లో ప్రభుత్వమే వరీ దాన్యం కొనుగోలు చేస్తుందని అన్నా రు.ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యాన్ని2320 కి క్వింటాలు సాధా రణ గ్రేడ్ కు 23వందలకు కొన డం జరుగుతుందనీ తెలిపా రు.ఈ సారి గతం కన్నా ఎక్కు వ ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ శరణప్ప,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గవినొల్ల గోవర్ధన్ రెడ్డి,హన్మతు,గ్రామ నాయకులు శుభాన్ రెడ్డి,విశ్వనాథ్,ప్రశాంత్,సాయిలు, బాలప్ప, కాశీనాథ్,నర్సింహులు రాజు, కన్నిరెడ్డి ,రాంచందర్ ,అశోక్ రెడ్డి, బాల కిష్టమ్మ,రమణమ్మ,పాల్గొన్నారు.అలాగే కొటకొండలో జరిగిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజయ లక్ష్మీ,ప్రత్యేక అధికారి రాములు, ఏ పి ఎం గోపాల్,సిసి లు విజయ,నర్సింహులు,వి ఏ ఒ భిమేష్,రాజేశ్వరి,భారతమ్మ,అనిత,కాంగ్రెస్ నాయకులు ఎడ్ల రాజు, ప్రభంజనరావు,లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు భరోసా సీఎం రిలీఫ్ ఫండ్

- గ్రామ పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్





మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) పేదలకు భరోసా సీఎం రిలీఫ్ ఫండ్ అని కాంగ్రెస్ గ్రామపంచాయతీ అధ్యక్షుడు సురేష్ నాయక్ అన్నారు. శాసనసభ్యులు ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు మల్లయ్య కుంట తండా గ్రామంలో తేజవత్ సుశీల రూ.60,000,తేజవత్ నందా 37,500,బానోత్ నాగమ్మ 25,000 లకు చెక్కులు అందజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి లేని పాలన జరుగుతుందని ఆయన అన్నారు. గతంలో కదిలిన మెదిలిన కష్టార్జితం ఆశించేవారని ఆయన ఆరోపించారు.ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఆయన వెంట యువకులు పెద్దలు కార్యకర్తలు కార్యకర్తలు ఉన్నారు.

# మల్లికార్జున స్వామిని దర్శించుకున్న జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీమల్లికార్జున స్వామి జాతర మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆశిరెడ్డి రాజేశం రంజిత్ రెడ్డి కాశిరెడ్డి జనార్ధ న్ విడిసి సభ్యులు ఆయా కుల సంఘాల సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కరాటే లో పేట విద్యార్థులకు బ్లాక్ బెల్ట్



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 15(వుదయం ప్రతినిధి) మాస్టర్ కేశవ్ ఇంటర్నేషనల్ కరాటే అకాడమీలో ఏడేళ్ళ పాటు శిక్షణ పొందిన నారాయణపేట జిల్లా కేంద్రం మడి ఏరియాకు చెందిన అభిలాష్,హరిప్రియలు బ్లాక్ బెల్ట్ లు సాధించినట్లు మాస్టర్ అశోక్ తెలిపారు. బ్లాక్ బెల్ట్ విద్యార్థులకు మక్తల్ లో జరిగిన కరాటే కతాస్ శిక్షణను తిలకించిన తదనంతరం మక్తల్ సి. ఐ. రామ్ లాల్ వారి కార్యాలయంలో బెల్ట్ లను ప్రధానం చేసి సర్టిఫికెట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ అశోక్, షీ టీమ్ జిల్లా పోలీస్ బాల్ రాజు ఉన్నారు. ఈ సందర్భంగా సిఐ రామ్ లాల్ మాట్లాడుతూ విద్యార్థులు కరాటే తో పాటు ప్రతి ఆట పోటీలలో చదువులలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి బంగారు పతకాలు సాధించాలని ఆయన విద్యార్థులకు సూచించారు.

# వరి దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం...

ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం చిన్న మెట్పల్లి మోహన్ రావు పేట గ్రామాల్లో మంగళవారం పాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు కాలం రైతులు ప్రశ్నించి పండించిన వారి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి అమ్ముకోవాలన్నారు దళారీలకు విక్రయించి మోసాలకు గురి కావద్దని ఆయన తెలిపారు రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగనీయకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజతోత్సవ సభకు బీడీ కార్మికులకు ఆహ్వాన పత్రిక అందజేత...

ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) ఈ నెల 27వ తేదీన జరగబోయే రజతోత్సవ సభకు రావాల్సిందిగా కోరుట్ల బీడీ కార్మికులను ఆహ్వానించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగా కేసీఆర్ బీడీ కార్మికుల కష్టాన్ని గుర్తించి దేశంలోనే బీడీ కార్మికులకు జీవన భృతి ఇచ్చిన ఏకైక రాష్ట్రం మన తెలంగాణ అని వారికి గుర్తు చేశారు మొదట బీడీ మహిళలకు 1000 పెన్షన్ ఇచ్చుకున్నాం తరువాత 2000 చేసుకున్నాం మల్ల కేసీఆర్ ప్రభుత్వం వస్తే 4000 ఐతుండే కానీ దురదృష్టవశాత్తు కొందరి తప్పుడు ప్రచారాలతో కేసీఆర్ ప్రభుత్వం పోయిందని మిగిలిన బీడీ కార్మికులకు కూడా పెన్షన్ అందించాలని మొన్ననే అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరానని మహిళలకు వివరించారు ఒకవేల వారు ఇవ్వనున్న మల్ల వచ్చేది మనమే మల్లి అందరిని ఆదుకునేది కేసీఆర్ గారే అని మహిళకు తెలిపారు అలాగే కోరుట్ల పట్టణంలో పలు కుల సంఘ సభ్యులను కలిసి కేసిఆర్ రజతోత్సవ సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు మహిళలందరూ కేసీఆర్ ని ఆశీర్వదించడానికి ప్రతి ఒక్కరు ఈ నెల 27వ తేదీన జరగబోయే వరంగల్ సభకు రావాల్సిందిగా విన్నవించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు చీటీ వెంకట్రావు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కౌన్సిలర్లు భారత రాష్ట్రసమితి పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ తనిఖీలు... జరిమానాలు...

కోరుట్ల మున్సిపాలిటీ ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు...



కోరుట్ల ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపల్ ప్రత్యేక అధికారి జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అదేశాల మేరకు మున్సిపల్ కమీషనర్ ఏ మారుతి ప్రసాద్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని హెూటళ్లు రెస్టారెంట్లు చికెన్ సెంటర్లు ఆర్డర్ మెస్ లో పరిశుభ్రత నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై పుర అధికారులు మంగళవారం తనిఖీ చేపట్టారు తాజా ఆహారాన్ని మాత్రమే వినియోగదారులకు అందించాలని సూచించారు నిలువ ఉంచిన ఆహారం సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న రెస్టారెంట్ షాప్ లకి అకస్మిక తనిఖీలు నిర్వహించచారు సింగల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీనం పరుచుకొని సుమారుగా 12 వేల రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని తెలిపారు దీనిని ఉదేశించి మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తి స్థాయిలో నిషేదించాలి లేని యెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి పొడి హానికరక చెత్తను వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో ఎస్ డబ్ల్యు ఎం-2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడును ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్ జగదీష్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి మహేష్ మున్సిపల్ సిబ్బంది జవాన్లు పాల్గొన్నారు

# నీటి ఎద్దడి పై అధికారులు శ్రద్ధ తీసుకోవాలి బిజెపి పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 15(వుదయం ప్రతినిధి జిల్లా కేంద్రం నారాయణపేట పట్టణంలో వేసవి లో నీటి ఎద్దడి ఏర్పడి ప్రజలు సతమతం అవుతున్నారనీ నగర బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వర్షాకాలం,శీతాకాలంలో మిషన్ భగీరథ పైపు లైన్లు తరచూ లీకేజీ అయ్యి రోజుల తరబడి ప్రజలకు నీటి సరఫ రా నిలిచిపోయి కష్టాలు పడ్డారని అన్నారు.వేసవి లోను మిషన్ భగీరథ పైపు లైన్లు మరమ్మతుతో నీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని అన్నారు.అయినా మున్సిపల్ అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోక పోవడం విచారక రమని అన్నారు.ఇప్పటికైనా రానున్న వేసవిని రోజులను దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకోవాలని కోరారు.

# భూభారతిలో అప్పీలు వ్యవస్థ...



జగిత్యాల ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా14 ఏప్రిల్ 2025 న ప్రారంభించిన భూ భారతి చట్టంలో అప్పీలు వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సర్వీసుల అసోసియేషన్ జగిత్యాల మాజీ అధ్యక్షులు న్యాయవాది హరి ఆశోక్ కుమార్ ప్రజల సమాచారం కోసం తెలిపారు తహశీల్దార్లు జారీ చేసే పాస్ పుస్తకాల్లో లేదా భూదార్ పై ప్రజాలకెవరికైనా అభ్యంతరాలుంటే రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో)కి అప్పీలు చేసుకునేందుకు భూభారతి చట్టంలో సెక్షన్ 15 నిబంధన 14 ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించింది.ఆర్డీవో ఇచ్చిన తీర్పు పై అభ్యంతరాలుంటే జిల్లా కలెక్టర్ కు రెండో దశలో అప్పీలు చేసుకోవచ్చు ఆర్డీవో చేసిన మ్యుటేషన్ల పై లేదా ఆర్డీవో చేసిన సాదాబైనామాల క్రమ బద్ధీకరణపై ఎవరికైనా అభ్యంతరాలుంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకునేందుకు వీలుంది కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరాలుంటే భూమి ట్రిబ్యునల్ లో అప్పీలు చేసుకోవచ్చు ఇలా అప్పీలు చేసుకునేందుకు వ్యవస్థ ధరణి చట్టంలో అవకాశం లేక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు భాదితులు కోర్టులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉండేది ఈ ప్రధాన లోపాన్ని సవరిస్తూ భూ భారతి చట్టంలో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అప్పీలు వ్యవస్థ కు అవకాశం కల్పించినట్లు హరి ఆశోక్ కుమార్ వివరించారు

# చలివేంద్రాలు ప్రజల దాహార్తిని తీరుస్తాయి.... ఎంపిడిఓ



కోదాడ ఏప్రిల్ 15(వుదయం) ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతుండడంతో ప్రజల మంచినీటి దాహార్తి తీర్చడం కోసం, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని చిలుకూరు ఎంపీడీవో గిరిబాబు, ఎం పి ఓ నరసింహారావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం గిరిబాబు మాట్లాడుతూ ప్రజలు మంచినీటి దాహం తీర్చుకోవాలే తప్ప వృధా చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమమే కాకుండా చెన్నారి గూడెం గ్రామ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న పంచాయతీ కార్యదర్శి సౌరికను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్యదర్శి పూల శ్రీనివాస్, గ్రామపంచాయతీ సిబ్బంది , అంగన్వాడి, టీచర్ నాగలక్ష్మి, వీ, బీ, కే గంట నాగేంద్రమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ పిండ్రాతి రమణ మరియు గ్రామ పెద్దలు, యువకులు అందరూ పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో జువ్వడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని అమలు పరచడంలో అంబేద్కర్ ఆశయాలకు పూర్తి విరుద్ధంగా ప్రవర్తిస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు కోరుట్ల మండలం లోని చిన్న మెట్పల్లి గ్రామంలో ఏఐసిసి పిసిసి పిలుపు మేరకు మంగళవారం నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్రలో పాల్గొని ప్రసంగించారు

ఈకార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు బోయినపల్లి సత్యనారాయణ రావు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పెనుమాండ్ల సత్యనారాయణ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేశం గౌడ్ మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి నగునూరి గంగాధర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గంగాధర్ సరికెల నరేష్ చిన్న మెట్పల్లి గ్రామ మండలకాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నాయకులు మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించిన స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే

**-క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రజల దశాబ్దాల కళ నెలవేరిన వేళ**





రామకృష్ణాపూర్/ఏప్రిల్ 15(వుదయం ప్రతినిధి) పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశి కృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథులుగా హాజరై రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎంపీ వంశి కృష్ణ మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రచారంలో భాగంగా ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు బ్రిడ్జి సమస్య ప్రధాన అంశంగా ఉండేదని, ఎమ్మెల్యే గా వివేక్ గెలిచిన సంవత్సర కాలంలో బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామని, ఇచ్చిన మాటప్రకారం ప్రజల కోరిక నెరవేర్చామని తెలిపారు. కరోనా సమయంలో నిలిచిన అజ్ని ప్యాసింజర్ రైలును పునరుద్ధరించడం జరిగిందని అన్నారు. సింగరేణిలో కాక వెంకటస్వామి మొదలు పెట్టిన పెన్షన్ స్కీంను నేడు పదివేలకు పెంచాలని సంబంధిత మంత్రికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, త్వరలోనే పెన్షన్ పెరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

అ్న రైలును రవీంద్రకఖని రైల్వే స్టేషన్ లో నిలుపుదల చేస్తామని పేర్కొన్నారు.చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వేంకస్వామి మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన మూడు నెలల్లోనే బ్రిడ్జిని ప్రారంభించాలని దృఢంగా ఉన్నప్పటికీ గుత్తేదారుడుకి రావల్సిన నిధులు, భూ నిర్వాసితులకు అందాల్సిన నష్ట పరిహారం పూర్తి స్థాయిలో రాకపోవడంతో కొంత ఆలస్యమైందని వెంటనే వారికి రావల్సిన నిధులు మంజూరు చేయించి పనులను వేగవంతం చేయడం, బ్రిడ్జిని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో రోడ్లు, డ్రెయినేజీలు, మంచినీటి సౌకర్యార్థం కొరకు స్పెషల్ డెవలప్మెంట్ నిధులు మంజూరు చేపించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని తెలిపారు. అలాగే విద్యా, వైద్య రంగానికి పెద్ద పీట వేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో రెండు వంద కోట్ల రూపాయలతో నూతన ఓరవడితో విద్యాలయాన్ని నిర్మిస్తామని తెలియజేశారు. అలాగే సన్నబియ్యం, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, ఐదు వందల రూపాయలకే వంట గ్యాస్ ఇవ్వడంతో పాటు, రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువకులకు నాల్గు లక్షల రూపాయల ఋణాలను త్వరలోనే మంజూరు చేస్తానని, ప్రతి నిరుద్యోగి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టిపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, అధికార ప్రతినిధి శ్రీనివాస్, మాజీ చైర్మన్ జంగం కళ, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, నాయకులు గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్, యాకూబ్ అలీ, నీలం శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

# ఇటీవల మరణించిన ఉద్యమ నాయకుడు వెడ్మ కిషన్ కు ఘన నివాళులు అర్పించిన పలువురు

కాసిపేట ఏప్రిల్ 15 (వుదయం విలేకరి) మండలంలోని పల్లం గుడా (గోండు గూడ) కు చెందిన వెడ్మ కిషన్ (34) విద్యుత్ షాక్ కు గురై మరణించి మంగళవారం నాటికి ఐదు రోజులు కాగా ఐదు రోజుల కార్యక్రమం (దీపం ఆర్పుట) కార్యక్రమంలో భాగంగా మంగళవారం వెడ్మ కిషన్ కు తెలంగాణ రాష్ట్ర గిరిజన ఆర్థిక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొట్నక తిరుపతి బెల్లంపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మైపాతి అరుణ్ కుమార్ మాజీ తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రావి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు స్థానిక మాజీ జడ్పిటిసి పల్లె చంద్రయ్య బిఆర్ఎస్ కాసిపేట మండల ప్రెసిడెంట్ బొల్లు రమణారెడ్డి



వేముల కృష్ణ మాజీ సర్పంచ్ స్థానిక ఆదివాసి నాయకులు బిఆర్ఎస్ నాయకుల తో కలిసి పరామర్శించారు

దూర ప్రాంతాల నుంచి వచ్చిన ఆదివాసి ఉద్యమ నాయకులు వెడ్మ కిషన్ యాదిలో ఆయనను గుర్తు చేస్తూ పాట రూపంలో నివాళులు అర్పించారు . ఈ



సందర్భంగా కుటుంబ సభ్యులతో. మృతికి కారణాలు తెలుసుకొని, ఓదార్చారు. బాధిత కుటుంబ సభ్యుల ను ధైర్యంగా ఉండాలని, సూచించారు వారి వెంట స్థానిక ఆదివాసి నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# గోశాల మాయమైంది- మానవత్వం మంట కలిసింది

## గోశాల ముసుగులో గోల్మాల్ చేస్తున్న మోసగాళ్లు ఎక్కువైపోయారు.

(గద్వాల ఏప్రిల్ 15 వుదయం ప్రతినిధి )జోగులాంబ గద్వాల జిల్లాలో గోశాల పేరుతో దాతల నుంచి సొమ్ము వసూలు చేసి వాళ్ల పేరు మీద భూములు కొని ట్రస్ట్ పేరిన ప్రజలను మోసం చేస్తూ, వచ్చిన చందా అమౌంట్ తో జల్సాలు చేస్తూ, గోమాతలను అమ్ముతున్న దరిద్రమైన వ్యాపారం ప్రస్తుతం చాలా గొప్పగా నడుస్తుంది..ఇక్కడ కనిపిస్తున్నటువంటి గోశాల లోపలికి కొన్ని వేల ఆవులను పంపించారు, పంపించిన ఆవులు ఎక్కడికి మాయమైపోయాయి..? అన్న ప్రశ్న ప్రతి ఒక్కరిని కలవర పెడుతుంది.ఎంతో మంది భక్తుల నుండి మరియు దాతల నుండి విరాళాలు సేకరించిన వాళ్ళు అక్కడ గోశాల కట్టడాలు మరియు గోవుల సంరక్షణ చేయాల్సింది పోయి, మొత్తానికి గోషాలనే మాయం చేశారు... ఇన్ని రోజులు వసూలు చేసిన సొమ్మును లెక్కపక్క లేకుండా ఏ విధంగా ఉపయోగించారో ఏం చేశారో అనే మిస్టరీ ఇప్పుడు తెరపైకి రావడం జరిగింది.



పట్టా మా పేరు మీద ఉందనే సాకుతో గోశాల చాటున గోల్మాలైన భూములను అమ్ముకొని హైందవ భక్తుల మనోభావాలను తాకట్టుపెట్టి హిందువుల చేతగానితనాన్ని ఆసరాగా చేసుకుని సొమ్ము చేసుకుంటుంటే ఎవరు కనిపెట్టలేరు అనే ధైర్యంతో ఇంత పెద్ద మోసానికి తెర లేపరని వాదన గట్టిగా వినపడుతుంది. ఇలాంటి పరిస్థితులను ప్రతి ఒక్కరు ఖండించాలి లేకుంటే ఇదే ప్రవృత్తిగా ఏర్పడి హిందూ సమాజం తలదించుకునే రోజు వస్తుందని ప్రతి ఒక్కరు గమనించాలి, ఎందుకంటే వాళ్ళు చేస్తున్న ఆసాంఘిక వ్యాపారం మన నమ్మకమైన భక్తి భావనతో ముడిపడి ఉంది ఆ నమ్మకమే మంట కలిసిపోతే, విలువలు గల సమాజంలో విలువ లేని మతంగా మారే అవకాశం మనం కల్పించిన వాళ్ళం అవుతాం. ప్రతి ఒక్కరి మదిలో క్రింది ప్రశ్నలు వేదనకు గురి చేస్తున్నాయి.. 1) ఆ గోశాల ఎందుకు అమ్మకానికి గురవుతుంది. 2) గోశాల మాటున ఇన్ని రోజులు దాతల నుంచి సేకరించిన విరాళాలు ఎన్ని కోట్ల సొమ్ము అక్రమంగా ఎక్కడికి పోయింది అనే వివరాలు ఈ సమాజానికి తెలియాల్సి ఉంది.

3) గోశాల పేరుమీదా దాతలు విరాళాలు ఇస్తున్నప్పుడు, భూములు కొన్నప్పుడు నుంచి గోశాల నిర్వహణ వరకు సక్రమంగా చేశారు అనే నమ్మకంతో ప్రతి రూపాయి నమ్మకంతో పెట్టారు కనుక అక్కడ జరిగే ప్రతిదీ గోషాలకు సంబంధించిన దానిగా ఉండాలే తప్ప వ్యాపారంగా ఎందుకు మారింది అన్నదే పెద్ద సందేహం. 4) అది పట్టా భూమి అయితే ఇన్ని రోజులు గోశాల యొక్క షెడ్లు, రూములు, గో సంరక్షణ ఖర్చు ఎక్కడి నుంచి వచ్చింది అంటే దాతలు నుంచి వసూలు చేసిందే కదా అంటే గోశాల మాటున ఇన్ని రోజులు చేసింది నమ్మకద్రోహమా లేక వ్యాపారామా అనే విషయాలు ప్రతి హైందవ బంధువుడికి తెలియాల్సి ఉంది. 5) ఈ రోజు వీళ్ళ స్వార్థం కొరకు గోశాలను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్మకానికి పెట్టారు, ఇలానే వదిలేస్తే రేపు ఊర్లో ఉన్న గుడి గోపురాలను కూడా అమ్మకానికి పెడతారు. దీన్ని ఖండించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉంది. 6) చుట్టుపక్కల ఉన్న ఎవరినడిగిన అది గోశాల అక్కడ గోవులున్నాయి, గో సంరక్షణ జరిగుతు ఉండేడిది అనే మాట ప్రతి ఒక్కరు చెప్తారు కనుక కచ్చితంగా అక్కడ ఏదో దాచిపెట్టి ప్రజలను మోసం చేస్తున్నారని అభిప్రాయం ప్రతి ఒక్కరు వ్యక్తం చేస్తున్నారు.... కనుక దానిమీద పూర్తి వివరాలు సేకరించాలీ. అక్రమాలకు పాడిపడిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం శిక్షించాలని కోరుకుంటున గద్వాల జిల్లా ప్రజలు ఆవేదనతో గో సంరక్షణ కార్యకర్త లు

# ప్రభుత్వ బడిలోనే నైపుణ్యమైన విద్య, విద్యార్థుల సంపూర్ణ వికాసం.

కోదాడ టౌన్ ఏప్రిల్ 15(వుదయం)

పట్టణంలో పీఎం శ్రీ జడ్పీ బాయ్స్ హై స్కూల్ బడిబాట కార్యక్రమాన్ని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. కోదాడ మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్ మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో ఉచిత పుస్తకాలు, నోట్ బుక్స్, రెండు జతల దుస్తులు, మధ్యాహ్నం భోజనం, ఉదయం పూట పలహారం రాగి జావ అందిస్తూ నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు తెలిపారు. హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను కలిసి 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను తమ హైస్కూల్లో చేర్పించాలని కోరారు. బడిబాట కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ,




హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిగురుపాటి శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు, ఎల్ .దేవరాజు, ఎస్ కె. కాజా మియా, కె .రామకృష్ణ, బడుగుల సైదులు, ఈ. శ్రీలత, టి .సైదిరెడ్డి, వై. సైదులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**– జిల్లా ఉపాధ్యక్షుడు డా బత్తుల శ్రీనివాస్ యాదవ**



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) డోర్నకల్ మండలం గొల్లచర్ల హుణ్య తండా లింబ్య తండా గ్రామాల్లోజై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు డా బత్తుల శ్రీనివాస్ యాదవ్ నేతృత్వంలో వందలాదిమంది కార్యకర్తలతో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో స్వతంత్రం కొరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే ఎన్నో ఉద్యమాలు చేసి మహాత్మా గాంధీ యొక్క సిద్ధాంతాలైన సత్యం ,అహింసా మరియు ధర్మం ప్రజలలోకి తీసుకెళ్తూ, దేశంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు నవ సమాజ నిర్మాణం కొరకు అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాసి వారి యొక్క ఆశయసాధనకు ప్రతి పౌరుడు కృషిచేసి రాజ్యాంగంలో పొందుపరిచిన విషయాలను ప్రజలందరికీ వివరించాలన్నారు .భారత దేశంలో ప్రతి పౌరుడు యొక్క హక్కులను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఆయన అన్నారు.అలాగే కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే విధంగా తమ సొంత రాజ్యాంగాన్ని ఏర్పాటు చేస్తూ దేశాన్ని అధోగతి పాలు చేస్తుంది .ప్రపంచ దేశాలన్నింటిలోకెల్లా భారత రాజ్యాంగం చాలా గొప్పదనీ ప్రపంచ దేశాలు మన రాజ్యాంగ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుంటారని అటువంటి రాజ్యాంగాన్ని పౌర హక్కులను కాలదోస్తున్న బీజేపీ సర్కారుకు రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారని ఆయన తెలిపారు. జై బాబు జై భీమ్ కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశం దేశ సంపదను అందరికీ సమానంగా పంచడం పౌర హక్కులను కాపాడడం, సమానత్వం పెంపొందించడం రాజ్యాంగం ప్రకారమే కేంద్ర ప్రభుత్వం నడుచుకోవాలని అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జగదీష్,పగిడి పాల వెంకన్న, కాసం శేఖర్, మాజీ ఎంపీపీ మేకపోతుల శ్రీనివాస్ , తాళ్లూరి హనుమ, అంగోతి వెంకన్న, మాజీ ఎంపిటిసి శంకర్ నాయక్, కేరళ నాగేశ్వరావు, బాధ్య నాయక్, గిరి, బత్తుల రాజు, బంటి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# హత్యకేసులో నిందితునికి జీవిత ఖైదు



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 15(వుదయం ప్రతినిధి)హత్యకేసులో నిందితునికి భూపాలపల్ల జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి పి.నారాయణబాబు నిందితుడికి జీవిత ఖైదు తోపాటు 10,000 రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారని మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా సీతానాగారం గ్రామానికి చెందిన సంగిశెట్టి కిశోర్ ( 22 ) అతను భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం బ్రహ్మణపల్లి ఇసుక క్వారీలో సూపర్ వైజర్ గా పని చేస్తు ఉండేవాడు అని 2018 సంవత్సరంలో కిశోర్ స్నేహితుడు ఇసుక క్వారి ఇంచార్జి అయిన విజయనగరం కు చెందిన చోడవరపు నర్సింహమూర్తి అనతను మహాదేవపూర్ మండలం ఎడవల్లి గ్రామానికి చెందిన గోగుల లలిత అను యువతిని ప్రేమ వివాహం చేసుకోవడానికి విజయనగరం తీసుక పోయాడు అందుకు నర్సింహమూర్తి స్నేహితుడు కిశోర్ సహకరించాడనే కోపంతో సదరు యువతి తమ్ముడు గోగుల విజయ్ తేదీ 26.08. 2018 రోజున రాత్రి సుమారు 8 గంటల సమయములో కిశోర్ ఇసుక క్వారీ వద్ద ఉండగా గొడ్డలిలో నరికి హత్య చేశాడని తెలిపారు. విషయమై మృతుని తండ్రి సంగిశెట్టి దుర్గారావు తేదీ 27.08. 2018న మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా అప్పుడు ఎస్ హెచ్ ఒ గా ఉన్న డి. విజయ్ కుమార్ నిందితునిపై హత్య కేసు నమోదు చేసి తదుపరి అప్పటి మహాదేవపూర్ సీఐ గా ఉన్న ఎం.రంజిత్ కుమార్ నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించరాణి వెల్లడించారు తదుపరి సీఐ గా వచ్చిన అంబటి నర్సయ్య నిందితుడిపై సరియైన సాక్షాదారాలతో చార్జిషీట్ ఫైల్ చేసినరాని కోర్టులో లైజన్ ఆఫీసర్ గాండ్ల వెంకన్న ఆధ్వర్యంలో కోర్టుకానిస్టేబుల్లు కే. వినోద్ మరియు కే. రమేష్ లు కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్ వాదనలు వినిపించారు అన్నారు నిందితునిపై నేరం రుజువు అయినందున భూపాలపల్ల జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణబాబు నిందితుడికి జీవిత ఖైదు మరియు 10,000 రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారని తెలిపారు ఈ కేసులో సరియైన సమయంలో సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టడానికి కృషి చేసిన ప్రస్తుత కాటారం డీఎస్పీ రాంమోహన్ రెడ్డి, సీఐ రాంచందర్ రావు తోపాటు ఎసై పవన్ కుమార్ లను అప్పటి దర్యాప్తు అధికారులను కోర్టు లైజన్ ఆఫీసర్ మరియు కోర్టు కానిస్టేబుల్లను జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అభినందించారాని పేర్కొన్నారు.

# నాయి బ్రాహ్మణ సభ్యులకు పోస్టల్ ఇన్సూరెన్స్ పథకం...



మెట్ పల్లి ఏప్రిల్ 15 (వుదయం విలేఖరి) మేట్ పల్లి పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సంఘ భవనంలో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకం కింద తపలా శాఖ ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు అందజేశారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ ఆదిత్య బిర్లా మేనేజర్ అనిల్ విచ్చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ కేంద్ర ప్రభుత్వం తపాల శాఖ ద్వారా అందుబాటులోకి తెచ్చిందని ఇది 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాలు లోపు అందరికీ ఇన్సూరెన్స్ వర్తిస్తుందని ఆదిత్య బిర్లా సహకారం గ్రూప్ పర్సనల్ విభాగం ఆరోగ్య బీమా పథకం కింద ఇన్సూరెన్స్ చేయించడం జరుగుతుందని ప్రమాద బీమా 549 రూపాయలు కట్టిన వారికి పది లక్షల ఇన్సూరెన్స్ 749 రూపాయలు కట్టిన వారికి 15 లక్షల ఇన్సూరెన్స్ వర్తిస్తుందని ప్రమాద బీమా పథకం కింద అంగవైకల్యంతో అనారోగ్యానికి గురైన వారికి 60 వేల రూపాయలు వైద్య సహాయం ఎముకలో కాళ్లు యాక్సిడెంట్ విరిగితే లక్ష రూపాయల ఇన్సూరెన్స్ అలాగే ఇన్సూరెన్స్ దారుడు అకారణంగా యాక్సిడెంట్లో మరణించినచో వారి పిల్లలకు లక్ష రూపాయలు అదనంగా ఇన్సూరెన్స్ వర్తిస్తుందని పేదల ఇన్సూరెన్స్ దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఇట్టి సమావేశంలో నాయి బ్రాహ్మణ సేవా సహకార సంఘం అధ్యక్షులు ముత్యాల రమేష్ మాట్లాడుతూ పోస్టల్ ఇన్సూరెన్స్ ద్వార నిరుపేదలకు అతి తక్కువ డబ్బులతో ప్లాన్ గల ఇట్టి ఇన్సూరెన్స్ ఉందని అందుకే మ సంఘ సభ్యులు అందరికి ఇన్సూరెన్స్ చేయిస్తున్నామన్నారు ఈకార్యక్రమంలో అధ్యక్షులు ముత్యాల రమేష్ నడికుడ పెద్ద సాయన్న వెల్లుల్ల సతీష్ చిట్యాల సత్యనారాయణ సమ్మెట గంగాధర్ కొదురుపాక నడిపి ముత్తయ్య రాసమల్ల శ్రీహరి చింతకుంట రాజ గంగారం పసునూరి సత్యనారాయణ మద్దూరి బాలగంగాధర్ రాచకొండ లక్ష్మణ్ చింతకుంట రవి సంఘ సభ్యులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర గిరిజన కో-ఆపరేటివ్ ఆర్థిక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొట్నాక తిరుపతి

కాసిపేట ఏప్రిల్ 15 (వుదయం విలేకరి)కాసిపేట మండలం వెంకటాపూర్ గ్రామపంచాయతీ పరిధి కుర్రెఘూడ్ గ్రామానికి చెందిన కుర్సెంగ భూదే షా స్వామి తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని మంగళవారం తెలంగాణ రాష్ట్ర గిరిజన కో-ఆపరేటివ్ ఆర్థిక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొట్నాక తిరుపతి పరామర్శించారు ముందుగా పాహుండి లింగు స్వామిని దర్శించిన ఆయన అనంతరం కుర్సెంగ భూదే షా స్వామి తల్లి కి గిరిజన సంప్రదాయ ప్రకారం నివాళులు అర్పించారు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ వేముల కృష్ణ మల్కెపల్లి మాజీ ఎంపిటిసి మడావి. భీం రావ్, ధర్మరావుపేట మాజీ ఎంపీటీసీ పార్వతి మల్లేష్ మడావి. వెంకటేష్ ఆదివాసి సేన కాసిపేట మండల అధ్యక్షుడు మడావి. గంగారం ఆదివాసీ సేన గౌరవ అధ్యక్షుడు పెంద్రం. శంకర్ ఆదివాసేన వర్కింగ్ ప్రెసిడెంట్ ఆత్రం సంజీవ్ ఆదివాసీ సేన ఉపాధ్యక్షుడు





పెంద్రం తిరుపతి ఆదివాసీ సేన సభ్యుడుకొండాపూర్ విలేజ్ ప్రెసిడెంట్ సజ్జనపు చారి నేరెళ్ల రవి తదితరులు పాల్గొన్నారు

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర...


## రాజ్యాంగ రక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం...

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం చిన్న మెట్పల్లి గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ను అవమానిస్తూ రాజ్యాంగాన్ని కించపరిచేలా బిజెపి ఆర్ఎస్ఎస్ లు ఏ విధంగా వ్యవహరిస్తున్నాయో ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బిజెపి పార్టీ అనగా తొక్కాలని చూస్తుందన్నారు అమిత్ షా అంబేద్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమానిస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసన్తూ అప్రచారస్వామ్య పాలన సాగిస్తోందన్నారు నేడు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరడం లేదని ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులే ముఖ్యమన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి వైస్ చైర్మన్ పూల్లూరి వెంకటేష్ గౌడ్ బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్



గౌడ్ కిసాన్ సెల్ అధ్యక్షులు బొల్లె నర్సయ్య ఎస్సీ సెల్ అధ్యక్షులు మంథని గంగా నర్సయ్య బీసీ సెల్ మండల అధ్యక్షులు ముక్కెర లింబాద్రి చిన్న మెట్పల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆర్మూర్ గంగాధర్ సింగిల్ విండో డైరెక్టర్ అనంతరెడ్డి డైరెక్టర్ రాజేందర్రెడ్డి ధర్మారం గ్రామ కమిటీ అధ్యక్షులు రంజిత్ పల్లెపు అశోక్ మహేష్ నాగులపల్లి జైరెడ్డి రాజేశ్వర్ రెడ్డి లక్ష్మారెడ్డి జైరెడ్డి లింగారెడ్డి తిట్ల నర్సయ్య రాస మల్ల నర్సయ్య దువాక రాజేష్ సంధి రెడ్డి తిరుపతిరెడ్డి ఎండి రహీం మామిడి తిరుపతి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బిజినెస్



### యానిమేషన్ & గేమింగ్ విభాగంలో
## కెఎల్‌హెచ్ జిబిఎస్ విద్యార్థుల ప్రతిభ



కెఎల్‌హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ తమ కొండాపూర్ క్యాంపస్‌లో యానిమేషన్ గేమింగ్ విభాగం ఆధ్వర్యంలో శక్తివంతమైన మరియు లీనమయ్యే టెక్నో ఆర్ట్ ఫెస్ట్ అయిన సృజన 2025ను విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం కేవలం ఒక ప్రదర్శన మాత్రమే కాదు, విద్యార్థులకు వాస్తవ ప్రపంచ అనుభవాలను పొందటానికి మరియు పరిశ్రమ ప్రమాణాలతో విద్యా కార్యకలాపాలను సమలేఖనం చేయడానికి రూపొందించబడిన శక్తివంతమైన వేదిక. ఆవిష్కరణ సంస్కృతి, అనుభవపూర్వక అభ్యాసం మరియు ఇంటర్ డిసిప్లినరీ సృజనాత్మకతను పెంపొందించడం దీని లక్ష్యం. ఈ ఫెస్ట్ సమ్మిళిత ఆకృతి కారణంగా అన్ని సంవత్సరాల బిఎస్సి యానిమేషన్ మరియు గేమింగ్ విద్యార్థులు ఉత్సాహంగా ఫెస్ట్ లో పాల్గొన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులు పిక్సెల్ గేమ్‌లు, డిజిటల్ కాలేజ్‌లు, ప్రాథమిక 3డి మోడల్‌లు మరియు డిజిటల్ ఆర్ట్‌వర్క్‌లను ప్రదర్శించారు. రెండవ సంవత్సరం విద్యార్థులు షార్ట్ ఫిల్మ్‌లు, క్యారెక్టర్ యానిమేషన్‌లు, క్లిష్టమైన 3డి వాతావరణాలు మరియు గ్రాఫిక్ డిజైన్ రచనలను అందించారు. చివరి సంవత్సరం విద్యార్థులు లీనమయ్యే గేమ్‌లు మరియు అధునాతన రీతిలో కథ చెప్పే యానిమేషన్‌లతో సహా ప్రధాన ప్రాజెక్టులతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమం సృజనాత్మకత మరియు పీర్ లెర్నింగ్‌ను పెంపొందించింది, విద్యా స్థాయిలలో విద్యార్థులను ప్రేరేపించింది. సాంప్రదాయ భారతీయ కథనాలను ఆధునిక గేమ్‌ప్లే మెకానిక్‌లతో కలిపిన పురాణాల ఆధారిత యాక్షన్–అడ్వెంచర్ గేమ్, భవిష్యత్ సైన్స్ ఫిక్షన్ సిమ్యులేషన్ గేమ్ వంటి అనేక ప్రాజెక్టులు ప్రత్యేకంగా నిలిచాయి. అధిక–నాణ్యత కలిగిన గ్రాఫిక్స్, సహజమైన వినియోగదారు ఇంటర్‌ఫేస్ మరియు ఆకర్షణీయమైన కథనం కోసం భవిష్యత్ సైన్స్ ఫిక్షన్ సిమ్యులేషన్ గేమ్ ప్రశంసించబడినది. ఈ ప్రాజెక్టులు సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యం మరియు వినియోగదారు–కేంద్రీకృత డిజైన్ యొక్క సౌకర్యవంతమైన మిశ్రమాన్ని ప్రదర్శించాయి, ఇది కెఎల్‌హెచ్ జిబిఎస్ విద్యార్థుల పరిశ్రమ సంసిద్ధతను హైలైట్ చేసింది. గ్రీన్ గోల్డ్ యానిమేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌లో హెచ్ ఆర్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ వై , గ్రీన్ గోల్డ్ యానిమేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌లో క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణ మోహన్ మరియు ఇండస్ట్రియల్ ఫోటోగ్రఫీ–ప్రీమియర్ స్టూడియోలలో 55 సంవత్సరాల అనుభవం ఉన్న ప్రఖ్యాత ఫోటోగ్రాఫర్ లెన్నీ ఇమాన్యుయేల్ వంటి ప్రముఖ పరిశ్రమ నిపుణుల అనుభవాలతో ఈ కార్యక్రమం సుసంపన్నమైంది. ప్రస్తుత పరిశ్రమ పోకడలపై వారి పరిజ్ఞానం విద్యాసంస్థలు మరియు వృత్తిపరమైన ప్రపంచం మధ్య అంతరాన్ని తగ్గించడంలో సహాయపడ్డాయి.



## మార్చిలో ఎగబాకిన చైనా ఎగుమతులు

ప్రపంచ దేశాలతో పోల్చుకుంటే ఎగుమతుల విషయంలో సాధారణంగా చైనా ఆధిపత్యం ఉంటుంది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థను కలిగి ఉన్న చైనాకు వెన్నుదన్నుగా నిలిచేది ఆ దేశ ఎగుమతులు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల రగడకు ముందు మార్చి నెలలో చైనా ఎగుమతులు పెరిగాయి. అంచనాలను మించి 12.4 శాతం పెరుగుదలను నమోదు చేసిందని 'రాయిటర్స్' వివరించింది. ఈ సమాచారం ప్రకారం.. గతేడాదితో పోలిస్తే మార్చిలో చైనా ఎగుమతులు 12.4 శాతం పెరిగాయి. ఆర్థికవేత్తల రాయిటర్ పోల్‌లో అంచనా వేసిన 4.4 శాతం వృద్ధిని ఇది సులభంగా అధిగమించింది. జనవరి–ఫిబ్రవరిలో ఎగుమతులు 2.3 శాతం పెరిగాయి. మార్చి నెలలో చైనా వాణిజ్య మిగులు 102.64 బిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో రూ.8.83 లక్షల కోట్లకు పైనే)గా ఉన్నది. ఇక ఇన్‌బౌండ్ షిప్‌మెంట్లు 4.3 శాతం తగ్గాయి. అయితే, రాయిటర్ పోల్‌లో ఈ తగ్గుదలను అంచనా 2.0 శాతంగా అంచనా వేశారు. ప్రపంచ వాణిజ్య మార్కెట్‌లో చైనా ఆధిపత్యాన్ని తగ్గించి, ఆ దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయాలనే ప్రణాళికతో అమెరికాలోని ట్రంప్ యంత్రాం గం ప్రణాళికలు రచిస్తున్నది. ఇందులో భాగంగా ఈనెలలో చైనాపై పెద్ద మొత్తంలో సుంకాలను విధించిన విషయం విదితమే. దీంతో చైనా ఎగుమతులపై కొంత ప్రభావం పడినా.. అమెరికాకు దీటుగా సమాధానమిస్తూ మార్కెట్‌లో తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నది.

చైనాతో పాటు పలు దేశాలపై అమెరికా పరస్పర సుంకాల ఎఫెక్ట్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను, మార్కెట్లను కుదేలు చేస్తోందన్న భయాలను ఆయా దేశాల ఆర్థికవేత్తలు, నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. ట్రంప్ దుందుడుకు నిర్ణయం ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నదని చెప్తున్నారు. అమెరికా–చైనా మధ్య వాణిజ్య యుద్ధం ఈ రెండు దేశాల మధ్య వస్తువుల ఎగుమతులు 80 శాతం వరకు తగ్గించొచ్చని ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) హెచ్చరించింది. ఇది ప్రపంచ వృద్ధిని తీవ్రంగా ప్రభావితం చేస్తుందని వివరించింది. అమెరికా సుంకాల ప్రభావం, భయాలు అనేక దేశాలపై ఉన్నాయి. 'గోల్డ్‌మ్యాన్ సాచ్స్' ఈ ఏడాది చైనా జీడీపీ వృద్ధి రేటు అంచనాలను గతవారం 4.5 శాతం నుంచి నాలుగు శాతానికి తగ్గించింది. ఇందుకు టారిఫ్ ప్రభావాలను కారణాలుగా చూపించింది. ఇక రెండ్రోజుల క్రితం 'సిటి'.. 4.7 శాతం నుంచి 4.2 శాతానికి తన అంచనాలను తగ్గించింది. ఈ సవరించిన అంచనాలు ప్రభుత్వ(చైనా) వృద్ధి లక్ష్యం 'దాదాపు ఐదు శాతం' కంటే తక్కువగా ఉన్నాయి.

## కేంద్రానికి ఆర్‌బిఐ మరో బంఫర్ బొనంజా

న్యూఢిల్లీ : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మరోమారు మోడీ ప్రభుత్వ ఖజానాను భారీగా నింపనుందనే అంచనాలు పెరుగుతున్నాయి. గడిచిన ఆర్థిక సంవత్సరం (2024–25) గాను ఆర్‌బిఐ రూ.2.5 లక్షల కోట్ల పైగా డివిడెండ్‌ను ప్రకటించే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. ఇది గతేడాది చెల్లించిన రూ. 2.1 లక్షల కోట్ల కంటే ఎక్కువ కానుంది. ప్రతీ సారి కేంద్ర ఒత్తిళ్లకు ఆర్‌బిఐ తన వద్ద ఉన్న మిగులు నిధులను దారపోయడం ద్వారా సంక్షోభ సమయంలో రిజర్వ్ బ్యాంక్ చేతులెత్తేసే ప్రమాదం ఉంది. రూపాయి మారకం రేటును కాపాడటానికి రిజర్వు బ్యాంక్ డాలర్లను అమ్మడం, లిక్విడిటీ కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని కేంద్ర ఖజానకు డివిడెండ్ రూపంలో ఇవ్వనుందని ఆర్థిక నిపుణులు అంచన వేస్తున్నారు. కేంద్రం బడ్జెట్‌లో అంచనా వేసిన రూ.2.2 లక్షల కోట్ల కంటే ఎక్కువ డివిడెండ్ చెల్లించే అవకాశాలు మెండుగా ఉన్నాయని భావిస్తున్నారు. రూపాయి మారకం రేటును కాపాడటానికి ఆర్‌బిఐ రికార్డు స్థాయిలో డాలర్



అమ్మకాలు చేపట్టడం, పెద్ద ఎత్తున లిక్విడిటీ కార్యకలాపాల ద్వారా సంపాదించిన వడ్డీ ఆదాయం ఈ భారీ డివిడెండ్ అవకాశాలను పెంచాయని ఆర్థికవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఒక విదేశీ బ్యాంకింగ్ గ్రూప్ ఏకంగా ఈ డివిడెండ్ రూ.3.5 లక్షల కోట్ల వరకు ఉండవచ్చని కూడా అంచనా వేయడం గమనార్హం. బ్యాకింగ్, పెట్టుబడుల రెగ్యూలేటరీ, ప్రభుత్వ రుణాలు నిర్వహించే ఆర్‌బిఐ 2024–25కు గాను తన వద్ద ఉన్న మిగులు నిధులను మే చివరలో ప్రభుత్వానికి డివిడెండ్ రూపంలో బదిలీ చేయనుంది. ఈ నిధులు కేంద్ర ప్రభుత్వానికి ఆర్థిక లోటును తగ్గించడానికి సహాయపడతాయి. ప్రభుత్వ వ్యయం బ్యాంకింగ్ వ్యవస్థలో నగదు లభ్యతను పెంచనుంది.

ముఖ్యంగా ఆర్థిక మందగమనం కారణంగా పన్ను వసూళ్లు తగ్గిన నేపథ్యంలో అధిక డివిడెండ్ కేంద్రానికి ఆర్థిక మద్దతు లభించనుందని ఎమ్‌కారు గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చీఫ్ ఎకానమిస్ట్ మాధవి అరోరా పేర్కొన్నారు. ఈ దఫా డివిడెండ్ రూ. 2.8 లక్షల కోట్ల నుంచి రూ. 3 లక్షల కోట్ల మధ్య ఉండొచ్చని అంచనా వేశారు. గతేడాది కంటే అధికంగా డివిడెండ్‌ను అందించే అవకాశాలున్నాయని ఎఎన్‌జడ్ బ్యాంకింగ్ గ్రూప్ ఎకనమిస్, ఎఫ్ఎక్స్ స్ట్రాటజిస్ట్ ధీరజ్ నిమ్ తెలిపారు. ఈ డివిడెండ్ రూ. 2.5 లక్షల కోట్ల నుంచి రూ. 3.5 లక్షల కోట్ల మధ్య ఉండొచ్చని అంచనా వేశారు.

## రుణగ్రహీతలకు గుడ్‌న్యూస్

రెపో అనుసంధానిత రుణ రేటు (ఆర్‌ఎల్ఎల్ఆర్)ను 0.25 శాతం తగ్గిస్తున్నట్లు దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐ సోమవారం ప్రకటించింది. దాంతో బ్యాంక్ ఆర్‌ఎల్ఎల్ఆర్ 8.50 శాతం నుంచి 8.25 శాతానికి తగ్గనుంది. తద్వారా బ్యాంక్ నుంచి కొత్తగా రుణం తీసుకోబోయే వారికి కాస్త చౌకగా రుణం లభించనుండటంతో పాటు ఇప్పటికే రుణం తీసుకున్నవారిపై నెలవారీ వాయిదా (ఈఎంఐ) చెల్లింపుల భారం కూడా తగ్గనుంది. కాగా, బహిరంగ మార్కెట్ ప్రామాణిక రుణ రేటు (ఈబీఎల్ఆర్)ను సైతం పావు శాతం తగ్గించి 8.65 శాతానికి కుదిస్తున్నట్లు బ్యాంక్ వెల్లడించింది. సవరించిన రేట్లు ఈ నెల 15 (మంగళవారం) నుంచి అమలులోకి వస్తాయని స్పష్టం చేసింది. ఈ నెల 9న ప్రకటించిన ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలో ఆర్‌బీఐ రెపో రేటును 0.25 శాతం తగ్గించింది. దాంతో బ్యాంకులు కూడా రెపో తగ్గింపు ప్రయోజనాన్ని తమ కస్టమర్లకు బదిలీ చేస్తున్నాయి. ఎస్‌బీఐతో పాటు బ్యాంక్ ఆఫ్ ఇండియా (బీఓఐ), బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బీఓఎం), ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ (ఐఓబీ) కూడా రుణాలపై వడ్డీ రేట్లను మంగళవారం నుంచి అమలులోకి వచ్చేలా తగ్గించాయి. కొత్త, పాత కస్టమర్లకు ప్రయోజనం కలిగేలా గృహ రుణాల వడ్డీ రేటును 0.25 శాతం తగ్గిస్తున్నట్లు బీఓఐ ప్రకటించింది. దాంతో బ్యాంక్ గృహ రుణ రేటు 7.90 శాతానికి తగ్గింది. హెూమ్ లోన్‌తో పాటు ఎంపిక చేసిన రిటైల్ రుణాల (వాహన,



వ్యక్తిగత, విద్య, తనఖా రుణాలు) పైనా వడ్డీ రేటును పావు శాతం తగ్గిస్తున్నట్లు బీఓఐ స్పష్టం చేసింది. ఆర్‌ఎల్ఎల్ఆర్‌ను 0.25 శాతం తగ్గిస్తున్నట్లు బీఓఎం తెలిపింది. దాంతో బ్యాంక్ ఆర్‌ఎల్ఎల్ఆర్ 9.05 శాతం నుంచి 8.80 శాతానికి తగ్గింది. ఐఓబీ సైతం పావు శాతం తగ్గించడంతో పాటు బ్యాంక్ ఆర్‌ఎల్ఎల్ఆర్ 9.10 శాతం నుంచి 8.85 శాతానికి దిగివచ్చింది. ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పొదుపు ఖాతాపై చెల్లించే వార్షిక వడ్డీ రేటును 0.25 శాతం తగ్గిస్తున్నట్లు ప్రకటించింది.

## ఐటీ షేర్లకు దూరంగా ఉండటం బెటర్

దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారం మిశ్రమంగా కదలాడే అవకాశాలున్నాయి. డొనాల్డ్ ట్రంప్ చైనా మినహా మిగిలిన దేశాలపై సుంకాలను 90 రోజులకు వాయిదా వేయటంతో ఆర్థిక మాంద్య భయాలను పోగొట్టింది. అయితే చైనాపై సరఫరాలు ఆధారపడటం గమనించదగిన అంశం. ఈ వాణిజ్య యుద్ధంతో భారత్‌కు మేలు జరిగే అవకాశం ఉండటంతో కొన్ని రంగాల షేర్లలో మూమెంటమ్ పెరగొచ్చు. ట్రంప్ వ్యాఖ్యలు, జియో పొలిటికల్ సమీకరణాలను బట్టే మార్కెట్ గమనం ఉంటుంది. గతవారం కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఎఫ్ఎంసీజీ, పీఎస్‌యూ, చమురు కంపెనీల షేర్లు పెరిగాయి. ఈ వారం ఐటీ షేర్లకు దూరంగా ఉండటం మంచిది. పవర్‌గ్రిడ్: కొన్ని నెలలుగా డౌన్‌ట్రెండ్‌లో కొనసాగిన ఈ షేరు ప్రస్తుతం



మూమెంటమ్ అందుకుంది. కీలకమైన రూ.250 స్థాయిలో మద్దతు తీసుకుని టర్న్ అరౌండ్ అయ్యాయి. రిలేటివ్ స్ట్రెంత్ పెరుగుతోంది. గత శుక్రవారం రూ.304 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో ఇన్వెస్టర్లు రూ.300 శ్రేణిలో పొజిషన్ తీసుకుని రూ.322/330 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.292 స్థాయిని కచ్చితమైన స్టాప్‌లాస్గా పెట్టుకోవాలి. గుజరాత్ గ్యాస్ లిమిటెడ్: గత ఏడాది ఆరంభం నుంచి డౌన్‌ట్రెండ్‌లో కొనసాగుతున్న ఈ కౌంటర్‌లో ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి బేస్ ఏర్పడుతోంది. రూ.380 స్థాయిలో స్థిరంగా కొనసాగుతోంది. గత శుక్రవారం ఈ షేరు రూ.428 వద్ద ముగిసింది. ఇన్వెస్టర్లు ఈ కౌంటర్‌లో రూ.410/420 శ్రేణిలో ప్రవేశించి రూ.490 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.400 స్థాయిని కచ్చితమైన స్టాప్‌లాస్‌గా పెట్టుకోవాలి.

## దిగి వచ్చిన పసిడి ధర..

భారతీయులు పసిడి ప్రియులు. పెళ్ళిళ్ళు, శుభకార్యాలు వంటి ప్రత్యేక రోజుల్లోనే కాదు ఏ చిన్న సందర్భం వచ్చినా సరే ముందుగా గుర్తుకొచ్చేది బంగారవే. డబ్బులు ఎప్పుడు చేతిలో ఉన్నా బంగారం కొనాలని కోరుకుంటారు. అంతగా పసిడి మన జీవితాలతో ముడివడిపోయింది. బంగారం నగలు కొనుగోలుకు మాత్రమే కాదు పసిడిని మంచి పెట్టుబడిగా కూడా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో పసిడికి వెండి భారీ డిమాండ్ నెలకొంది. దీంతో బంగారం, వెండి ధరలు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని కోరుకుంటారు. బంగారం ధరలు రోజురోజుకీ మారుతున్నాయి. దీంతో పసిడి కొనుగోలుదారుల మనసులో గందరగోళం



నెలకొంటుంది. బంగారం, వెండి వంటి విలువైన లోహాల ధరలు అంతర్జాతీయ మార్కెట్ కు అనుగుణంగా ఉంటాయి. మన దేశంలో బంగారం, వెండి ధరలు కూడా ప్రపంచంలో ఉన్న బంగారం ధరలపై మాత్రమే కాదు ద్రవ్యోల్బణం, కేంద్ర బ్యాంకు బంగారు నిల్వ, వడ్డీ రేట్లలో ఆధారపడి ఉంటాయి. హైదరాబాద్ లో పసిడి ధర సోమవారం వలెనే మంగళ వారం కూడా కొంత మేర దిగి వచ్చింది. ఈ రోజు 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 87,540 ఉండగా.. 24 క్యారెట్ల10 గ్రాముల బంగారం ధర రూ. 95,500లుగా కొనసాగుతోంది. ఇవే ధరలు తెలుగురాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన రాజమండ్రి, విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, పొద్దుటూరులలో కొనసాగుతున్నాయి. దేశంలోని ప్రధాన నగరాల్లో కూడా బంగారం ధర మంగళవారం కొంత మేర దిగి వచ్చాయి. ఈ నేపథ్యంలో నేటి ధరలు ఎలా ఉన్నాయంటే దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల బంగారం ధర 22 క్యారెట్ల ధర రూ. 87,690గా ఉంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 95,650లుగా ఉంది.దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల బంగారం ధర 22 క్యారెట్ల ధర రూ. 87,540వద్ద ఉంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం 95500 వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 10 గ్రాముల బంగారం ధర 22 క్యారెట్ల ధర రూ. 87540వద్ద ఉంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం 95500 వద్ద కొనసాగుతోంది. ఇవే ధరలు కేరళ, బెంగలూరు వంటి ప్రధాన నగరాల్లో కూడా కొనసాగుతున్నాయి.

# జాతీయం – అంతర్జాతీయం

## సముద్రంలో స్మగ్లర్లు పడేసిన రూ. 1800 కోట్ల డ్రగ్స్ స్వాధీనం



గుజరాత్ ఉగ్ర నిరోధక బృందం (ఎటిఎస్), కోస్ట్ గార్డ్ రూ. 1800 కోట్లు విలువ చేసే 300 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు, స్మగ్లర్లు అంతర్జాతీయ సరిహద్దు రేఖ మీదుగా పారిపోయే ముందు వాటిని అరేబియా సముద్రంలో పడేశారని అధికారులు సోమవారం వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ మెథామ్‌ఫెటమైన్‌గా అనుమానిస్తున్నట్లు, వాటిని మరింత దర్యాప్తు నిమిత్తం ఎటిఎస్‌కు అప్పగించినట్లు భారతీయ కోస్ట్ గార్డ్ (ఐసిజి) ఒక ప్రకటనలో తెలియజేసింది. ఎటిఎస్, కోస్ట్ గార్డ్ ఈ నెల 12 అర్ధరాత్రి గుజరాత్ వద్ద అరేబియా సముద్రంలో అంతర్జాతీయ సాగరప్రాంత సరిహద్దు రేఖ (ఐఎంబిఎల్) సమీపంలో సంయుక్త ఆపరేషన్ సాగించినట్లు ఆ ప్రకటన తెలిపింది. కోస్ట్ గార్డ్ నౌక తమ దిశగా వస్తుండడం గమనించిన ఒక పడవలోని స్మగ్లర్లు డ్రగ్స్‌ను సముద్రంలో పడేసి, ఐఎంబిఎల్ దాటి పారిపోయారని ప్రకటన తెలిపింది. '12 అర్ధరాత్రి ఒక ఆపరేషన్‌లో సముద్రంలో నిఘా ఆధారిత మాదకద్రవ్యాల వ్యతిరేక కార్యక్రమాన్ని గుజరాత్ ఎటిఎస్‌తో కలసి చేపట్టింది. రూ. 1800 కోట్లు విలువ చేసే 300 కిలోలకు పైగా మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకోవడమైంది. స్వాధీనం చేసుకున్న ఆ సరకు మెథామ్‌ఫెటామైన్‌గా అనుమానిస్తున్నారు' అని ప్రకటన వివరించింది. గుజరాత్ ఎటిఎస్ నుంచి అందిన ఒక సమాచారం ఆధారంగా కోస్ట్ గార్డ్ రీజియన్ (పశ్చిమం) నుంచి ఒక ఐసిజి నౌకను ఐఎంబిఎల్ సమీపాన సముద్రంలో ఆ ప్రాంతానికి మళ్లించినట్లు, అక్కడ ఒక అనుమానిత పడవ ఉనికిని కనుగొన్నట్లు ప్రకటన తెలిపింది. 'ఐసిజి నౌక చిమ్మచీకట్లో కూడా ఒక అనుమానిత పడవను గుర్తించింది. ఆ నౌక తమ వైపు వస్తుండడం గమనించి అనుమానిత పడవ తన మాదకద్రవ్యాల సరకును సముద్రంలో పడేసి ఐఎంబిఎల్ దిశగా పరారైంది.


అప్రమత్తమైన ఐసిజి నౌక అనుమానిత పడవను వెంటాడనారంభించి, ఆ సరకును వెంటనే స్వాధీనం చేసుకోవడానికి తన సముద్ర పడవను నియోగించింది.

## కాంగ్రెస్ మాజీ మంత్రి ఇంట్లో ఇడి సోదాలు

జైపూర్ : రాజస్థాన్‌లోని అధికార బిజెపి ప్రభుత్వాన్ని విమర్శించినందుకు కాంగ్రెస్ నేత ఇంట్లో ఇడి దాడులు ప్రారంభించింది. మంగళవారం జైపూర్‌లోని సివిల్ లైన్స్ ప్రాంతంలోని రాజస్థాన్ మాజీ మంత్రి ప్రతాప్‌సింగ్ ఖచారియావాస్ నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అధికారులు సోదాలు నిర్వహించారు. రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్ సిఎంగా ఉన్న హయాంలో ప్రతాప్ రవాణా శాఖకు మంత్రిగా వ్యవహరించారు. ఇడి దాడులపై ప్రతాప్ మాట్లాడుతూ.. 'నాకు ఎటువంటి నోటీసు ఇవ్వకుండా ఇడి అధికారులు నా నివాసంలో సోదాలు నిర్వహిస్తున్నారు. నా వద్ద దాచడానికి ఏమీ లేదు. ఇడి అధికారులకు నేను పూర్తిగా సహకరిస్తాను. ఇడి తన పని తాను చేసుకుంటోంది. నేనెవరికి భయపడను. బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా వారి ఇంటికి ఇడి అధికారులు వస్తారు' అని ఆయన అన్నారు.కాగా, కాంగ్రెస్ నేత ఇంటిపై దాడులు నిర్వహించడంతో.. ఆయన నివాసం వద్ద ఉద్రిక్తవాతావరణం నెలకొంది. ప్రతాప్‌సింగ్ మద్దతుదారులు ఆయన నివాసానికి చేరుకుని.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇటీవల ప్రతాప్‌సింగ్.. రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.



ప్రభుత్వాలు మారతాయి. కాలం మారుతుంది. రాహుల్‌గాంధీ అధికారంలోకి వస్తే.. బిజెపికి ఏం జరుగుతుందో ఊహించుకోండి. మేము ఇలాంటి వ్యాఖ్యలు చేసినందుకు ఎన్ని సోదాలు కావాలంటే.. అన్ని చేయవచ్చు. మేము భయపడము అని ప్రతాప్‌సింగ్ సంచనల వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యల అనంతరమే.. తాజాగా ఆయన ఇంటిపై ఇడి దాడులు నిర్వహించడం గమనార్హం.



## లా కమిషన్ చీఫ్‌గా దినేశ్ మహేశ్వరి?

న్యూఢిల్లీ : సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి దినేశ్ మహేశ్వరి లా కమిషన్‌కు సారథ్యం వహించవచ్చునని అభిజ్ఞ వర్గాలు సూచించాయి. 23వ లా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా మహేశ్వరి నియామకంపై లాంఛనంగా ఒక నోటిఫికేషన్ ఈ వారంలో జారీ కావచ్చునని ఆ వర్గాలు తెలిపాయి. 23వ లా కమిషన్‌ను మూడు సంవత్సరాల వ్యవధి కోసం నిరుడు సెప్టెంబర్ 2న ఏర్పాటు చేశారు. సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులను కమిషన్ ఛైర్‌పర్సన్‌గా, కమిషన్ సభ్యులుగా నియమించేందుకు ఒక నిబంధన ఉన్నప్పటికీ సాధారణంగా సర్వోన్నత న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తును, హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తులను ఛైర్‌పర్సన్‌గా నియమిస్తుంటారు. కమిషన్ పరిశీలనాంశాల ప్రకారం, ఉమ్మడి శిక్షా స్మృతి (యుసిసి)ని దేశంలో ప్రవేశపెట్టవచ్చా అనేది పరిశీలించే బాధ్యతను కూడా కమిషన్‌కు అప్పగించారు. జస్టిస్ (రిటైర్డ్ మహేశ్వరి 2019 జనవరిలో సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేసి 2023 మే 14న పదవీ విరమణ చేశారు. ఆయన 2004 రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనను 2014 జూలైలో అలహాబాద్ హైకోర్టుకు బదలీ చేశారు. మహేశ్వరి 2016 ఫిబ్రవరిలో మేఘాలయ హైకోర్టుకు 2018 ఫిబ్రవరిలో కర్నాటక హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తి అయ్యారు.

## అంబేద్కర్‌పై గౌరవం మాటలకే పరిమితం

న్యూఢిల్లీ: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే ఉద్దేశం మోడీ ప్రభుత్వానికి లేదని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే విమర్శించారు. బిజెపి–ఆర్‌ఎస్‌ఎస్‌లు రాజ్యాంగ నిర్మాతకు శత్రువులని అన్నారు. 'మోడీ ప్రభుత్వానికి రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌పై గౌరవం మాటలకే పరిమితం. ఆయన ఆశయాలను నెరవెర్చే ఉద్దేశం వారికి లేదు. ఆయన వారసత్వంపై పెదవి విరుస్తున్నారు. 1952 ఎన్నికల్లో అంబేద్కర్ ఓటమికి ఎస్ ఏ డాంగే, వీడీ సావర్కర్‌లు కారణం. ఈ విషయాన్ని అంబేద్కర్ ఒక లేఖలో పేర్కొన్నారు" అని ఖర్గే వ్యాఖ్యానించారు. అలాగే, దేశవ్యాప్తంగా కులగణన అవసరాన్ని ఖర్గే నొక్కి చెప్పారు.



ప్రైవేటు విద్యాసంస్థల్లో ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి రిజర్వేషన్లు అమలుచేయాలని అన్నారు. "రాజ్యాంగం.. పౌరులకు అంబేద్కర్ ఇచ్చిన బహుమతి. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం పొందే హక్కును కల్పిస్తుంది. ఏఐసీసీ సమావేశంలో సామాజిక న్యాయానికి సంబంధించిన అభిప్రాయాలను ముందుకు తీసుకెళుతున్నాం" అని అన్నారు.

## రాబర్ట్ వాద్రాకు ఇడి సమన్లు



న్యూఢిల్లీ : ప్రముఖ పారిశ్రామికవేత్త, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రాకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అధికారులు తాజాగా మరోసారి సమన్లు జారీ చేశారు.

హర్యానాలోని శిఖోపూర్ భూ ఒప్పందానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈ సమన్లు పంపారు. ఈ కేసులో ఏప్రిల్ 8వ తేదీన ఇడి మొదటిసారి సమన్లు జారీ చేసింది. అయితే ఆ సమన్లను వాద్రా దాటవేయడంతో.. ఇప్పుడు రెండోసారి సమన్లు జారీ చేసింది.కాగా, ఫిబ్రవరి 2008లో వాద్రా కంపెనీ ఒంకారేశ్వర్ ప్రాపర్టీస్ నుంచి రూ. 7.5 కోట్లకు గుర్గావ్‌లోని శిఖోపూర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసింది. ఈ భూమినే వాద్రా కంపెనీ సుమారు 58 కోట్లకు రియల్ ఎస్టేట్ కంపెనీ డీఎల్ఎఫ్‌కి విక్రయించింది. ఈ వ్యవహారంలో మనీలాండరింగ్‌కి పాల్పడినటల్లు ఈడి గుర్తించింది. దీంతో ఈ కంపెనీ అధినేత రాబర్ట్ వాద్రాకు సమన్లు జారీ చేసి.. విచారణకు హాజురుకావాల్సిందిగా ఇడి ఆదేశించింది.

## వేలానికి గోల్కొండ బ్లూ వజ్రం

అలనాటి విలువైన అరుదైన గోల్కొండ నీలం వజ్రం ఇక వేలానికి రానుంది. గతంలో ఈ వజ్రానికి ఇండోర్, బరోడా మహారాజులు యజమానులుగా ఉండేవారు. వచ్చే నెల 14వ తేదీన బ్రహ్మాండరీతిలో జరిగే క్రిస్టి వజ్రాల వేలం పాటలో ,ఈ వజ్రం దాదాపుగా రూ 300 కోట్ల వరకూ పలుకుతుందని భావిస్తున్నారు. జెనీవాలో జరిగే ఈ వేలంలో ప్రముఖ వజ్రాల వ్యాపారులు పాల్గొంటారు. ఓ నాజూకైన ఉంగరంలో పొదిగి ఉండే ఈ వజ్రం ధర మొత్తం మీద రూ 430 కోట్ల వరకూ పలుకుతుందని విశ్లేషిస్తున్నారు. 23.24 క్యారెట్ల బరువుతో ఉండే ఈ వజ్ర ఖచిత ఉంగరాన్ని ప్రఖ్యాత జువెలర్ సంస్థ జార్ తయారు చేసింది. ఉనికి తగ్గట్లుగానే రాజరికపు కళ, అసాధారణ వైవిధ్యపు రంగు , అనితర సాధ్యపు పరిణామంతో ఈ వజ్రం ఉంటుంది. ప్రపంచంలోనే ఇది అత్యంత అరుదైన వజ్రరాజం అని క్రిస్టి ఇంటర్నేషనల్ సంస్థ అధినేత రాహుల్ కడాకియా తెలిపారు. వేలానికి అందరిని ఆహ్వానించారు.

## యెమెన్‌లో అమెరికా వైమానిక దాడులు..

సానా : యెమెన్ రెబెల్స్ నియంత్రణలో వున్న రాజధాని సానాపై అమెరికా జరిపిన వైమానిక దాడుల్లో ఆరుగురు మరణించగా, 26మంది గాయపడ్డారు. ఆదివారం రాత్రి ఈ దాడులు జరిగాయి. ఇదిలా వుండగా అమెరికాకు చెందిన ఎంక్యు రీపర్ డ్రోన్‌ను తాము కూల్చివేశామని హౌతి రెబెల్స్ తెలిపారు. నెల రోజుల క్రితం అమెరికా ఈ తరహాలో దాడులు ఆరంభించినప్పటి నుండి ఇప్పటివరకు 120మందికి పైగా మరణించారని హౌతి ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. రెండు వారాల్లో రెబెల్స్ జరిపిన నాల్గవ దాడి ఇది. స్థానికంగా తయారుచేసిన క్షిపణితోనే తాము ఆ డ్రోన్‌ను లక్ష్యంగా చేసుకున్నామని హౌతిలు తెలిపారు. ఇదిలావుండగా అమెరికా వైమానిక దాడులతో తలెత్తిన మంటలను అర్పేందుకు అగ్నిమాపక యంత్రాలు నీటిని జల్లుతున్న దృశ్యాలను హౌతిలకు చెందిన ఉపగ్రహ వార్తా చానెల్ ప్రసారం చేసింది. ఆ ప్రాంతమంతా చెల్లా చెదురుగా శిథిలాలు పడి వున్నాయి. సానాలోని బని మటర్ ప్రాంతంలో గల సిరామిక్స్ ఫ్యాక్టరీపై దాడి జరిగిందని ఆ వర్గాలు తెలిపాయి. కాగా అమెరికా మిలటరీ సెంట్రల్ కమాండ్ మాత్రం ఈ దాడుల గురించి ప్రకటించలేదు. తాము దాడులు జరిపే లక్ష్యాలేమిటన్న సమాచారం కూడా అమెరికా సైన్యం ఇవ్వడం లేదు. ఇప్పటివరకు 200కి పైగా దాడులు జరిగాయని వైట్‌హౌస్ తెలిపింది.

## కీలక ఎగుమతులు నిలిపివేసిన చైనా

బీజింగ్ : టారీఫ్‌ల యుద్ధంలో అమెరికాకు చైనా గట్టి షాక్ ఇచ్చింది. అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలను అమెరికాకు ఎగుమతి చేయడాన్ని చైనా నిలిపివేసింది. ఈ మేరకు న్యూయార్క్ టైమ్స్ సోమవారం ఒక కథనం ప్రచురించింది. చైనా తీసుకున్న ఈ నిర్ణయంతో అమెరికాతో పాటు, అనేక పశ్చిమదేశాల్లో ఆయుధాలు, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, ఏరోస్పేస్ ఇండిస్ట్రీ, సెమీ కండక్టర్ల తయారీ కంపెనీలకు అనేక సమస్యలు ఎదురుకానున్నుట్లు ఆ కథనంలో పేర్కొంది. రెండవసారి అధ్యక్షునిగా ఎన్నికైన తరువాత ట్రంప్ ప్రారంభించిన ఈ టారీఫ్‌ల యుద్ధంపై అమెరికాలోనే తీవ్ర వ్యతిరేకత, నిరసనలు వ్యక్తమవుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో చైనా తీసుకున్న తాజా నిర్ణయం మరింత ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు. ఎగుమతులకు సంబంధించి నూతన నిబంధనలను చైనా రూపొం దిస్తోంని, అప్పటి వరకు చైనా పోర్టుల నుండి వీటి ఎగుమతిని నిలిపివేసినట్లు చెబుతున్నారు. దాదాపు ప్రతీ వస్తువు తయారీలో కీలకమైన అయస్కాంతాల రవాణా స్థంభించడంతో తయారీ రంగంపై పెను ప్రభావం పడుతుందని సమాచారం.

## కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని మోదీ రియాక్షన్ ఇదే

న్యూఢిల్లీ: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సమీపంలో కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూముల గురించి గత కొన్ని రోజులుగా వివాదం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ భూములను అన్యాక్రాంతం చేయవద్దని విద్యార్థులతో పాటు విపక్షలు, విద్యార్థి సంఘాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేస్తున్నాయి. మరోవైపు ప్రభుత్వం మాత్రం ఆ భూములు తమవే అని చెబుతోంది. అయితే ఈ విషయంపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు. బిజెపి ప్రభుత్వం చెత్త నుంచి కూడా పనులు చేయాలని చూస్తుంటే.. కాంగ్రెస్ సర్కారు మాత్రం అడవులను నాశనం చేస్తోందని ఆయన అన్నారు. ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతున్నారని.. అడవులపై బుల్డోజర్లు నడపడంలో తెలంగాణ సర్కారు బిజీగా ఉందని ఆయన విమర్శించారు. తమ ప్రభుత్వం అడవులను కాపాడుతుంటే.. కాంగ్రెస్ సర్కారు అడవులను నాశనం చేస్తోందని మండిపడ్డారు. తెలంగాణతో పాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సర్కారులపై కూడా ప్రధాని తనదైన శైలీలో విమర్శలు చేశారు. కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో ప్రజలకు నమ్మక ద్రోహం జరుగుతోందని ఆయన అన్నారు. హిమాచల్‌లో అభివృద్ధికి కుంటుపడిందని.. కర్ణాటక ప్రభుత్వం అవినీతిలో నెంబర్.1లో ఉందని ఎద్దేవా చేశారు. రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ.. బిజెపి ముందుకు వెళ్తోందని ఆయన పేర్కొన్నారు.



## సూడాన్‌లో డార్ఫర్ దాడులు 300 మందికిపైగా మృతి

ఆఫ్రికా దేశంలోని సూడాన్‌లో పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ బలగాలు ఇటీవల దాడులకు తెగబడిన విషయం విదితమే. ఈ దాడుల్లో దాదాపు 300 మందికి పైగా మఅతి చెందినట్లు ఐక్యరాజ్యసమితి మానవతా ఏజెన్సీ ఈ విషయాన్ని వెల్లడించింది. జామ్జామ్, అబూషాక్ శిబిరాలపై గతవారం ఆర్‌ఎస్‌ఎఫ్ బలగాలు దాడులకు పాల్పడ్డాయి. ఇందులో 300 మందికి పైగా పౌరులు చనిపోయారని ప్రాథమిక గణాంకాలు వెల్లడిస్తున్నాయని ఆఫీస్ ఫర్ ది కోఆర్డినేషన్ ఆఫ్ హ్యూమానిటేరియన్ అఫైర్స్ పేర్కొంది. మఅతుల్లో 10 మంది రిలీఫ్ ఇంటర్నేషనల్‌కు చెందిన మానవతా సిబ్బంది కూడా ఉన్నట్లు వెల్లడించింది. వారు జామ్జామ్ శిబిరంలోని ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తుండగా ప్రాణాలు విడిచినట్లు తెలిపింది. మరణించినవారిలో 23 మంది చిన్నారులు ఉన్నట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇక, యూఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ ఈ దాడులను తీవ్రంగా ఖండించారు. శత్రుత్వాన్ని వెంటనే ముంగిచాలని, పౌరులకు, మానవతా సిబ్బందికి రక్షణ కల్పించాలని పిలుపునిచ్చారు. కాగా.. 16 వేల మంది పౌరులు జామ్జామ్ శిబిరాన్ని వీడినట్లు తెలుస్తోంది. 2023 ఏప్రిల్‌లో సూడాన్ ఆర్మీ చీఫ్ అబ్దుల్ ఫత్తా అల్–బుర్హాన్ మాజీ డిప్యూటీ, ఆర్‌ఎస్‌ఎఫ్ కమాండర్ మొహమ్మద్ హమ్దాన్ డాగ్లోల మధ్య ఘర్షణ నెలకొనడంతో ఇరువర్గాల మధ్య దాడులు ప్రారంభమయ్యాయి. సుడానీస్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్, ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ ల మధ్య జరిగిన దాడుల వల్ల 2023 ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు 29,600 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. కోటి మందికి పైగా సూడాన్‌ను వదిలివెళ్లినట్లు ఐక్యరాజ్య సమితి గణాంకాలు చెబుతున్నాయి.

## సహకారం మరింత పటిష్టం హనోయ్ లో చైనా నేత జిన్‌పింగ్ పర్యటన




హనోయ్ : సహకార బంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని చైనా, వియత్నాంలు నిర్ణయించాయి. ఉత్పత్తి, సరఫరాలకు సంబంధించి పలు సహకార ఒప్పందాలపై కూడా చైనా, వియత్నాలు సోమవారం సంతకాలు చేశాయి. రైల్వే సహకారంపై కూడా ఇరు పక్షాలు ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. మొత్తంగా 45 ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. వియత్నాం కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి టో లామ్‌తో జిన్‌పింగ్ భేటీ అనంతరం ఈ సంతకాలు చోటు చేసుకున్నాయి. వాణిజ్యం, సరఫరా వ్యవస్థలకు సంబంధించి వియత్నాంతో మరింత బలమైన సంబంధాలు నెలకొనాలని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆకాంక్షించారు. ఆగేయాసియా దేశాల పర్యటనలో భాగంగా తొలుత వియత్నాంలో పర్యటిస్తున్న చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మాట్లాడుతూ, రక్షణ వాదం పట్ల హెచ్చరించారు. వాణిజ్య యుద్ధాల వల్ల ఎలాంటి ప్రయోజనం వుండదని, ఈ యుద్ధంలో విజేతలంటూ ఎవరూ వుండరని పునరుద్ఘాటించారు. బహుళ వాణిజ్య వ్యవస్థను కచ్చితంగా పరిరక్షించాల్సి వుందని స్పష్టం చేశారు. పారదర్శకమైన, సహకారంతో కూడిన అంతర్జాతీయ వాతావరణాన్ని పరిరక్షించుకోవాల్సి వుందన్నారు. ట్రంప్‌తో టారిఫ్‌ల వివాదం కొనసాగుతున్న వేళ జిన్‌పింగ్, మలేసియా, కంబోడియా, వియత్నాంలో పర్యటించనున్నారు. ఈ నెల 18 వరకు ఈ పర్యటన కొనసాగనుంది. సుస్థిరమైన అంతర్జాతీయ పారిశ్రామిక వ్యవస్థను, సరఫరాల వ్యవస్థలను కాపాడుకోవాల్సి వుందన్నారు.

సోమవారం వియత్నాంలో చైనా నేత పర్యటనను పురస్కరించుకుని వియత్నాం కమ్యూనిస్టు పార్టీ వార్తాపత్రిక నాన్‌దన్ ఒక వ్యాసాన్ని ప్రచురించింది. కృత్రిమ మేథ, హరిత ఆర్థిక వ్యవస్థలకు సంబంధించి కూడా హనోరుతో మరింత బలమైన సంబంధాలు వుండాలని జిన్‌పింగ్ ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## ఈ వారంలో ఇరాన్ విదేశాంగ మంత్రి మాస్కో పర్యటన

దుబాయ్ : ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాన్ అరగ్చి ఈ వారంలో రష్యాలో పర్యటించనున్నారు. ఒమన్‌లో అమెరికాతో జరిగిన తాజా చర్చల వివరాలను మాస్కోకు తెలియచేసేందుకు మంత్రి పర్యటిస్తున్నట్లు ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి సోమవారం తెలిపారు. పశ్చిమ దేశాలతో గల అణు వివాదాన్ని పరిష్కరించుకోవడానికి ఇరాన్ తన దౌత్య ప్రయత్నాలను ముమ్మరం చేస్తోందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘేరి చెప్పారు. అలాగే తమ దేశ ఆర్థిక వ్యవస్థపై ఆంక్షల వల్ల నెలకొన్న ఒత్తిళ్ళను తగ్గించుకోవాలని చూస్తున్నామన్నారు. ఈ వారంలో



ఐక్యరాజ్య సమితి అణు పర్యవేక్షక సంస్థ చీఫ్ రాఫెల్ గ్రాసీ ఇరాన్‌లో పర్యటనకు వస్తున్నారని చెప్పారు. శనివారం రోమ్‌లో అమెరికాతో రెండో దశ చర్చలు జరుగుతాయని ఇరాన్ భావిస్తోంది. ఈ చర్చల్లో కేవలం అణు అంశంపై, ఆంక్షల ఎత్తివేతపై మాత్రమే దృష్టి కేంద్రీకరించనున్నట్లు తెలిపింది. ఉద్రిక్తతలు పెచ్చరిల్లేందుకు దారి తీసే చర్యలపై కన్నా దౌత్య సంబంధాల పటిష్టతపై దృష్టి పెట్టాలని రష్యా ఇప్పటికే కోరింది. గత వారంలో, ఇరాన్ అణు కార్యక్రమంపై నిపుణుల స్థాయిలో రష్యా, చైనా, ఇరాన్‌లు చర్చలు జరిపాయి.

# చక్కని ఆరోగ్యం

## ఇది నిజమైన అల్లం అనుకుంటే పప్పులో కాలేసినట్టే..

అల్లం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇదే సమయంలో దీనిపై కల్తీ రాయుళ్ల కన్ను పడింది. మార్కెట్లో మనకు కనపడేదంతా నిజమైన అల్లం కాదు. మీరు అంతే రేటు పోసి నకిలీ అల్లాన్ని ఇంటకి తెస్తున్నారు. మరి నిజమైన స్వచ్ఛమైన అల్లాన్ని ఎలా గుర్తించాలి? అల్లాన్ని కొనేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. విశ్వసనీయ వ్యాపారుల నుండి కొనుగోలు చేయడం వల్ల నకిలీ అల్లం లభించే అవకాశం తక్కువగా ఉంటుంది. సేంద్రీయ అల్లం లేదా స్థానికంగా పండిన అల్లం సాధారణంగా స్వచ్ఛమైనదిగా ఉంటుంది. దీంతో పాటు ఈ టిప్స్ పాటిస్తే ఈ మోసం నుంచి తప్పించుకోవచ్చు. అల్లం మన వంటగదిలో ఒక ముఖ్యమైన పదార్థం. దాని వాసన, రుచి, ఔషధ గుణాలు వంటకి ప్రత్యేకమైన రుచిని జోడిస్తాయి ఆరోగ్యానికి కూడా దీని వల్ల ఎంతో మేలు. అయితే, ఈ రోజుల్లో మార్కెట్లో నకిలీ లేదా కల్తీ చేసిన అల్లం అమ్మకం జరుగుతోంది. మరి నిజమైన అల్లాన్ని ఈ నకిలీ రాయుళ్ల నుండి గుర్తించడం ఎలా? నిజమైన అల్లం బయటికు గరుకుగా, కొద్దిగా ముడతలతో, లేత గోధుమ రంగులో ఉంటుంది. దాని పై భాగం సమానంగా లేకుండా, సహజమైన గడ్డలు లేదా ముడిచుకున్న ఆకారంతో కనిపిస్తుంది. మరోవైపు, నకిలీ అల్లం తరచూ అసహజంగా మృదువుగా, మెరిసేలా, లేదా అతిగా సమాన ఆకారంలో ఉంటుంది. కొన్నిసార్లు దానిపై కృత్రిమ మెరుపు లేదా పాలిష్ కనిపించవచ్చు, ఇది సహజ అల్లంలో ఉండదు. అల్లం వాసన కూడా దాని స్వచ్ఛతను తెలియజేసే ముఖ్యమైన సూచిక. నిజమైన అల్లాన్ని గీరినప్పుడు లేదా ముక్కలుగా కోసినప్పుడు బలమైన, కారంగా, మరియు విశిష్టమైన సుగంధం వెలువడుతుంది. ఈ వాసన దాని తాజాదనాన్ని గుణాన్ని సూచిస్తుంది. అయితే, నకిలీ అల్లం గీరినప్పుడు బలహీనమైన వాసనను ఇస్తుంది లేదా కొన్నిసార్లు రసాయనాల వంటి అసహజమైన వాసన కలిగి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో, నకిలీ అల్లం నుండి ఎటువంటి వాసనా రాకపోవచ్చు. అల్లం ఆకృతి బరువు కూడా దాని నాణ్యతను గుర్తించడంలో సహాయపడతాయి. నిజమైన అల్లం గట్టిగా, బరువుగా, లోపల రసంతో నిండి ఉంటుంది. దానిని కోసినప్పుడు లోపల పీచుతో కూడిన ఆకృతి కనిపిస్తుంది, అది తేమతో కూడిన తాజాదనాన్ని కలిగి ఉంటుంది. నకిలీ అల్లం మాత్రం తేలికగా, పొడిగా, లేదా బూడిద రంగులో ఉంటుంది. కొన్నిసార్లు అది అసహజమైన మృదుత్వాన్ని కలిగి ఉంటుంది లేదా కోసినప్పుడు రసం లేకుండా ఉంటుంది.రుచి కూడా అల్లం స్వచ్ఛతను తెలుసుకోవడానికి ఒక సులభమైన మార్గం. నిజమైన అల్లం రుచి కారంగా, తీక్షణంగా, ప్రత్యేకంగా ఉంటుంది. దానిని నమలినప్పుడు నోటిలో సహజమైన ఉత్తేజం కలుగుతుంది. నకిలీ అల్లం మాత్రం రుచిలో లోపం కలిగి ఉంటుంది, లేదా అది కృత్రిమమైన రుచిని ఇస్తుంది. కొన్నిసార్లు నకిలీ అల్లం నమలిన తర్వాత రసాయనాల వంటి వింత రుచి నోటిలో మిగిలిపోతుంది.



ఇంకొక సులభమైన పరీక్ష నీటిలో అల్లాన్ని నానబెట్టడం. నిజమైన అల్లం ముక్కను కొన్ని గంటల పాటు నీటిలో ఉంచినప్పుడు అది తన ఆకారాన్ని మరియు ఆకృతిని కాపాడుకుంటుంది. నీరు రంగు మారకుండా లేదా కొద్దిగా లేత రంగులో ఉంటుంది. నకిలీ అల్లం మాత్రం నీటిలో నానినప్పుడు కొంత భాగం కరిగిపోవచ్చు, అసహజమైన రంగులను విడుదల చేయవచ్చు, లేదా అది మెత్తగా మారి ఆకారం కోల్పోవచ్చు. కొన్నిసార్లు నకిలీ అల్లాన్ని నిజమైనదిగా కనిపించేలా రంగులు వేసి లేదా రసాయనాలతో పూత పూయడం జరుగుతుంది. అతిగా పసుపు రంగు కనిపిస్తే, అది పసుపు రంగు కల్తీ అయ్యే అవకాశం ఉంది. అలాగే, అల్లం ఉపరితలంపై మైనంలా అనిపించే పొర ఉంటే, అది కృత్రిమంగా తయారు చేయబడిన సంకేతంగా భావించవచ్చు.



## బిల్వ పత్రాన్ని ఇలా తీసుకోండి.. ఊబకాయంతో సహా వ్యాధులకు చెక్..

బిల్వ వృక్షంలో ప్రతి భాగం మానవాళికి మేలు చేసేదే. బిల్వ పత్రం లేదా మారేడు పత్రం అని శివ పూజలో ఉపయోగించే ఈ చెట్టులో అనేక ఔషధగుణాలున్నాయి. మారేడు పండ్లు, కాయలు, బెరడు, వేళ్ళు, ఆకులు, పూవులు అన్నీ కూడా ఔషధములుగా ఉపయోగపడతాయి. ఈ బిల్వ ఆకులు పూజకే కాదు, ఆరోగ్యానికి కూడా మంచిదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా వేసవిలో ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో ఒకటి లేదా రెండు ఆకులను తీసుకుంటే మీకు చాలా ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. బిల్వ పత్రాలకు ఆధ్యాత్మికంగా విశేషమైన ప్రాముఖ్యత ఉంది. ఇవి శివుడికి చాలా ప్రియమైనవి. భక్తులు శివుడిని పూజించడానికి ఈ బిల్వ పత్రాలను పయోగిస్తారు. అయితే ఈ ఆకులు కేవలం పూజ కోసం కాదు. ఇది ఆరోగ్యానికి కూడా చాలా మంచిదని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. కనుక బిల్వ పత్రాలతో ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలను తెస్తుంది? వేసవిలో ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో రెండు బిల్వ ఆకులు తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఈ ఆకులను నమిలి తినవచ్చు లేదా కషాయాల రూపంలో తీసుకోవచ్చు. ఇది అద్భుతమైన ఫలితాలను ఇస్తుంది. మొహాలీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (న్కెపర్) పరిశోధకుల అధ్యయనంలో ఈ విషయమే వెల్లడైంది. మారేడు ఆకుల్లోని అంబెలీఫెరోన్, ఎస్క్యులెటిన్ అనే రసాయనాలు వూబకాయాన్ని సమర్థవంతంగా తగ్గిస్తున్నట్టు గుర్తించారు. బిల్వ ఆకులు కాల్షియం, ఫైబర్, విటమిన్లు A, C, B1, B6 వంటి పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. విటమిన్ సి పుష్కలంగా ఉండే ఈ ఆకు మన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. దీన్ని రోజూ తీసుకోవడం వల్ల దగ్గు, జలుబు వంటి చిన్న చిన్న ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. బిల్వ పత్రం అతిసార, మొలలు, చక్కెర వ్యాధిగ్రస్తులకు ఎంతో మేలు చేస్తుంది. దీనిలో ఉన్న కాల్షియం దంతాలు, ఎముకలను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుంది. బోలు ఎముకల వ్యాధిని నివారిస్తుంది. బిల్వ ఆకులు మన హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. అదనంగా, ఈ ఆకులను రోజూ తినడం వల్ల బిపి తగ్గుతుంది. గుండె సంబంధిత సమస్యలు ఉండవు. అలాగే కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది. ప్రతి ఉదయం ఆకులను నమలడం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. దీనిలోని యాంటీ ఫంగల్ లక్షణాలు చర్మ సమస్యలను దూరంగా ఉంచుతాయి. బిల్వ ఆకులలో ఉండే ఎంజైమ్‌లు జీర్ణ సమస్యలను దూరం చేస్తాయి. ఈ ఆకులను నమలడం వల్ల మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉదయం ఈ ఆకులను తినడం వల్ల శరీరంలోని అన్ని మలినాలు బయటకు వెళ్లి రక్తాన్ని శుద్ధి చేస్తుంది. శరీరం నిర్విషీకరణ చెందుతుంది.

## ఈ చిట్కాలతో బాడీ పెయిన్స్‌కు గుడ్‌బై

శరీరంలో యూరిక్ ఆసిడ్ అనేది ఒక సహజమైన వ్యర్థ పదార్థం, ఇది ఆహారంలోని ప్యూరిన్లు జీర్ణమైనప్పుడు ఉత్పత్తి అవుతుంది. సాధారణంగా, మూత్రపిండాలు ఈ యూరిక్ ఆసిడ్‌ను ఫిల్టర్ చేసి మూత్రం ద్వారా శరీరం నుండి తొలగిస్తాయి. అయితే, కొన్ని కారణాల వల్ల ఈ ప్రక్రియ సరిగా జరగకపోతే లేదా శరీరం అధికంగా యూరిక్ ఆసిడ్‌ను ఉత్పత్తి చేస్తే, అది రక్తంలో పేరుకుపోతుంది. ఈ పరిస్థితి హైపర్‌యూరిసీమియా అని పిలుస్తారు. ఇది గౌట్ అనే రకమైన ఆర్థరైటిస్‌కు దారితీస్తుంది. యూరిక్ ఆసిడ్ స్థాయిలు పెరిగినప్పుడు, శరీరంలో కొన్ని భాగాలలో నొప్పి స్పష్టంగా కనిపిస్తుంది. ఈ నొప్పి ముఖ్యంగా కీళ్లలో, ప్రత్యేకించి పాదాల పెద్ద వేలు, మడమలు, మోకాళ్లు, మణికట్టు, చేతి వేళ్లలో సంభవిస్తుంది. ఈ నొప్పి తరచూ రాత్రి సమయంలో తీవ్రమవుతుంది, ఇది నిద్రకు భంగం కలిగించవచ్చు. కొన్నిసార్లు కీళ్లలో వాపు, ఎరుపు, వేడి కూడా కనిపిస్తాయి. ఈ లక్షణాలు గౌట్ స్పష్టమైన సంకేతాలుగా ఉంటాయి, ఇవి యూరిక్ ఆసిడ్ స్ఫటికాలు కీళ్లలో జమ అవడం వల్ల ఏర్పడతాయి. అంతేకాకుండా, యూరిక్ ఆసిడ్ స్థాయిలు చాలా ఎక్కువగా ఉంటే, మూత్రపిండాలలో రాళ్లు ఏర్పడే



ప్రమాదం కూడా పెరుగుతుంది, ఇది మరింత తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. యూరిక్ ఆసిడ్ పెరగడానికి అనేక కారణాలు ఉండవచ్చు. అధిక ప్యూరిన్ కలిగిన ఆహారాలు, లాంటి చేపలు, ఆల్కహాల్, సీఫుడ్, కొన్ని రకాల మాంసాలు తినడం ఒక ప్రధాన కారణం. అలాగే, ఊబకాయం, అధిక రక్తపోటు, మధుమేహం, లేదా మూత్రపిండాల సమస్యలు కూడా ఈ సమస్యను పెంచవచ్చు. కొన్నిసార్లు జన్యుపరమైన కారణాల వల్ల కూడా యూరిక్ ఆసిడ్ స్థాయిలు అధికంగా ఉండవచ్చు. ఒత్తిడి అనారోగ్యకరమైన జీవనశైలి కూడా ఈ సమస్యకు దోహదపడతాయి. యూరిక్ ఆసిడ్‌ను తగ్గించడానికి సహజమైన మార్గాలు అనేకం ఉన్నాయి, ఇవి జీవనశైలిలో మార్పులు ఆహారంలో శ్రద్ధతో సాధ్యమవుతాయి. రోజూ పుష్కలంగా నీరు తాగడం చాలా ముఖ్యం, ఎందుకంటే ఇది శరీరంలోని వ్యర్థ పదార్థాలను మూత్రం ద్వారా తొలగించడంలో సహాయపడుతుంది. నీటితో పాటు, హైడ్రేషన్‌ను పెంచే పండ్లు లాంటి చెర్రీలు, నిమ్మకాయలు, బెర్రీలను ఆహారంలో చేర్చుకోవడం మంచిది.

చెర్రీలు ముఖ్యంగా యూరిక్ ఆసిడ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆహారంలో తక్కువ ప్యూరిన్ కలిగిన ఆహారాలను ఎంచుకోవడం కూడా చాలా అవసరం. కూరగాయలు, ఆకు కూరలు (పాలకూర మినహా), తృణధాన్యాలు, తక్కువ కొవ్వు కలిగిన పాల ఉత్పత్తులు యూరిక్ ఆసిడ్‌ను నియంత్రించడంలో సహాయపడతాయి. దీనికి విరుద్ధంగా, ఎర్ర మాంసం, షెల్‌ఫిష్, ఆల్కహాల్‌ను పూర్తిగా లేదా వీలైనంత తక్కువగా తీసుకోవాలి. ఆల్కహాల్, ముఖ్యంగా బీర్, యూరిక్ ఆసిడ్ స్థాయిలను గణనీయంగా పెంచుతుంది, కాబట్టి దీనిని నివారించడం ఉత్తమం. వ్యాయామం కూడా యూరిక్ ఆసిడ్‌ను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. రోజూ కనీసం 30 నిమిషాల పాటు నడక, ఈత, లేదా యోగా వంటి తేలికపాటి వ్యాయామాలు శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరిచి, ఊబకాయాన్ని తగ్గించి, యూరిక్ ఆసిడ్ స్థాయిలను సమతుల్యంగా ఉంచుతాయి. అయితే, అతిగా వ్యాయామం చేయడం మానుకోవాలి, ఎందుకంటే ఇది శరీరంలో ఒత్తిడిని పెంచి, యూరిక్ ఆసిడ్ ఉత్పత్తిని ప్రేరేపించవచ్చు. ఇంటి చిట్కాలలో ఆపిల్ సైడర్ వెనిగర్ ఒక ప్రసిద్ధ ఔషధంగా పరిగణించబడుతుంది. ఒక గ్లాసు నీటిలో ఒక టీస్పూన్ ఆపిల్ సైడర్ వెనిగర్ కలిపి రోజుకు రెండు సార్లు తాగడం వల్ల శరీరంలో ఆల్కలైన్ స్థాయిలు సమతుల్యమవుతాయి, ఇది యూరిక్ ఆసిడ్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే, నిమ్మరసం కలిపిన వెచ్చని నీరు ఉదయం తాగడం వల్ల శరీరంలో టాక్సిన్స్ తొలగిపోతాయి యూరిక్ ఆసిడ్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. యూరిక్ ఆసిడ్ సమస్యను నిర్లక్ష్యం చేయడం వల్ల దీర్ఘకాలంలో గుండె జబ్బులు, మధుమేహం, మూత్రపిండాల వైఫల్యం వంటి తీవ్రమైన సమస్యలు రావచ్చు. అందుకే, ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించి, రక్త పరీక్షల ద్వారా యూరిక్ ఆసిడ్ స్థాయిలను తనిఖీ చేయించుకోవడం మంచిది. సమతుల్య ఆహారం, తగినంత నీరు, క్రమం తప్పని వ్యాయామంతో పాటు, ఒత్తిడిని నియంత్రించడం ద్వారా యూరిక్ ఆసిడ్ సమస్యను సహజంగా నియంత్రించవచ్చు. ఈ చిన్న మార్పులు శరీర ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, జీవన నాణ్యతను కూడా మెరుగుపరుస్తాయి.

## ఏబీసీ జ్యూస్ రెగ్యూలర్‌గా తీసుకుంటే ఎన్ని లాభాలో తెలుసా..?

ఈ జ్యూస్‌లో ఉండే విటమిన్లు, ఖనిజాలు చర్మం సాగే గుణాన్ని పెంచుతాయి. వృద్ధాప్యం వల్ల ముఖంపై వచ్చే దుష్ప్రభావాలను తగ్గిస్తాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మీ గట్ ఆరోగ్యాన్ని కాపాడటానికి కూడా ఉపయోగపడుతుంది. బరువు తగ్గాలని ప్రయత్నించే వారికి ఈ జ్యూస్ ఎంతో మేలు చేస్తుంది. వీటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఈ జ్యూస్ తాగితే చర్మం కూడా ప్రకాశవంతంగా మెరుస్తుంది. మంచి ఆరోగ్యం కావాలని కోరుకునే వారికి ఇదో చక్కటి ఉపాయం.. కొన్ని రకాల పండ్లు, కూరగాయల జ్యూస్‌లతో మెరుగైన ఆరోగ్యం మీ సొంతం చేసుకోవచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. అలాంటి పండ్లు, కూరగాయలతో మన శరీరానికి అవసరమైన పోషకాలు, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా అందుతాయి. ఇవి మనల్ని ఎన్నో రకాల ప్రాణాంతక వ్యాధుల నుంచి కాపాడతాయి. ఇందులో అతి ముఖ్యమైనది




ఏబీసీ జ్యూస్. ఈ జ్యూస్ రెగ్యూలర్‌గా తీసుకోవటం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు. ఏబీసీ జ్యూస్ అంటే.. ఆపిల్, బీట్‌రూట్, క్యారెట్‌తో తయారు చేస్తారు. వీటిలో పుష్కలమైన పోషకాలు ఉంటాయి.. కాగా వంద మిల్లీలీటర్ల ఏబీసీ జ్యూస్ తీసుకోవటం వల్ల 45-50 కేలరీలు, 10-12 గ్రాముల కార్బోహైడ్రేట్లు అందుతాయని నిపుణులు చెబుతున్నారు. ఏబీసీ జ్యూస్‌లో 8 నుంచి 9 గ్రాముల వరకు షుగర్, విటమిన్లు, ఖనిజాలు, 0. 5 గ్రాముల ప్రోటీన్స్ ఉంటాయి. కాగా ఈ జ్యూస్ తాగితే.. హిమోగ్లోబిన్ లెవల్స్ పెరుగుతాయి.

దీర్ఘకాలిక వ్యాధులు దరి చేరకుండా ఉంటాయి. ఏబీసీ జ్యూస్ తాగడం వల్ల చర్మం మెరుస్తుంది. జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. ఈ జ్యూస్‌లో ఉండే విటమిన్లు, ఖనిజాలు చర్మం సాగే గుణాన్ని పెంచుతాయి. వృద్ధాప్యం వల్ల ముఖంపై వచ్చే దుష్ప్రభావాలను తగ్గిస్తాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మీ గట్ ఆరోగ్యాన్ని కాపాడటానికి కూడా ఉపయోగపడుతుంది. బరువు తగ్గాలని ప్రయత్నించే వారికి ఈ జ్యూస్ ఎంతో మేలు చేస్తుంది. వీటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి.

ఈ జ్యూస్ తాగితే చర్మం కూడా ప్రకాశవంతంగా మెరుస్తుంది. ఏబీసీ జ్యూస్‌తో జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇది జీవక్రియను పెంచడానికి, ప్రేగు కదలికలను క్రమబద్ధీకరించడానికి, మలబద్ధకం తగ్గించడానికి ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే క్యారెట్లు మీ కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ జ్యూస్ బ్లడ్ షుగర్ లెవెల్ ని నియంత్రించడమే కాదు.. గుండె జబ్బులు రాకుండా చేస్తుంది. కాబట్టి రెగ్యులర్‌గా తాగడం వల్ల ఎన్నో ప్రమాదకర సమస్యలను దరిచేరకుండా చేస్తుంది.

## బెల్లంతో లవంగాలు కలిపి ఎప్పుడైనా తిన్నారా.?

బెల్లం, లవంగాలు కలిపి తింటే పుష్కలమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. మనల్ని అనారోగ్యం బారిన పడకుండా రక్షిస్తుంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఇది దాదాపు 100కు పైగా రోగాలకు చెక్ పెడుతుందని నిపుణులు చెబుతున్నారు.

బెల్లం, లవంగాలు ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు అందిస్తాయి. వీటిని కలిపి తీసుకున్నా అంతే మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. లవంగాలు, బెల్లాన్ని కలిపి తీసుకుంటే జలుబు, దగ్గు నుంచి ఉపశమనం ఉంటుందట. లవంగాలు, బెల్లాన్ని కలిపి తీసుకుంటే జలుబు, దగ్గు నుంచి ఉపశమనం ఉంటుందట. జీర్ణ సమస్యలను దూరం చేసే యాంటీ ఇన్?ఫ్లమేటరీ లక్షణాలు వీటిలో ఉంటాయి. జీర్ణ సమస్యలను దూరం చేసే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు వీటిలో ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్, యాంటీబ్యాక్టీరియల్ లక్షణాలు రోగనిరోధక శక్తిని పెంచడంలో హెల్ప్ చేస్తాయి.



యాంటీ ఆక్సిడెంట్, యాంటీబ్యాక్టీరియల్ లక్షణాలు రోగనిరోధక శక్తిని పెంచడంలో హెల్ప్ చేస్తాయి. పీరియడ్స్ సమయంలో ఈ కాంబినేషన్ నొప్పి నుంచి, క్రాంప్స్ నుంచి ఉపశమనం ఇస్తుంది. పీరియడ్స్ సమయంలో ఈ కాంబినేషన్ నొప్పి నుంచి, క్రాంప్స్ నుంచి ఉపశమనం ఇస్తుంది. లవంగాలను నీళ్లలో వేసి మరిగించాలి. దానిలో బెల్లం వేసుకుని తాగితే మంచిది. లవంగాల పొడి, బెల్లాన్ని గోరువెచ్చని నీళ్లలో వేసుకుని కలిపి తాగినా మంచి ప్రయోజనాలు అందుతాయి. కూరల్లో, సూప్స్‌లో, స్వీట్స్‌లో కూడా వీటి కాంబినేషన్ ట్రై చేసి తీసుకోవచ్చు. లవంగాలు, బెల్లాన్ని పేస్ట్‌గా చేసి నొప్పి ఉన్న ప్రాంతంలో అప్లై చేస్తే మంచి ఫలితాలుంటాయి. ఇవి కేవలం అవగాహన కోసమే. నిపుణుల సలహా ఫాలో అయితే మంచిది. పీరియడ్స్ సమయంలో బెల్లం, లవంగాలు కలిపి తినటం వల్ల నొప్పి నుంచి, క్రాంప్స్ నుంచి ఉపశమనం ఇస్తుంది.



# సినిమా





## తారక్‌తో సుకుమార్ సినిమా

పుష్ప 2తో పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ కొట్టిన దర్శకుడు సుకుమార్ కొత్త ప్రాజెక్టు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. 'పెద్ది' సినిమా షూటింగ్ పూర్తయిన తర్వాత రామ్‌చరణ్‌తో సినిమా చేయాల్సివుంది. దీనికోసం ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ కొనసాగిస్తున్నారు. మరోవైపు జూనియర్ ఎన్టీఆర్ (తారక్) 'వార్ 2'లో నటిస్తున్నారు. త్వరలో ప్రశాంత్‌నీల్ ప్రాజెక్టులో చేరుతారు. ఇలాంటి పరిస్థితుల్లో తారక్‌తో సుకుమార్ భేటీపై ఇండస్ట్రీలో చర్చలు కొనసాగుతున్నాయి. సుకుమార్ సతీమణి తబిత ఇన్‌స్టాలో వీరిద్దరూ కలిసి ఉన్న ఫొటోను షేర్‌చేశారు. 'తారక్‌కి ప్రేమతో' అని సుకుమార్ భుజంపై తారక్ వాలి ఉన్న ఫొటోని పోస్ట్‌చేశారు. దీన్ని తారక్ రీపోస్ట్ చేయగా%ౌ% మళ్లీ దీన్ని సుకుమార్ రీ పోస్టు చేసి 'మై అభిరామ్' అని రాసుకొచ్చారు. గతంలో సుకుమార్..ఎన్టీఆర్‌తో 'నాన్నకు ప్రేమతో' సినిమా తీయగా అది బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. తాజాగా వీరిద్దరు భేటీపై కొత్త ప్రాజెక్టుకు రంగం షురూ అంటూ ఇండస్ట్రీలో చర్చలు కొనసాగుతున్నాయి.



## అభిమానుల ఫ్రస్టేషన్ న్యాయమే కానీ

ది రాజా సాబ్ విషయంలో జరుగుతున్న ఆలస్యం, అప్డేట్స్ లేకుండా కనిపిస్తున్న నిర్లిప్తత ఫ్యాన్స్ ని ఫ్రస్ట్రేట్ చేస్తున్న మాట వాస్తవం. దర్శకుడు మారుతీ తన ఎక్స్ లో పెడుతున్న ట్వీట్స్ కు కామెంట్స్ పెట్టకుండా ఆప్షన్ ఎంచుకోవడం చూస్తే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. నిన్న తత్వం అనే చిన్న సినిమాకు విష్ చేసిన మారుతీ దాని కింద ఎవరూ రెస్పాండ్ కాకుండా చూసుకున్నారు. ఇవాళ పుణ్యక్షేత్రాల సందర్శన సందర్భంగా పెట్టిన ఫోటోలకు ఎలాంటి రిస్ట్రిక్షన్ లేకపోవడంతో యథావిధిగా ఫ్యాన్స్ కామెంట్స్ తో దాడి చేశారు. నిజానికి ఇక్కడ మారుతీ వైపే అన్ని వేళ్ళు లేవు. రకరకాల కారణాలతో రాజా సాబ్ కు బ్రేక్ పడింది.కొంచెం టైం పట్టేలా ఉండటంతో ప్రభాస్ ఫౌజీ వైపు ఎక్కువ దృష్టి పెట్టాడు. అయితే డార్లింగ్ ఫ్యాన్స్ వెర్షన్ వేరేలా ఉంది. రాజా సాబ్ ని ఏప్రిల్ నుంచి వాయిదా వేసుకున్నాక కనీసం ఇంకో రెండు మూడు నెలల్లో రిలీజ్ చేసేలా ప్లాన్ చేసుకోవాలి కానీ ఇలా కాలం వృథా చేస్తూ పోతే ఉన్న బజ్ కూడా తగ్గిపోతుందని ఆందోళన చెందుతున్నారు. అసలు ఈ ఏడాది వస్తుందా రాదానే అనుమానాలు వాళ్లలో బలంగా ఉన్నాయి. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ వైపు నుంచి ఫ్రెష్ గా వాయిదా గురించైనా సరే ఒక అఫీషియల్ అప్డేట్ వస్తే అభిమానుల అసంతృప్తిని కొంత తగ్గించవచ్చు. అసలే ప్రభాస్ లైనప్ చాలా పెద్దది ఉంది. రాజా సాబ్, ఫౌజీ, స్పిరిట్, సలార్ పార్ట్ 2 శౌర్యంగపర్వం, కల్కి 2 ఇలా దర్శకులందరూ క్యూ కట్టి ఉన్నారు. అన్నీ లెక్కేసుకుంటే పేపర్ మీద బడ్జెట్ రెండు వేల కోట్లు దాటిపోతుంది. టయర్ 1 స్టార్ హీరోల్లో వేగంగా ప్యాన్ ఇండియా మూవీస్ చేస్తున్న ప్రభాస్ రిలీజ్ ప్లానింగ్ పరంగా అంతే స్పీడ్ గా లేకపోవడం పట్ల ఫ్యాన్స్ ఆందోళన చెందడం న్యాయమే. ప్రాజెక్టు మొదలుపెట్టినప్పుటి ట్యూన్స్ ఇప్పుడు అవుట్ డేట్ అయ్యాయని, కొత్త పాటలు కంపోజ్ చేస్తున్నానని ఇటీవలే తమన్ చెప్పడం మరో కొసమెరుపు. చెట్టెక్కిన భేతాళుడిలా రాజా సాబ్ ఆగమనం త్వరలో అయితే జరిగేలా లేదు.





## నాగ సాధువుగా తమన్నా అద్భుతమైన నటన

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2'లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్ లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. సంపత్ నంది కథ, స్క్రీన్‌ప్లే, డైలా గ్ రైటర్ గా మల్టిపుల్ రోల్స్‌లో వర్క్ చేశారు. అలాగే డైరెక్షన్ సూపర్ విజన్‌ని అందిస్తున్నారు. అశోక్ తేజ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్ బ్యానర్స్ పై డి.మధు నిర్మిస్తున్నారు. ముంబైలో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఈ ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. నాగ సా ధువుగా తమన్నా భాటియా అద్భుతమైన నటనతో ఆకట్టుకుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరోయి న్ తమన్నా మాట్లాడుతూ " సంపత్ నంది ఈ సినిమాలో నా పాత్రని రాసిన విధానం చాలా అద్భుతం గా ఉంటుంది. వశిష్ట సింహ తన అద్భుతమైన నటనతో సినిమాను మరో స్థాయికి తీసుకువెళ్లాడు.

## అదరగొట్టిన 'లెనిన్' గ్లింప్స్...

ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్‌టైన్‌మెం ట్స్ యంగ్ అండ్ డైనమిక్ హీరో అఖిల్ అక్కినేనితో భారీ సినిమాను నిర్మిస్తున్నాయి. 'అఖిల్ 6'ని అక్కినేని నాగార్జున, నాగవంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అక్కినేని అఖిల్ పుట్టినరోజును పురస్కరించుకుని అఖిల్ 6వ చిత్రానికి లెనిన్ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ప్రకటించారు. మురళీ కిశోర్ అబ్బూరు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. వినరో భాగ్యము విష్ణు కథ చిత్రంతో దర్శకుడిగా పేరు తెచ్చుకున్నారు మురళీకిశోర్ అబ్బూరు. ఇంటెన్స్, యాక్షన్ ప్యాక్డ్ ఎక్స్‌పీరియన్స్ తో రాయలసీమ నేపథ్యంలో రోమాలు నిక్కబొడుచుకునేలా సాగింది లెనిన్ గ్లింప్స్. టైటిల్ గ్లింప్స్ పవర్‌ఫుల్ విజువల్స్‌తో ప్రారంభమైంది. ఆధ్యాత్మిక అంశాలను చొప్పిస్తూ ఆద్యంతం ఆకట్టుకునే ప్రయత్నం చేశారు మేకర్స్. అఖిల్ అక్కినేని%ౌ% స్టన్నింగ్ లెనిన్ పాత్రకు అద్భుతంగా సరిపోయారు. ఆయన దట్టమైన మీసం, పొడవాటి జుట్టు మ్యాచో అవతార్‌కు పక్కాగా సూట్ అయ్యాయి. అఖిల్ సరసన శ్రీలీల నటిస్తున్న విషయం గ్లింప్స్‌లో తెలియజేశారు. టైటిల్ గ్లింప్స్‌లో మాసివ్ యాక్షన్ మొమెంట్స్, పంచ్ మాత్రమే కాదు పవర్‌ఫుల్ డైలాగ్ కూడా ఆడియన్స్‌ని కట్టిపడేసింది. 'పుట్టేటప్పుడు ఊపిరి ఉంటుంది రా, పేరు ఉండదు. పోయేటప్పుడు ఊపిరి ఉండదు, పేరు మాత్రమే ఉంటుంది' అని రాయలసీమ యాసలో అఖిల్ చెప్పిన డైలాగ్ సింపుల్‌గా అదుర్స్ అంతే. ఒళ్లు గగుర్పొడిచేలా సాగింది లెనిన్ టైటిల్ గ్లింప్స్.





## ఊర్వశి రౌతేలా క్రేజ్.. డాకు మహారాజ్ చిత్రానికి అవార్డ్!

బాలీవుడ్ భామ ఊర్వశి రౌతేలా ఈ ఏడాది డాకు మహారాజ్‌తో టాలీవుడ్ ప్రియులను ?అలరించింది. బాలకృష్ణ హీరోగా నటించిన ఈ సినిమాలో కీలక పాత్ర పోషించింది. అంతేకాకుండా ఈ సినిమాలో దబిడి దిబిడి సాంగ్‌తో ఫ్యాన్స్‌ను మెప్పించింది. అయితే ఈ పాటపై పెద్దఎత్తున వివాదానికి దారితీసింది. ఈ సాంగ్ కొరియోగ్రఫీపై పలువురు విమర్శలు చేశారు. ఇవన్నీ పక్కన పెడితే తాజాగా బాలీవుడ్ భామను ఓ అవార్డ్ వరించింది. ఫ్యాన్స్ ఫేవరేట్ ఆర్టిస్ట్ ఆఫ్ ది ఇయర్-2025కు ఎంపికైంది ముద్దుగుమ్మ. డాకు మహారాజ్ చిత్రంలో ప్రదర్శనకు గానూ గోల్డెన్ క్వీన్ అవార్డ్‌ను దక్కించుకుంది. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. అవార్డ్ చేతిలో పట్టుకుని ఉన్న ఫోటోలను షేర్ చేసింది. అంతే కాకుండా తనకు సపోర్ట్ చేస్తున్న అభిమానులకు ధన్యవాదాలు తెలిపింది.

# జిల్లాలో అమల్లోకి నూతన భూభారతి చట్టం.!

– నూతన చట్టంపై ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహించాలి



హనుమకొండ, ఏప్రిల్ 14(వుదయం జిల్లా ప్రతినిధి) : ధరణి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం జిల్లాలో అమల్లోకి వచ్చిందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ధరణి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టానికి సంబంధించిన మార్గదర్శకాల పై జిల్లాలోని తహశీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, రెవెన్యూ విభాగం సూపరింటెండెంట్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన చట్టం లో కల్పించిన హక్కులు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్దీకరణ, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, న్యాయ సహాయం, గ్రామ రెవెన్యూ రికార్డులు, తదితరాంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరకాల, హనుమకొండ ఆర్డీవోలు డాక్టర్ నారాయణ,రాథోడ్ రమేష్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూభారతి చట్టం గెజిటె ప్రతులు, జీవో నెంబర్ పత్రాలు ప్రతి తహసిల్దార్, డిప్యూటీ తహశీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ల వద్ద తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈనెల 17వ తేదీ నుండి ప్రతి మండలంలో అమలులోకి వచ్చిన భూభారతి చట్టానికి సంబంధించిన అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ప్రతి మండలంలో ఒకే రోజు రెండు మండలాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. గ్రామాలలో నిర్వహించే సదస్సులకు స్థానిక ఎమ్మెల్యే తో పాటు భూమి హక్కులకు సంబంధించి అవగాహన ఉన్న వ్యక్తులను, మీసేవ కేంద్రాల ఆపరేటర్లను సదస్సులకు ఆహ్వానించాలన్నారు. ప్రజలు రైతులకు అనువైన ప్రదేశంలో సదస్సును నిర్వహించాలన్నారు . తహసిల్దార్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలన్నారు. చట్టంలోని అంశాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా సదస్సు నిర్వహించాలన్నారు. ప్రజలు భూ సమస్యలపై వెల్లడించిన అభిప్రాయాలను నమోదు చేయాలన్నారు. ధరణి స్థానంలో వచ్చిన భూభారతి చట్టం మార్గదర్శకాలు తహసిల్దార్ల లాగిన్లకు వచ్చాయని అన్నారు. నూతన చట్టం మార్గదర్శకాల ప్రకారం చేయాలన్నారు. ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజలు దరఖాస్తులు అందించినట్లయితే వాటిని స్వీకరించాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తహశీల్దార్లు, నాయబ్ తహసిల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో మంత్రి విఫలం

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 15(వుదయం ప్రతినిధి)కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16నెలల కాలంలో అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో మంత్రి పూర్తిగా విఫలం అయ్యారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. రామగిరి మండలం సెంటనరీకాలనీ తెలంగాణ చౌక్ లో అసంపూర్తిగా ఉన్న కల్వర్టు నిర్మాణ పనులను ఆయన మంగళవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో పెద్దపల్లి కాటారం వరకు డీఎంఎఫ్టీ ద్వారా రూ. 300కోట్ల నిధులు మంజూరీ చేయించి రోడ్డు పనులు ప్రారంభించామని తెలిపారు. 70 నుంచి 80శాతం రోడ్లు పనులు పూర్తి కాగా టెన్‌మీటర్స్‌అని కొంత ఏరియా, గ్రామాల్లో సెంటర్ లైటింగ్, డివైడర్లు, డ్రైనేజీల పనులు తీసుకురావడంతో 20శాతం పనులు మిగిలిపోయాయని అన్నారు. అయితే తెలంగాణ చౌక్ వద్ద చేపట్టిన కల్వర్టు వద్ద రోడ్డు పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని, మంథని ఎమ్మెల్యే ఈ రహదారి గుండానే రాకపోకలు సాగిస్తున్నా పూర్తి చేయడం లేదన్నారు. కాంట్రాక్టర్, సంబంధిత శాఖ ఈఈలతో మాట్లాడితే బిల్లులు రాక పనులు చేయలేకపోతున్నామని చెబుతున్నారని, కనీసం బిల్లులు ఇప్పించి పనులు పూర్తి చేయించకపోవడం సిగ్గు చేటు అన్నారు. 16మాసాల క్రితం శిలాఫలకం వేసిన పనులు పూర్తి చేయకుండా మళ్లీ మంత్రి శిలాఫలకాలు వేస్తున్నాడని, కమాన్‌పూర్ మండలంలో ఎమ్మార్వో ఆఫీస్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారని ఆయన విమర్శించారు. ప్రజలు ఓట్లు వేస్తేనే మంత్రి పదవి వచ్చిందనే విషయాన్ని మంథని ఎమ్మెల్యే గుర్తించాలన్నారు. 16నెలలుగా రోడ్డు పూర్తి చేయనందుకు మంథని ఎమ్మెల్యే సిగ్గుపడాలన్నారు.మంత్రి పదవి వచ్చిన తర్వాత 16సార్లు విదేశాలకు వెళ్లిన మంథని ఎమ్మెల్యే రాష్ట్రాన్ని ఇతర దేశాల్లాగే తీర్చిదిద్దుతానని మాట్లాడుతున్నాడని, ముందు మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు. బుల్లెట్ ప్రూఫ్, నల్ల అద్దాల కార్లతో తిరుగడమంటే ప్రజలను, సమస్యలను చూడకుండా వెళ్లడం కాదనే విషయాన్ని గుర్తించాలన్నారు.ప్రజల ఓట్లతో గెలిచిన నాయకుడికి పెద్ద పదవి వస్తే ఆ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు అక్కడి ప్రజలకు మేలు చేసే పనులు చేస్తారని, కానీ ఇక్కడ మాత్రం అందుకు బిన్నంగా జరుగుతోందన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధ జరుగకపోగా ఒక్క పైసా ప్రజలకు ఉపయోగపడే పని చేయలేదని, 16మాసాల్లో 16మందికి ఉద్యోగ కల్పించకపోగా ఒక్క ఇండస్ట్రీ కూడా స్థాపించే ఆలోచన చేయాలన్నారు. ప్రజల ఓట్లేసి గెలిపిస్తే ఆ ప్రజల కోసం అనునిత్యం పనిచేయాలే కానీ వారిని ఇబ్బందులకు గురి చేయవద్దన్నారు. 16నెలల కాలంలో ఈ రోడ్డు పనులను పూర్తి చేయలేదని, ఓడేడ్ బ్రిడ్జి గురించి పట్టించుకోవడం లేదని అన్నారు. దేశాలు తిరుగుడు మానుకుని ప్రజల సమస్యల గురించి ఆలోచన చేయాలని హితవు పలికారు. ఎన్నికలు వస్తేనే నోట్ల సంచులతో వచ్చి ఓట్లు దండుకోవడం ఎమ్మెల్యేకు అలవాటు అయిందని, ఆయన నీతిని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఓటు విలువ తెలుసుకోకపోవడం మూలంగానే అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని, మన ఓటును మనమే వేసుకోవాలని అన్నారు.మనలో చైతన్యం వస్తే అభివృద్ధి జరుగుతుందని, ఎంతో చైతన్యం ఉన్న రామగిరి మండలం నుంచి నియోజకవర్గంలో మార్పు మొదలు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికైనా మంథని ఎమ్మెల్యే కళ్ళు తెరిచి 40ఏండ్లుగా ఓట్లేసి అధికారం, పదవులు ఇస్తున్న మంథని ప్రజల గురించి ఆలోచన చేయాలని, అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం...

జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్





జగిత్యాల ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో “సమ్మర్ యాక్షన్ ప్లాన్ – 2025” “ఇందిరమ్మ ఇల్లు పథకం” అమలుపై సమీక్షించారు జగిత్యాల కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మండలాల వారిగా గ్రామాల వారిగా చివరి ఇంటి వరకు అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు అలాగే మండలాల వారీగా వేసవి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు జగిత్యాల జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో ఇందిరమ్మ ఇండ్లు సొంత స్థలంలో దరఖాస్తులు చేసుకున్నావారికి మండల స్పెషల్ ఆఫీసర్లుగా కమిటీ ఏర్పాటులు చేసుకోవాలని పథకం క్రింద అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని నాణ్యత ప్రమాణాలు పాటించా లని కలెక్టర్ సూచించారు నిధుల విడుదల పనుల పురోగతి తదితర అంశాలపై కూడా అధికారులతో సమీక్ష జరిపారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత ఆర్డిఓ లు మధుసూదన్ జివాకర్ రెడ్డి శ్రీనివాస్ జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్ మిషన్ భగీరథ ఈఈ ఏంట్రా రమేష్ డిఈ లు ఏఈలు హౌసింగ్ డి ప్రసాద్ హౌసింగ్ డీలు ఏ ఈ లు మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవో లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు పాల్గొన్నారు

# భూ భారతి చట్టం పై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలి...

జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్
భూ భారతి అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలి...
భూ భారతి చట్టం అమలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్





జగిత్యాల ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రభుత్వం నూతనంగా తీసుకుని వచ్చిన భూ భారతి ఆర్వోఆర్ చట్టం పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ భూ భారతి చట్టం అమలు పై అదనపు కలెక్టర్ బిఎస్ లత తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ సిఎం ప్రజావాణి దరఖాస్తులను ఇక నుంచి ప్రతి వారం స్క్రూటినీ చేయడం జరుగుతుందని వాటి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు భూ భారతి చట్టం పై తహసిల్దారులు రెవెన్యూ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు భూ భారతి చట్టం యొక్క గెజిట్ రూల్స్ ను రెవెన్యూ శాఖ లో ప్రతి అధికారి తెలుసుకోవాలన్నారు భూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఉందన్నారు భూ పరిధి చట్టం ప్రకారం ఇకపై రిజిస్ట్రేషన్ మ్యూటేషన్ చేసే సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి అవుతుందన్నారు వాటికీ సంబంధించిన షెడ్యూలు వెన్యూ లను తయారు చేసుకోవాలన్నారు ప్రతి రోజు కనీసం 2 అవగాహన కార్యక్రమాలు జరగాలని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు స్థానిక ప్రజా ప్రతినిధులు రైతులు ఇతర ప్రజలు ఈ సమావేశాలకు హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు భూ భారతి చట్టం ముందస్తుగా రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ప్రారంభించి అక్కడ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి వాటిని పరిష్కరించి జూన్ నెలలో పట్టాలు పంపిణీ చేసి రాష్ట్ర వ్యాప్తంగా అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు మన జగిత్యాల జిల్లాలో భూ భారతి చట్టం అమలుకు అధికారులు సన్నద్ధం కావాలని ప్రజల భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట కార్యాచరణ రూపొందించాలన్నారు ప్రస్తుతం మన వద్ద పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలన్నారు ప్రభుత్వ భూముల ఫెన్సింగ్ మార్కింగ్ ప్రక్రియను తహసిల్దార్ లు పూర్తి చేయాలన్నారు ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు మధు సుధన్ జివాకర్ రెడ్డి శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీఓ లు తహసిల్దార్ లు సంబంధిత ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# భీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 15(వుదయం ప్రతినిధి)ఛలో వరంగల్ బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు మంథని నియోజకవర్గం నుంచి గులాబీ శ్రేణులంతా పెద్ద ఎత్తున తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. మంగళవారం కాటారం మండల కేంద్రంలో,మల్హర్, కాటారం, మహాముత్తారం, మహదేవపూర్, పలిమెల మండలాలకు చెందిన బీర్ఎస్ పార్టీ నాయకుల తో ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ ను విజయవంతం చేయాలని సన్నాహక సమావేశం నిర్వహించి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ దిశ నిర్దేశం చేశారు.అనంతరం భీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ గా పుట్టి 24 సంవత్సరాలు పూర్తి చేసుకొని ప్రస్తుతం 25 సంవత్సరం లో విజయవంతంగా అడుగు పెడుతున్న సందర్భంగా అధినేత కేసీఆర్ పిలుపు మేరకు ఎప్రిల్ 27 న నిర్వహించబోయే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు,ఏప్రిల్ 27 గులాబీ పార్టీ పండుగ రోజని, ఆ రోజు గ్రామ గ్రామాన గులాబీ జెండాలు రెపరెపలాడాలని అన్నారు,మంథని నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో భీఆర్ఎస్ కార్యకర్తలు గులాబీ జెండా ను ఆవిష్కరించాలన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అంశాల్లో విఫలమవుతోంది. హామీల అమలు దగ్గర నుంచి, పాలనా పరమైన నిర్ణయాల వరకు అభాసుపాలవుతోందని విమర్శించారు,బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని. కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు, కేసీఆర్ స్పీచ్ కోసం ప్రజలంతా ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నారన్నారు, ఎప్పటికైనా తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అన్నారు, ఈనెల 27న వరంగల్ లో జరగనున్న భీఆర్ఎస్ రజతోత్సవ సభకు సకాలంలో చేరుకునేలా అంతా సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాల నాయకులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అనంతరంలోని జ్యోతి బాపూలే బీసీ వెల్ఫేర్ స్కూల్ కి 50 కుర్చీలు, 5 బీరువాలు అందజేత







యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ వుదయం ప్రతినిధి :వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అనంతరంలోని జ్యోతి బాపూలే బీసీ వెల్ఫేర్ స్కూల్ కి 50 కుర్చీలు, 5 బీరువాలు అందజేశారు. వాసవి క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షుల గుడ్ విల్ విజిట్ సందర్భంగా వి ఎన్ ఎరుకుల రామకృష్ణ అంతర్జాతీయ వాసవి క్లబ్ అధ్యక్షులచే అనంతరం గ్రామంలోని మహాత్మ జ్యోతి బాపూలే బీసీ వెల్ఫేర్ స్కూల్ నందు సుమారుగా లక్ష రూపాయలతో 50 కుర్చీలు, 5 బీరువాలు స్కూల్ ప్రిన్సిపాల స్వప్న కి అందజేయడం జరిగింది, మరియు అయ్యప్ప ఆలయ ముఖ ద్వారం వద్ద వెల్కం బోర్డును ప్రారంభించారు. అయ్యప్ప దేవాలయంలో పేదవారికి వస్త్రాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ భువనగిరి అధ్యక్షులు బెజ్జాల మహేష్, ప్రధాన కార్యదర్శి బచ్చు రమేష్, కోశాధికారి జంగాల హనుమంతరావు, జోన్ చైర్మన్ ఆకుల రమేష్, రీజనల్ చైర్మన్ తాటిపల్లి రవీందర్, రీజన్ సెక్రెటరీ గార్లపాటి నాగరాజు, రీసన్ ఎక్స్టెన్షన్ చైర్మన్ చిన్న సాయి, ప్రోగ్రాం చైర్మన్ పాలకుర్తి వేణుమాధవ్, మరియు పూర్వ వాసవి క్లబ్ అధ్యక్షులు మంచాల ఋషికేష్, పసునూరి మనోహర్, మార్త వెంకటేశం, నూనె వెంకటేశ్వర్లు, చందా మహేందర్, బొలిశెట్టి లక్ష్మీ నరసయ్య, మంచి కంటి రవికుమార్, చీకటిమల్ల రాములు, మరియు వాస నర్సింగ్ రావు, కుడిత్యాల నవీన్ కుమార్, బిజ్జాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


# అంగన్వాడి కేంద్రంలో పోసిన పక్వాడ్ పోషక పక్షంపై అవగాహన..



కోరుట్ల ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ్ పోషక పక్షం కార్యక్రమంలో భాగంగా మంగళవారం కోరుట్ల పట్టణ మీ అదరివాడ అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు బాలింతలకు పరిసరాల పరిశుభ్రతపై రక్తహీనత పోషక విలువలు కలిగిన ఆహారం పిల్లల ఎదుగుదల గురించి ప్రతినెలా పిల్లలకు బరువు ఎత్తు జబ్బ చుట్టుకొలతలు తీసుకొని గర్భవతి సంరక్షణ గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సిడిపి ఒకే మనమ్మ సూపర్వైజర్ ఏ భారతి లక్ష్మీ ప్రసన్న ఏఎన్ఎం శిరీష ఆశాలు తదితరులు పాల్గొన్నారు

# పౌష్టికాహార లోపం లేకుండా చూడాలి

ఐసీడీఎస్ సీడీపీఓ రేష్మ



లక్షెట్టిపేట, ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి): చిన్నారులకు పౌష్టికాహారం లోపం లేకుండా చూడాలని ఐసీడీఎస్ సీడీపీఓ రేష్మ అన్నారు. మంగళవారం లక్షెట్టిపేట మండలం లక్ష్మీపూర్ అంగన్వాడి సెంటర్ లో పోషణ పక్షంలో భాగంగా పోషన్ అభియాన్ కార్యక్రమంలో చిన్నారులకు పౌష్టిక ఆహారం, తీవ్రమైన పౌష్టికాహారం లోపం ఉన్న పిల్లలకు పునర్వాస కేంద్రాలకు తరలించడం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ రేష్మ మాట్లాడుతూ...చిన్నారుల తల్లిదండ్రులు బలమైన పోషక పదార్థాలు ఉన్న ఆహారాన్ని పిల్లలకు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మమత, పంచాయతీ సెక్రటరీ సునీత, అంగన్వాడీ టీచర్లు ప్రేమలత, అలివేణి, పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.